తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
ఆదివారం 28.01.2024 | సంపుటి : 10 సంచిక : 198 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# ఆడబిడ్డకు రూ.లక్ష, తులం బంగారం

- కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ కింద అందజేత
- బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలపై సమీక్షలో సిఎం



**హైదరాబాద్(జనంసాక్షి):** ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు నగదుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు తులం బంగారం ఇస్తామని ఎన్నికల్లో

మిగతా 2లో..

# త్వరలో కులగణన

- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్(జనంసాక్షి):** త్వరలోనే తెలంగాణలో కుల గణన చేపడుతామని.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ విభాగాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా ముఖ్యమంత్రి ఈ మేరకు అధికారుల్ని ఆదేశించారు. అలాగే.. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని, వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలను గుర్తించాలని చెప్పారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చు



మిగతా 2లో..



# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

## ఆయకట్టు వివరాలు సిద్ధం చెయ్యండి

**అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం • ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలి**

**నీటిపారుదల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష • పాలమూరు-రంగారెడ్డి పరిస్థితిపై ఆరా**

**హైదరాబాద్(జనంసాక్షి):** సచివాలయంలో నీటిపారుదలశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత అధికారులు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రాజెక్టులవారీగా ఆయకట్టు వివరాలలో కొంత గందరగోళం ఉందన్నారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను ఈ సందర్భంగా సీఎంకు అధికారులు వివరించారు. ప్రాధాన్యతల వారీగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై రేవంత్ ఆరా తీశారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. నారాయణపేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును

మిగతా 2లో..

# గురుకులాలకు సొంత భవనాలు

- లోక్‌సభ నియోజకవర్గం కేంద్రంగా బీసీ స్టడీ సర్కిల్
- సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు
- హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించేలా చర్యలు

**హైదరాబాద్(జనంసాక్షి):**బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించేందుకు స్థలాలు గుర్తించి, అంచనాలు తయారు చేయాలన్నారు.





# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్

**అధికారికంగా ప్రకటించిన రాజ్‌భవన్ • సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఇరువురు**



**హైదరాబాద్(జనంసాక్షి):**గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అమోదించారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించారు. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్

మిగతా 2లో..

# ఎంట్రెన్స్ టెస్ట్‌లకు కన్వీనర్ల నియామకం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో వివిధ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే పలు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(సెట్)లకు కన్వీనర్లను ఉన్నత విద్యా మండలి నియమిం చింది. ఆయా సెట్లను నిర్వహించే వర్సిటీల వివరాలనూ వెల్లడించింది. టీఎస్ ఈఏపీసెట్, పీజీఈసెట్ లను జేఎన్టీయూకు, ఐసెట్ కాకతీయకు, ఈసెట్, లాసెట్ లను ఉస్మానియాకు, ఎడ్ సెట్ మహాత్మాగాంధీ వర్సిటీకి, పీఈసెట్ ను శాతవాహన వర్సిటీకి కేటాయించింది. ఈఏపీసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ దీన్ కుమార్‌ను,

మిగతా 2లో..

# గోడదూకేందుకు నితీశ్ సిద్ధం

## ముఖ్యమంత్రి పదవికి నేడు రాజీనామా?

**పాట్నా(జనంసాక్షి):**లోక్‌సభ ఎన్నికలకు ముందు బీహార్‌లో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ, లాలూ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో

మిగతా 2లో..





# కాళేశ్వరంపై నిపుణుల కమిటీ

**మూడు బ్యారేజీలపై లోతుగా అధ్యయనం**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం

కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్లాలని సూచన

తదుపరి మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలకు ఆదేశాలు

**హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి (జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల నాణ్యతపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. బ్యారేజీల పటిష్టత, కుంగిపోయిన పిల్లర్ల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో లోతుగా సంపూర్ణంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే ముందుకు వెళ్లాలని అన్నారు. తాత్కాలికంగా హడావుడి చేసి మరోసారి తప్పులకు తావివ్వద్దని ఇరిగేషన్ విభాగాన్ని సీఎం అప్రమత్తం చేశారు. సాంకేతికంగా అన్ని విషయాలను పరిగణనలోకి

మిగతా 2లో..

# ప్రాంతీయ పార్టీలే మోదీని ధీటుగా ఎదుర్కొంటాయి

- బీజేపీని ఓడించే సత్తా బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది
- అసెంబ్లీలో ముగ్గురు ఎంపీలు,ఇద్దరు ఎమ్మెల్యేలను ఓడించాం
- కాంగ్రెస్ జోడో అంటుంటే..నేతలు ఛోడో అంటున్నారు:కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** బిజెపిని ఓడించే సత్తా కేవలం బిఆర్ఎస్‌కు మాత్రమే ఉందని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు ఎంపిలను, ఇద్దరు ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రమే ఓడించారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలంటే బిఆర్ఎస్‌కు మాత్రమే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిజెపిని ఓడించే సత్తా లేదన్నారు. జీహెచ్ఎంసీ ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుందని.. కానీ హైదరాబాద్ బయట స్వల్ప ఓట్ల తేడాతో సీట్లు తగ్గాయని.. 14 సీట్లలో స్వల్ప తేడాతో కోల్పోయామని కేటీఆర్ అన్నారు. శనివారం యూసుఫ్‌గూడాలో నిర్వహించిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్‌ను బద్నామ్ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ గొంతు పిసుకుతా అని రేవంత్ మాట్లాడారని.. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినందుకు కేసీఆర్ గొంతు పిసుకుతారా



మిగతా 2లో..

# ఒక్కో ఎమ్మెల్యేకు రూ.25కోట్ల ఆఫర్

## ఆప్ ప్రభుత్వం కూల్చివేతకు బిజెపి కుట్ర

## ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి కుట్రలు పన్నిందని ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ నేతలు కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కూల్చేందుకు ఇటీవలె కొందరు బీజేపీ నాయకులు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని చెప్పారు. 21 మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారని ఆరోపించారు. తాను ఈ విషయం పై ఏడు గురితో మాట్లాడానని వారంతా తిరస్కరించామని చెప్పారని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తామని తమ ఎమ్మెల్యేలతో వారు చెప్పినట్టు తెలిసిందని కేజ్రీవాల్ అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలపై విరుచుకు పడతామని బెదిరింపులకు గురిచేశారని తెలిపారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని హెచ్చరించారని ఇందుకు ఒప్పుకుంటే 25 కోట్లు ఇచ్చి ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై పోటీ చేయిస్తామని ఆప్ ఎమ్మెల్యేలతో చెప్పారని కేజ్రీవాల్ అన్నారు. మద్యం కుంభకోణంపైనా దర్యాప్తు చేసేందుకు తనను అరెస్టు చేయడం లేదని కేవలం ప్రభుత్వాన్ని కూల్చేందుకు తనని అరెస్టు చేస్తున్నారని కేజ్రివాల్ అన్నారు. గత తొమ్మిదేళ్లలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు


Arvind Kejriwal

మిగతా 2లో..



# కేసీఆర్ ప్రమాణానికి ముహూర్తం ఖరారు

**ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 1వ తేదీన ఎమ్మెల్యేగా కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్పీకర్ ఛాంబర్‌లో ఆయన ప్రమాణం చేస్తారు. మొనవటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నుంచి ఎన్నికయ్యారు. తుంటి ఎముక

మిగతా 10లో..

# కొత్త రేషన్ కార్డులకు కసరత్తు

## బోగస్ రేషన్ కార్డుల తొలగింపుకు ఈకెవైసీ అమలు



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, అనర్హుల రేషన్ కార్డులను కూడా తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల వచ్చిన అబ్యర్థనల ఆధారంగా కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నవారికి తెలంగాణ ప్రభుత్వం ఇలా శుభవార్త చెప్పబోతోంది. చెప్పింది. ఇటీవలే 5 గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్న సర్కార్.. తాజాగా రేషన్ కార్డులకోసం మరోచోట దరఖాస్తులు స్వీకరిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఫిబ్రవరి చివరి వారంలోపు వీటిని సమర్పించవచ్చు. బోగస్ రేషన్ కార్డుల నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం ఈకేవైసీ చేపట్టింది.

మిగతా 2లో..

# త్వరలో కేబినెట్ విస్తరణ

**కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్ • మంత్రివర్గంలోకి కోదండరామ్ చేరిక ఖాయం**

**హైదరాబాద్(జనంసాక్షి):** నాలుగు ఎమ్మెల్సీల ఎన్నిక ముగియడంతో ఇప్పుడు కేబినేట్ విస్తరణపై సర్వత్రా చర్చ మొదలయ్యింది. గవర్నర్ కోటాలో ఇద్దరు ఎంపిక య్యారు. ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు ఎన్నికలయ్యారు. దీనికితోడు కొన్ని మంత్రి పదవులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో ఈ నలుగురిలో ఇద్దరు మంత్రి పదవులకు అర్హులన్న విషయం చర్చ సాగుతోంది. ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారుడు కోదండరామ్ ను తోణం కేబినేట్‌లోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఖాళీగా ఉన్న విద్యాశాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉంది. ఈ క్రమంలో తెలంగాణ నూతన విద్యా శాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాం నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయనకు రేవంత్ సర్కార్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది.

మిగతా 2లో..



# దేశాన్ని అభివృద్ధిలో బిల్డర్స్‌ది కీలక పాత్ర

**హైదరాబాద్ హైటెక్స్‌లో 31వ ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్స్ లో 31వ ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ "ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్‌ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి స్క్రోలింగ్ పాయింట్స్..దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో బిల్డర్స్ పాత్ర ఉంది.. ఈ ప్రభుత్వం మీతో ఉందని చెప్పడానికే మేం ఇక్కడికి వచ్చాం..ఆర్థికంగా మీరు బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనడంలో సందేహం లేదుప్రభుత్వం బిల్డర్స్ సమస్యలకు తప్పకుండా పరిష్కారం చూపుతుంది.ఒకప్పుడు గొలుసుకట్టు చెరువులతో హైదరాబాద్ నగరం లేక్ సిటీగా గుర్తింపు పొందింది..హైదరాబాద్ కు మూసీ ఒక పెద్ద ఎస్సెట్..మూసీని పునరుద్ధరించడానికి ప్రభుత్వం నడుం బిగించిందిమూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రభుత్వం ముందుకు తీసుకొస్తోంది..తెలంగాణ మెగా మాస్టర్ ప్లాన్ 2050ని తీసుకు రాబోతున్నాం..ఇందుకు మీ సహకారం ఎంతో అవసరంమీ అనుభవాన్ని తెలంగాణ అభివృద్ధికి ఉపయోగించండి..విధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మించేందుకు మీ అందరి సహకారం ఉండాలి" అని అన్నారు

## కేటీఆర్ కు మతి తప్పింది



**( ప్రత్యేక ప్రతినిధి/జనంసాక్షి):** కోదండరాం ను ఎలా ఎమ్మెల్సీ చేస్తారు అని కేటీఆర్ అనడాన్ని...తెలంగాణ జన సమితి మంచిర్యాల జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ...కేటీఆర్ మతిస్థిమితం ఉండి మాట్లాడుతున్నారా లేక మాట్లాడుతున్నారా మీరు తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారాన్ని అనుభవించారు...కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం పుణ్యమని మర్చిపోయి మాట్లాడుతున్నారు అధికారాన్ని అడ్డం పెట్టుకొని తెలంగాణలో ఎన్ని మోసాలు చేసినారు ఒకసారి గుర్తు తెచ్చుకోండి ప్రాజెక్టుల పేరు మీద లక్షల కోట్లు అప్పుల పాలు చేసి ఖజానాను మీ జేబులో నింపుకున్నారని అన్నారు ఎంతో మంది విద్యార్థి నిరుద్యోగులను మోసం చేసి దోపిడీకి పాల్పడిన చరిత్ర మీది మీరు ఓటమికి గురైన విషయాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారు నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి నీతి నిజాయితీ గా నిలబడిన వ్యక్తి ప్రజాస్వామ్యబద్ధంగా కోదండరాం ను ఎమ్మెల్సీగా గౌరవించిన కాంగ్రెస్ పార్టీని అభినందించాల్సింది పోయి కేటీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడడం మానుకోమని హెచ్చరించారు ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని అన్నారు ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీగా నామినేట్ చేసిన కాంగ్రెస్ పార్టీ కి ముఖ్యమంత్రి కి మంత్రులందరికీ మంచిర్యాల జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ గా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బి. బాబన్న, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు రామచందర్ రెడ్డి, తెలంగాణ విద్యార్థి, యువజన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరించండి

**మంత్రి దామోదరం రాజనర్సింహకు జిల్లా నేత జయప్రకాశ్ వినతి**




**జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారా మెడికల్ సిబ్బందిని తక్షణమే పర్మినెంట్ చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ గారికి పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ వినతి పత్రం ను అందజేశారు. శనివారం ఎర్రవెల్లి మండల కేంద్రం లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయనను కలిసి ఉద్యోగుల సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజ నర్సింహ ను జిల్లా నేత జయప్రకాశ్ సారథ్యం లో ఉద్యోగులందరూ శాలువా కప్పి, బొకే తో ఘనంగా సన్మానం చేశారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్స్, స్టాఫ్ నర్స్ లు, లాబ్ టెక్నీషియన్స్, రేడియోలాజిస్ట్స్, సెకండ్ ఏ ఎన్ ఎమ్ లు,ఫార్మసీస్ట్ లు, అందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఆ వినతి పత్రం లో పేర్కొన్నారు. అలాగే టిబి విభాగం లో పనిచేస్తున్న అన్నీ కేడర్ ల వారిని పర్మినెంట్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే గత 23ఏళ్ళు గా నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న 60మంది పబ్లిక్ హెల్త్ మేనేజర్ లను కూడా పర్మినెంట్ చేయాలని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ను కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూనియన్ నాయకులు హనుమంతు, నర్సింహ, చంద్రన్న,నాగ శేషయ్య, సత్యం, శేఖరయ్య, ఏ ఎన్ ఎమ్ లు పాల్గొన్నారు

## గోడదూకేందుకు నితీశ్ సిద్ధం

మహాకూటమిలోని ఆర్జేడీతో తెగతెందపులు చేసుకునేందుకు జేడీయూ చీఫ్, రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సిద్ధమైనట్లు గత కొన్ని రోజులుగా టాక్ నడుస్తోంది.ఎన్డీయే కూటమితో చేతులు కలిపేందుకు నితీశ్ మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం. నితీశ్.. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి (అప్త్రతివట ఓతినితిబబివతీ) పదవికి శనివారం నాడు నితీశ్ రాజీనామా చేయబోతున్నారంటూ సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఆయనతోపాటు వెళ్తారని తెలిపాయి. ఇక నితీశ్ ఆదివారం రోజున 9వసారి తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని, డిప్యూటీ సీఎంగా బీజేపీ నాయకుడు సుశీల్ మోదీ ప్రమాణం చేసే అవకాశాలున్నాయని వెల్లడించాయి.

# త్వరలో కులగణన

అవుతుందో అంచనా వేసి.. బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు మొదలైనవన్నీ పెండింగ్ లేకుండా చూడాలని.. గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లింపులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్కీమ్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలన్నారు. ఇప్పుడున్న విద్యార్థుల కంటే ఎక్కువ మంది అర్హులైన వారికి మేలు జరిగేలా చూడాలన్నారు. విదేశాల్లో ఉన్న యూనివర్సిటీల ర్యాంకింగ్‌ల ఆధారంగా టాప్ యూనివర్సిటీలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలని చెప్పారు. వాటిలో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఈ స్కీమ్‌లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా కాకుండా.. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని.. దీంతో స్కూళ్ల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ కూడా మరింత మెరుగ్గా చేసే వీలుంటుందని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదువు కోవటం ద్వారా.. వారిలో ప్రతిభా పాటవాలతో పాటు పోటీతత్వం పెరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కావాల్సిన స్థలాలను గుర్తించాలని.. ఒకవేళ నియోజకవర్గ కేంద్రంలో వీలు కాకపోతే, ప్రత్యామ్నాయంగా అదే సెగ్మెంట్లో మరో పట్టణం లేదా మండల కేంద్రాలను ఎంచుకోవాలని సూచించారు. ఇప్పటికే 20 ఎకరాలకు పైగా విస్తీర్ణం ఉన్న స్కూల్ ప్రాంగణాల్లో మిగతా భవనాలు నిర్మించి, హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలుంటే పరిశీలించాలని అన్నారు. ఈ ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) ఫండ్స్‌ను సమీకరించాలని.. ముందుకు వచ్చే దాతల నుంచి విరాళాలు స్వీకరించి, ఈ భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు ఇచ్చే దుప్పట్లు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, పుస్తకాలకు కూడా సీఎస్ఆర్ ద్వారా నిధులు సమీకరించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచనలు జారీ చేశారు. ఇదే సమయంలో.. కళ్యాణ మస్తు, షాదీ ముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్‌ను రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పుడున్న బీసీ స్టడీ సర్కిళ్లను ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం యూనిట్‌గా ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వీలైనంత త్వరగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదటి ప్రాధాన్యతగా తీసుకుని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని, పూర్తి చేస్తే 4లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చన్నారు. కొన్ని ప్రాజెక్టులను గ్రీన్ ఛానెల్ ద్వారా వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఆడబిడ్డకు రూ.లక్ష ,తులం బంగారం

హామీ ఇచ్చారు. ఈ క్రమంలో అంచనాలు రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రూ. లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నిర్వహణకు అవసరమైన పూర్తి బడ్జెట్‌ను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. అంచనా వ్యయం ఆధారంగా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులువిడుదల చేద్దామని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని సీఎం ఆదేశించారు. అవసరమైన చోట సొంత భవనాలు నిర్మించేందుకు భూమిని గుర్తించాలన్నారు. సొంత భవనాలు నిర్మించేందుకు అంచనా వ్యయాన్ని రూపొందించాలని సూచించారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల్లో నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్‌ను రూపొందించాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం ఒక యూనిట్‌గా బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు అంశంపై పూర్తి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ , సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తు

ఇది పూర్తి చేయడానికి జనవరి 31 వరకు గడువు పొడగిస్తూ పౌర సరఫరాల కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు కొనసాగిన ప్రజాపాలనలో కూడా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. సబ్సిడీ సిలిండర్ల కోసం మొత్తం 91.49 లక్షల మంది మహిళలు దరఖాస్తు చేసుకోగా, 92.23 లక్షల మంది మహిళలు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు.

# ప్రాంతీయ పార్టీలే మోదీని ధీటుగా ఎదుర్కొంటాయి

అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో అంటుంటే ఆయన పార్టనర్స్ అంతా రాహుల్ చోడో అంటున్నారని ఎద్దేవా చేశారు. మమత బెనర్జీ, అఖిలేష్ యాదవ్, నితీష్ కుమార్ అందరూ కాంగ్రెస్‌ను వదిలేస్తున్నారన్నారు. బీజేపీని ఎదుర్కునే సత్తా కాంగ్రెస్‌కు లేదన్నారు. బీజేపీని ఎదుర్కునే సత్తా కేసీఆర్, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ లాంటి నాయకులకే ఉందన్నారు. మహాలక్ష్మీ పథకం పెట్టి మహిళల మధ్య గొడవలు పెట్టారన్నారు. ఫ్రీ బస్సు మంచిదే కానీ బస్సుల సంఖ్య పెంచాలని హితవుపలికారు. ఆటో డ్రైవర్ల పొట్ట కూడా కొట్టారన్నారు. ఒక పథకం పెట్టినపుడు సరైన ప్రణాళిక ఉండాలని సూచించారు. రాష్ట్రంలో కోటి 57 లక్షల మంది మహిళలకు రూ.2500 ప్రతినెలా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే కాంగ్రెస్ భయంలో ఉంటదన్నారు.కిషన్‌రెడ్డి అంబర్ పేటలో ఎమ్మెల్యేగా ఓడిపోయి సానుభూతితో ఎంపీగా గెలిచారన్నారు. ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యాక ఒక్క బస్తీకైనా ఏమన్నా మంచి పని చేశారా అని నిలదీశారు. దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయడం తప్ప కిషన్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్నించారు. మోడీ ప్రియాయమైన ప్రధాని కాదని.. పిరమైన ప్రధాని అని జనాలు అంటున్నారన్నారు. భారత్ మొత్తంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటూ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీవి ఫెవికాల్ బంధమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ ఉన్నప్పుడు




ఇంటింటి సమగ్ర సర్వే చేశామని.. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుపైకి తీసుకువచ్చిందని రామారావు విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం తెలంగాణ భవన్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచా మన్నారు. చాలా నియోజకవర్గాల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు బంగారు ప్లేటెంలో తెలంగాణను పెట్టి ఇచ్చామన్నారు. ఇండియా కూటమి నుంచి ఒక్కో పార్టీకి బయటకు వెళ్లిపోతుందన్నారు. బీజేపీని ఓడించాలంటే కాంగ్రెస్ సాధ్యం కాదన్నారు. కాంగ్రెస్‌ను భరించాలంటే తమ వల్ల కాదని నితీశ్‌కుమార్ అంటున్నారన్నారు. కూటమికి నితీశ్ కుమార్ కూడా బైబై చెప్పారని, బీజేపీని ఆపాలంటే ప్రాంతీయ పార్టీలతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కేసీఆర్ బొండిగ పిసికేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని బండి సంజయ్ అంటున్నాడని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినందుకా, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినందుకా? అంటూ నిలదీశారు. కాంగ్రెస్ నేతలు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారని, ఉచిత బస్సు పథకం రచ్చరచ్చ అయ్యిందన్నారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు ఆగమైపోయారన్నారు. బిల్డప్ కోసం పథకాలు తెస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు. రాష్ట్రంలో 51శాతంపైగా మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీది ఫెవికాల్ బంధమని విమర్శించారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాను పంపితే తిరస్కరించిన గవర్నర్, కాంగ్రెస్ పంపగానే ఆమోదించిందన్నారు. రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను కలువగానే రెండు ఎమ్మెల్సీలను ఖరారు చేశారని ఆరోపించారు. కిషన్‌రెడ్డికి మరోసారి ఓటు అడిగే హక్కులేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోతే ప్రజలు బాధపడి సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించారని, కేంద్రమంత్రిగా ఒక్క పని చేయలేదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రూపాయి నిధులు కూడా కిషన్ రెడ్డి కేటాయించలేదని విమర్శించారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్

ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ రెండు ఎమ్మెల్సీ పోస్టులు ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్నాయి. బీఆర్ఎస్ మొదట వీటి భర్తీ కోసం దాసోజు శ్రవణ్, కె.సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించింది. ఈ ౹÷లును గవర్నర్‌కు పంపించగా ఆమె తిరస్కరించిన విషయం తెలిసిందే.

సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఇద్దరు ఎమ్మెల్సీలు

గవర్నర్ కోటాలో నియితులైన ఇద్దరు ఎమ్మెల్సీలు కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ను శనివారం సచివాలయంలో సిఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిద్దరినితెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అమోదించారు. తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించారు. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ రెండు ఎమ్మెల్సీ పోస్టులు ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్నాయి. బీఆర్ఎస్ మొదట వీటి భర్తీ కోసం దాసోజు శ్రవణ్, కె.సత్యనారాయణ పేర్లను ప్రతిపాదించింది. ఈ ౹÷లును గవర్నర్‌కు పంపించగా ఆమె తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వీరిద్దరు శనివారం సిఎంను కలసి అభినందించారు.

## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.25కోట్ల ఆఫర్

ఎన్నో కుట్రలు పన్నారని ఆరోపించారు. కానీ అవి ఏ మాత్రం విజయం సాధించలేదని తెలిపారు. దేవుడు, ప్రజలు ఎల్లప్పుడూ తమకు మద్దతు ఇచ్చారని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఆప్ ని అమితంగా ప్రేమిస్తారని చెప్పారు. తమ ఎమ్మెల్యేలంతా కలిసి ఉన్నారని ఆప్ చీఫ్ తెలిపారు. ఆప్‌కు చెందిన మొత్తం 21 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ పెద్దలు చర్చలు జరిపారని అన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలగొట్టే ప్రయత్నంలో భాగంగానే ఇలా చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు కేజ్రీవాల్ ఓ ట్వీట్ చేశారు. '21 మంది ఎమ్మెల్యేలతో చర్చలు జరిగాయి. ఇతర ఎమ్మెల్యేలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నాం. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం. మీరు కూడా మాతో రావొచ్చు. రూ.25 కోట్లు ఇస్తాం ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై పోటీ చేయండి' అంటూ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. అయితే ఆప్ ఎమ్మెల్యేలు అందరూ బీజేపీ ఆఫర్‌ను తిరస్కరించినట్లు వెల్లడించారు.

## ఎంట్రెన్స్ టెస్ట్‌లకు కన్వీనర్ల నియామకం

ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీరాం వెంకటేశ్‌ను ఈసెట్ కన్వీనర్‌గా, ఓయూ లీగల్ సెల్ డైరెక్టర్ విజయలక్ష్మిని లాసెట్ కన్వీనర్‌గా నియమించారు. పీజీఈసెట్ కన్వీనర్ గా అరుణ కుమారి, ఐసెట్ కన్వీనర్ గా నరసింహాచారి. పీఈసెట్ కన్వీనర్ గా ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ నియమితులయ్యారు

# కాళేశ్వరంపై నిపుణుల కమిటీ

తీసుకొని తదుపరి మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలపై నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో అధికారంలో ఉన్న వాళ్లు చేసిన తప్పులకు ఇప్పటికే తెలంగాణకు భారీ నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. సుమారు లక్షన్నర కోట్లతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టు రిపేర్లకు ఎనిమిది, పది వేల కోట్లు అవసరమయితే ఖర్చుకు ఆలోచించాల్సింది లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

కేంద్ర జల సంఘం, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణులతో పాటు, రాష్ట్రంలోని ఇరిగేషన్ ఇంజనీర్లతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రెండు మూడు రోజుల్లోనే వీరందరితో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. తనతో పాటు ఇరిగేషన్ మంత్రి కూడా ఈ సమావేశంలో పాల్గొంటామని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి కుంగిన ఫిల్లర్లను రిపేర్లు చేయిస్తే సరిపోతుందా లేదా ఉన్నవి తొలిగించి కొత్తవి కట్టాలా, కొన్నింటిని రిపేర్లు చేసి కొన్నింటిని కొత్తగా నిర్మిస్తే సరిపోతుందా అనేది ఈ కమిటీతో సమగ్రంగా అధ్యయనం చేయిస్తామన్నారు. కృష్ణా జలాల్లో మన రాష్ట్ర నీటి వాటాలు, కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కృష్ణ జలాలకు సంబంధించి జరిగిన సమావేశాలు కేఆర్ఎంబీ ఎజెండాలు, చర్చల వివరాలు, మినిట్స్, నిర్ణయాలు, ఒప్పందాలన్నింటిపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను సీఎం ఆదేశించారు. వీటన్నింటిపై అఖిలపక్ష సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు.

### ఆ వాదనల్లో నిజమెంత..?

ఉమ్మడి రాష్ట్రంలో 811 టీఎంసీల కృష్ణా జలాల వాటాలో ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలకు ఎందుకు ఒప్పుకున్నారు.. అప్పుడేం చర్చలు జరిగాయి.. ఏమేం నిర్ణయాలు జరిగాయో వాటన్నింటిపై అఖిలపక్ష సమావేశంలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న వాదనల్లో నిజమెంత..? అప్పుడు నిర్ణయాలు తీసుకున్నదెవరు..? వాటన్నింటినీ ప్రజల ముందు ఉంచాలని సీఎం అన్నారు. తెలంగాణ ప్రజలకు మంచి జరిగే సలహాలు సూచనలు తప్పకుండా ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించినట్లు వస్తున్న ఆరోపణలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఏ ప్రాజెక్టు అప్పగించలేదని, ఎలాంటి ఒప్పందాలపై సంతకాలు చేయలేదని అధికారులు సీఎంకు వివరణ ఇచ్చారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 45 రోజులైందని, ఈ కొద్ది రోజుల్లోనే ఎప్పుడు కృష్ణా బోర్డుతో మీటింగ్లు జరిగాయి.. ఎవరు హాజరయ్యారు? ఏమేం నిర్ణయాలు తీసుకున్నారు..? మాకు తెలియకుండా అధికారులేమైనా నిర్ణయాలు తీసుకున్నారా? మీ విభాగం మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే మీరేం చేస్తున్నారు..' అంటూ ఇరిగేషన్ అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక రాజకీయ పార్టీగా రాజకీయ విమర్శలు చేయడం వేరు, శాఖాపరంగా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమకు ఎన్ని నీళ్లు పోతున్నాయి. కృష్ణా జలాల్లో ఎంత వాటా ఉందో వాళ్లకు తెలియదా..? వాటాకు మించి నీటిని తోడుకుపోతుంటే పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏం చేసిందో అఖిలపక్ష సమావేశంలో చర్చకు పెడుదామని సీఎం అన్నారు. ప్రాజెక్టులవారీగా ఆయకట్టు వివరాలలో కొంత గందరగోళం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామాలు, మండలాలవారీగా ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పెండింగ్ ప్రాజెక్టులపై వివరాలను అధికారులకు సీఎంకు నివేదించారు. ప్రాధాన్యతలవారీగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

### భూ సేకరణ ఎందుకు సాగడం లేదు?

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపైనా సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ఎందుకు ముందుకు సాగడం లేదని అధికారులను ప్రశ్నించారు. నారాయణపేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీలైనంత త్వరగా ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టన్నెల్ పనులను మొదటి ప్రాధాన్యతగా తీసుకొని పూర్తి చేయాలని చెప్పారు. ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తే 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని అన్నారు. అసంపూర్తిగా ఉన్న కొన్ని ప్రాజెక్టులను గ్రీన్ ఛానెల్ ద్వారా వేగంగా పూర్తి చేయాలని సీఎం అధికారులకు కీలక సూచనలు చేశారు. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులను గుర్తించి ఆయకట్టు రైతులకు నీరందించే చర్యలు చేపట్టాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, నారాయణపేట కొడంగల్ లిఫ్ట్‌లను ప్రస్తావించి, తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టుల జాబితాను తయారు చేయాలని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ముందున్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులను వందశాతం పూర్తి చేయాల్సిందేనని అన్నారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే కేబినెట్ విస్తరణ

ఈ క్రమంలో త్వరలోనే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఈ పదవి అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనిపై కొద్ది రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి మంత్రి పదవులు కేటాయించాలనే దానిపైనా సీఎం సూచనల మేరకు కాంగ్రెస్ పెద్దలు దృష్టి సారించినట్లు సమాచారం. ప్రభుత్వ సిఫార్సుల మేరకు ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం , అమరుల్లా ఖాన్ ల నియామకానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. ఈ ఎమ్మెల్సీల కోసం అంతకు ముందు పలువురి పేర్లు పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీ, అలీ మస్కతి, జాఫర్ జావీద్, పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారు పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ రేసు నుంచి వైదొలిగారు. త్వరలోనే 54 కార్పొరేషన్లకు ఛైర్మన్లు నియమించనుంది తెలంగాణ ప్రభుత్వం. పార్లమెంట్ ఎన్నికల నాటికి నామినేటెడ్ పదవుల భర్తీతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.తెలంగాణ ఉద్యమంలో అనేక వర్గాలను, సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రొఫెసర్ కోదండరాం ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణ వచ్చాక తెలంగాణ జన సమితిని స్థాపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. దీంతో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ గా నియమిస్తారని వార్తలు వచ్చినప్పటికీ...మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ఛైర్మన్ గా ఎంపిక చేసింది. కోదండరాంను మంత్రిని చేసి విద్యాశాఖను అప్పగిస్తే ప్రొఫెసర్ గా ఆయన అనుభవం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

## మళ్లీ వయనాడ్ నుంచే రాహుల్ పోటీ..

**కేరళ(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేరళకు చెందిన ఓ కాంగ్రెస్ ఎంపీ కె.మురళీధరన్ కీలక వ్యాఖ్యలు చేశారు.తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి వయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తారని తెలిపారు. కన్నూర్ మినహా రాష్ట్రంలోని అన్ని లోక్‌సభ స్థానాల్లో సిట్టింగ్ ఎంపీలు మరోసారి బరిలోకి దిగే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు."ఇప్పటివరకు ఉన్న వివరాల ప్రకారం.. రాహుల్ వయనాడ్ నుంచే పోటీ చేయనున్నారు. ఇందులో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు" అని వెల్లడించారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ ఈ స్థానం నుంచి ఎన్నికైన విషయం తెలిసిందే. ఈసందర్భంగా విపక్ష 'ఇండియా' కూటమిలో బయట పడుతున్న విభేదాలపై ఆయన స్పందించారు. "కూటమిలో ఎలాంటి సమస్యలు లేవు. జాతీయస్థాయిలో భాజపాకు వ్యతిరేకంగా మా పోరాటం కొనసా

**తెలంగాణ ప్రభుత్వము**
**పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్**

టెండరు నోటీసు

Lr.No.To.13/CDP/2023-24, Dated: 24.01.2024

నారాయణపేట్ జిల్లాలో మరికల్ మండలంలో పనుల సంఖ్య(03), పనులు(02), మక్తల్ మండలంలో ఒక పని చేయుటకు దిగువ సంతకందారు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. మొత్తం అంచనా విలువ రూ.21 లక్షలు. టెండరు నోటీసు మొదలు తేది: 01.02.2024 నుండి 03.02.2024 వరకు.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు**
**పీఆర్ డివిజన్, నారాయణపేట్**

DIPR No.2554-DP/CL/ADVT/1/2023-24

# రియల్టర్స్ సేవలో పంచాయతీ ట్యాంకర్

**ఖమ్మం, జనవరి 27 (జనం సాక్షి) :** రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామ కార్యదర్శి రియల్టర్స్ సేవలో మునిగి తేలుతున్నాడు. గ్రామ బాగోగులు వదిలేసి స్థిరాస్తి వ్యాపారుల కోసం నిరంతరం శ్రమిస్తున్నాడు. గ్రామం లో మంచినీటి అవసరాల కోసం వినియోగించాల్సిన వాటర్ ట్యాంకర్‌ను రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం ఉపయోగిస్తు న్నాడు. ఖమ్మం నగరానికి కూతవేటు దూరం లో ఉన్న కోయచెలక లో ఇటీవల రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతుంది. ప్రధాన రహదారిని ఆనుకోని కొందరు వ్యాపారులు వెంచర్ వేసి ప్లాట్లు చేస్తున్నారు. వెంచర్ లో రోడ్లు , డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. వీటి క్యూరింగ్ కోసం వారం రోజులుగా పంచాయతీ వాటర్ ట్యాంకర్‌ను ఉపయోగిస్తున్నారు.



ఉదయం వెంచర్‌లో గ్రామ పంచాయతీ ట్యాంకర్




మధ్యాహ్నం స్కూల్‌లో గ్రామ పంచాయతీ ట్యాంకర్

### కార్యదర్శికి షోకాజ్ నోటీస్ జారీ చేస్తాం

ఈ విషయమై జనం సాక్షి మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ రెడ్డి దృష్టి కి తెచ్చింది .తక్షణమే స్పందించిన ఆయన వాటర్ ట్యాంకర్ ని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణానికి తరలించారు .. గతం లోను కార్యదర్శి పై ఫిర్యాదులు అందాయని చెప్పారు . అయినా ఆయన తీరు మారకపోవడం తో షోకాజ్ నోటీస్ జారీ చేస్తున్నట్లు చెప్పారు.

**- ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి**

## బహుజనవాదం రాజకీయ
# ఉద్యమంగా మారాలి

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**హైదరాబాద్, జనవరి 27 (జనంసాక్షి) :** బహుజనవాదం బలమైన రాజకీయ ఉద్యమంగా మారితేనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా ఏర్పడ్డ బంధు సొసైటీ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాధికారంతోనే బహుజను లకు సామాజిక,ఆర్థిక,రాజకీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. అధిపత్య పార్టీలకు ఓట్లు వేసినంతకాలం బహుజనులు బతుకులు మరవన్నారు. రాష్ట్రంలో ఉన్న కుల సంఘాల నాయకులకు స్పష్టమైన లక్ష్యం ఉండాలన్న ఆయన కుల సంఘాల నాయకులు ఎన్నికల చివరి రోజుల్లో ఆధిపత్య పార్టీలకు అమ్ముడు పోతున్నారని తెలిపారు. బహుజనుల ఎన్నో ఏళ్లుగా పాలితులుగానే ఎందుకు ఉంటున్నారో నిరంతరం ఆలోచించి, రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అప్పికట్ల భారత్ భూషణ్ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ప్రొఫెసర్ నతానియెల్, ప్రొఫెసర్ జి.కనకయ్య, జూపాక సుభద్ర, పల్లర్ల వీరాస్వామి పాల్గొన్నారు.

# ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లోనే బొందపెట్టారు

- **ఎంపీ ఎన్నికల్లో అవశేషాలు లేకుండా చేస్తారు**
- **రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కనుమరుగు ఖాయం**
- **ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ మార్పు**
- **ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి 27 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ మార్పు జరిగిందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగు సంవత్సరాలలో ఏనాడు కూడా అర్థవంతమైన చర్చ జరగలేదని, ప్రజాసమస్యలపై ఏ విధమైన కార్యచరణ చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో ఉన్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రజల్లోకి పోకుండా కీలుబొమ్మలాగా మారిపోవడం తో వార్డులలో అభివృద్ధి ఆగిపోయిందని, నాటి మంత్రి కనుసన్నుల్లోనే అన్ని కార్యక్రమాలు చేసేటువంటి చైర్మన్, వైస్ చైర్మన్ పై నేడు అవిశ్వాస తీర్మానం పెట్టారని తెలిపారు. కౌన్సిల్ సభ్యులందరూ మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం ఒకటిగా నిలవడం శుభ పరిణామంగా భావిస్తున్నానన్నారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి మాత్రమే అందరూ ఏకమైనట్టు ఆయన తెలిపారు. ఇక్కడ ఎవరు ఏ పార్టీలు మారలేదని, కేవలం అభివృద్ధి నినాదంతో ఒక్కటిగా మారి అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసారని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని రక్షించుకోవడమే లక్ష్యంగా, కీలుబొమ్మలా ఉన్నటువంటి చైర్మన్‌పై అవిశ్వాసానికి మద్దతుగా అందరూ ఏకమైయ్యారని ఆయన తెలిపారు. కేసీ నర్సింలులాంటి చైర్మన్ ఉన్నందుకు ఇన్నాళ్లు ప్రజలు బాధలు పడ్డారని, సమస్యలు పేరుకుపోయి, బాధ్యత గల కౌన్సిలర్లు దిక్కుతోచని పరిస్థితిలో ఇన్నాళ్లు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవంగా చెప్పాలంటే బిఆర్ఎస్ పార్టీ ఆలోచన విధానాలతో ప్రజలు విసిగిపోయి, ఆ పార్టీని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బొంద పెట్టారని, ఇప్పుడు ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించిందని ఆయన చెప్పారు. కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇంకా స్వేచ్ఛ లభించలేదని ఆయన తెలిపారు. గతంలో పార్టీ లకు అతీతంగా వార్డుల్లో కౌన్సిలర్లు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించ లేకపోయారని, కౌన్సిలర్స్ అందరూ ప్రజలకు జవాబుదారీ కాబట్టి కనీసం ఈ ఒక్క సంవత్సర కాలమైనా, ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పం తో ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఎంఐఎం , బిజెపి పార్టీల కౌన్సిలర్లు కూడా ఏకం కావడం మహబూబ్ నగర్ పట్టణానికి శుభ పరిణామంగా భావిస్తున్న అన్నారు. నా పరిధి మేరకు మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని ప్రతి వార్డు అభివృద్ధి కి అధిక శాతం నిధులు మంజూరు చేయించి, మహబూబ్ నగర్ అభివృద్ధి కి సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా 30 సంవత్సరాలైనా ఎండిపోయిన బిఆర్ఎస్ పార్టీ అనే చెట్టు అధికారంలోకి రాదని, నీళ్ళు పోసేందుకు సిద్ధంగా ఎవరూ ఈ తెలంగాణ రాష్ట్రం లో లేరని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ వారు గతంలో చేసిన దౌర్జన్యాలకు, దోపిడి లకు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు . బిఆర్ఎస్ నాయకులు క్యాంపు రాజకీయాలు చేసినా, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రదానం అని కలిసికట్టుగా నేడు మహబూబ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు చాటారనీ, ఇకనైనా కేటీఆర్, హరీష్ రావు, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ఆత్మ విమర్శలు చేసుకోవాలని ఎమ్మెల్యే హితావు పలికారు . గతంలో మీరు ఎంత మందిని ఇబ్బందులకు గురి చేసారో తెలుసుకోవాలని , ఎందుకు ఇలాంటి పరిస్థితులు వచ్చాయో వారు గమనించాలన్నారు . ఇంకనైనా మీలో మార్పు రాకపోతే దేవుడు కూడా ఏమి చేయలేడని ఆయన స్పష్టం చేశారు . వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అవశేషాలు ఇక కనిపించవన్నారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, మోయిన్ అలి, స్వప్న లక్ష్మణ్ యాదవ్, అంజయ్య , బురుజు సుధాకర్ రెడ్డి, షబ్బీర్ అహ్మద్, వడ్ల రష్మిత, జి.సంధ్య , సి గోవింద్ , నర్సింహులు, శేక్ ఉమర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వమ్ముచేయదు

- **100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తాం**
- **ఆరోగ్య శాఖ మంత్రి దామోద రాజనర్సింహ**



**గద్వాల, జనవరి 27 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్ట పెట్టారు కనుక ప్రజలు మా పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంచార్జి మంత్రి దామోదర్ రాజ నరసింహ అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండల కేంద్రంలో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అందులో భాగంగా ఎర్రవల్లి మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ భవనాలు, నూతన అదనపు తరగతి గదులు, పల్లె దావఖానలు, కస్తూర్బా పాఠశాలలు సామూహికంగా శిలాఫలకాలను ప్రారంభించారు. అంతకుముందు ఎర్రవల్లి చౌరస్తాలో స్థానిక సర్పంచ్ జోగుల రవి ఆధ్వర్యంలో గజమాలతో మంత్రిని సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 14 నియోజవర్గలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి ఏప్రిల్ 16వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మాటని ఇచ్చి నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్నారు. పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిమాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల నియంతృత్వ, కుటుంబ, పాలన వల్ల ప్రజలు విసిగి చెందారని, కనీసం తొమ్మిదిన్నర సంవత్సరాలలో రేషన్ కార్డు కూడా ఇవ్వలేని గత ప్రభుత్వమన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పంటలకు నీటి కొరత ఉందని జూరాల ప్రాజెక్టు నుండి కుడి కాలువకు నీటిని విడిపించి రైతులను అదుకోలాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం తమదని అధికారులతో సమీక్షించి సాగునీరు అందించే విధంగా ప్రణాళిక చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ప్రజలు అపోహలు చందవద్దని ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాకముందే ఇచ్చిన ఆర్ గ్యారంటీలలో రెండిటిని నెరవేర్చమని, అతి త్వరలో మరో రెండు గ్యారెంటీలను నెరవేర్చుతమన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ ఇన్చార్జి సంపత్ కుమార్, గద్వాల నియోజకవర్గం ఇంచార్జ్ సరిత, ఆయా మండలం ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే...**



**వరంగల్ ప్రతినిధి జనవరి 27 (జనం సాక్షి) :** ప్రత్యేక గ్రీవెన్స్ లో ప్రజల, దివ్యాంగుల నుండి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశాల మేరకు దివ్యాంగులకు , వయోవృద్దులకు ప్రత్యేక ప్రజవాణి నిర్వహించి దకాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే , స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, డిఎం హెచ్ ఓ వెంకటరమణ పాల్గొన్నారు . గ్రీవెన్స్ కి దివ్యాంగులు, వృద్దులు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు. మొత్తం దరఖాస్తు లు 17 అర్జీలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, వృద్దులు,దివ్యాంగులు పాల్గొన్నారు.

# స్నేహ సంబంధాలతోనే జీవితం పరిపూర్ణం




- **మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**రాజేంద్రనగర్, జనవరి 27 (జనం సాక్షి) :** జీవితంలో స్నేహ సంబంధాలను పెంచుకోవడంతోనే ఆ జీవితం పరిపూర్ణంగా మారుతుందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ, పంచవటి కాలనీలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థులైన గుంటూరు జిల్లా పట్టిలవాని పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల 1972-1974 సంవత్సరాల ఇంటర్మీడియట్ బ్యాచ్ స్వర్ణోత్సవ సకుటుంబ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అప్పటి స్నేహబంధాన్ని ఇప్పటి వరకు కొనసాగించడంతో పాటు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించటం ఎంతో అభినందనీయమని,మన మాతృబాషను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రకృతితో కలిసి జీవించాలన్నారు. మన దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, పెరుగుతున్న సాంకేతిక ఎన్నో అనర్థాలను సుష్టిస్తుందని, వాటిని అవసరం మేరకే వినియోగించాలన్నారు. మన దేశ ఎదుగుదలకు సమర్థ నాయకత్వం, మంచి నాయకులు, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులకు విద్యనందించిన గురువులు డి. కృష్ణంరాజు, వి.సుబ్బయ్య. కె. సాంబశివరావు, కె.విష్ణు ప్రసాద్, ఎ.వెంకటరమణలను ఆయన సత్కరించారు. ఆ తర్వాత పూర్వ విద్యార్థులందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను ముచ్చటించి గుర్తు చేసుకున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విచ్చేయడంతో మణికొండ మున్సిపాలిటీ భాజపా వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి స్థానిక భాజపా నాయకులు కౌన్సిలర్లతో కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనతో పార్టీ లో ని పలు విషయాలు చర్చించారు. భాజపా నాయకులు, కౌన్సిలర్లు వెంకయ్య నాయుడుతో ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమం లో ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు దూళిపాల సీతారాం , మరియు మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సి. బీరప్ప , రాఘవరెడ్డి , కౌన్సిలర్లు వందన,శ్వేతా , కో ఆప్షన్ మెంబర్ లక్ష్మీ , అనితా , నాయకులు కె .నర్సయ్య చారి , బి. రవికాంత్ రెడ్డి , ఆనంద్ రావు , శివరాం రెడ్డి , రంగబాబు ,కె.ప్రభాకర్ రెడ్డి వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యంపైనే ప్రత్యేక దృష్టి

- **ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జనవరి 27 (జనంసాక్షి) :** విద్యా వైద్య రంగ సమస్యల పరిష్కారం పైనే ప్రధాన దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని బీర్నంది గ్రామంలో పాఠశాల భవనం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిధులను వెచ్చించి నిర్మించిన ఉన్నత పాఠశాల భవనముతో పాటు జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులకు ఉపకరించే విధంగా నిర్మించిన భోజనశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన అభివృద్ధి కోసం చేపడుతున్న పనులను స్వపక్షం, ప్రతిపక్షం, ప్రజలు కూడా అడ్డుకోకుండా సహకరించాలన్నారు. అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైతుందని ఇది అందరూ దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. ఎవరు ఎక్కువ కాదు ఎవరు తక్కువ కాదు ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించుకోవాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, బోధకుల లోటు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు ఎలాగో అలాగా విద్యార్థులకు బోధించుకోవాలని వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రత్యేక టీచర్లు అందుబాటులో లేకపోయినా వాలంటీర్లతోనైనా విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

### ఇసుక వాడకానికే కానీ వ్యాపారానికి కాదు

ప్రకృతి వనరులను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలె కానీ దానిపై వ్యాపారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. సంబంధిత శాఖల అధికారులు తాను చెప్పినా కాస్త నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అది సమయం వచ్చినప్పుడు సరైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇసుక సొంత అవసరాలకు, గృహ నిర్మాణాలకు వినియోగించుకోవడంలో తప్పు లేదని దంపులు వేసి లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి వ్యాపారం చేస్తే వూరుకునే ప్రసక్తే లేదన్నారు. వ్యాపారమే లక్ష్యంగా ఇసుకను తరలిస్తే ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని సంబంధిత అధికారులు కఠినంగా వ్యవహరించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కిషోర్ కుమార్, డీఈవో రవీందర్ రెడ్డి, ఎంపీడీవో బాలే మల్లేశం, డిప్యూటీ తాహసిల్దార్ మంజుల, స్థానిక సర్పంచ్ సాగి సువర్ణ లక్ష్మణ రావు, ఎంపీపీ మోయిద్, వైస్ ఎంపీపీ వాల్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ఖానాపూర్ పీ ఏ సి ఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగా నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు మీర్జా బేగ్ లతోపాటు గ్రామ ప్రజలు, పోషకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ఎస్సై జి.లింబాద్రి బందోబస్తు నిర్వహించారు.



# కుమ్మరుల ఆత్మగౌరవం, ఆర్థిక సామాజిక అభివృద్ధికి కృషి చేస్తా

- **నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, జనవరి 27 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ కుమ్మరుల నూతన సవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కులవృత్తుల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని అన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో కులవృత్తులను తాను ప్రోత్సహిస్తానని కుమ్మరులు ఆత్మగౌరవంగా బ్రతికెలా వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి కృషి చేయడం తో పాటు వారికి నిరంతరం అండగా ఉంటానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాలడుగుల నాగరాజు ప్రజాపతి,సంగం మహేందర్ ప్రజాపతి, నర్సంపేట మండల అధ్యక్షులు చిలుకూరు బిక్షపతి ప్రజాపతి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు వనపర్తి శోభన్ కుమార్ ప్రజాపతి, నల్లబెల్లి మండల అధ్యక్షులు దుంపటి రవి ప్రజాపతి, రుద్రారపు మల్లయ్య ప్రజాపతి, లింగాల మాధవ శంకర్ ప్రజాపతి, రాజయ్య ప్రజాపతి,కందికొండ గణేష్ ప్రజాపతి ,రాధారపు రాజమౌళి ప్రజాపతి, ఓరంగంటి రమేష్ ప్రజాపతి, కందికొండ వెంకటేష్ ప్రజాపతి వివిధ గ్రామ కుమ్మర సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అభివృద్ధి పథంలో ఉన్నత విద్య- ఒక పరిశీలన

**విద్యార్థులకు తగిన సంఖ్యలో కళాశాలలో అందుబాటులో ఉన్న రాష్ట్రంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ప్రతి 10 లక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక మొదటి స్థానంలో నిలిచింది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరాబాదులో 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో ఉంది.రంగారెడ్డి జిల్లా 369 కాలేజీలతో6వ, స్థానంలో చివరకు ఆరో స్థానంలో నిలిచింది. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ గురువారం విడుదల చేసిన ఆల్ ఇండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్-(ఏఐఎస్‌హెచ్‌ఈ) (2021-22)నివేదిక వెల్లడించింది. రాష్ట్రాల వారీగా దేశంలోనే దాదాపు 24 కోట్లతో అత్యధిక జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్ లో అధిక సంఖ్యలో 8,375 కాలేజీలు ఉన్నాయి. యూ.పీ. తర్వాత స్థానంలో మహారాష్ట్ర, కర్ణాటక,రాష్ట్రాలు ఉన్నాయని తెలిపింది.**



**గుజరాత్ కంటే మనమే ముందున్నాం:** యూపీలో ఎక్కువ కాలేజీలు ఉన్నప్పటికీ.. ఆ రాష్ట్ర జనాభాను బట్టి చూస్తే, ప్రతి10 లక్షల మందికి కేవలం 30 కళాశాల మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రధానమంత్రి మోదీజీ స్వరాష్ట్రం గుజరాత్ లో ప్రతి 10 లక్షల మందికి కేవలం 29 కాలేజీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇదే సమయంలో కేవలం 4 కోట్ల జనభా మాత్రమే ఉన్న తెలంగాణలో 2,083 కాలేజీలు ఉన్నాయి.అంటే ప్రతి 10 లక్షల మందికి 52 కాలేజీలు అందుబాటులో ఉన్నట్లు లెక్క.ఈ టాప్-10 రాష్ట్రాల్లో ప్రతి 10 లక్షల మంది జనాభాకు కనీసంగా 30 లేదా అంతకంటే ఎక్కువ కాలేజీలు ఉన్నట్టు నివేదిక తెలిపింది. ఏఐఎస్‌హెచ్‌ఈ కింద 328 యూనివర్సిటీలకు చెందిన 45,473 కాలేజీలు రిజిస్టరై ఉన్నాయి. ఇక కోర్సుల వారీగా చూసుకుంటే సాధారణ కాలేజీలు 60 శాతం, ఉపాధ్యాయ విద్యలో 8.07శాతం,ఇంజినేరింగ్ కాలేజీలు 8.1 శాతం ఉన్నాయి. ఇక మన దేశంలో పీజీ కోర్స్ ఆఫర్ చేస్తున్న కాలేజీలు 14,197,పీ.హెచ్.డీ. ఉన్న కాలేజీలు 1,063 ఉన్నాయి.

**ఉన్నత విద్యలో ఎస్సీ,ఎస్టీల అడ్మిషన్లు :** ఇక ఉన్నత విద్యలో ప్రవేశ పొందే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల సంఖ్య రాష్ట్రంలో 27 ప్రతి ఏటా పెరుగుతూనే ఉంది.మరి ముఖ్యంగా అమ్మాయిలు, ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాల ఎన్ రోల్ మెంట్ గణనీయంగా పెరుగుతుంది. ఇదే విషయాన్ని 'ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ' సర్వే వెల్లడించింది. 2017-18 నుంచి 2021-22 మధ్య ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో మొత్తం నమోదు 6 శాతం పెరిగింది.ఇదివరకు 34 శాతం ఉండగా, ఐదేళ్లలో 40.0 శాతానికి చేరింది.వారిలో పురుషుల నమోదు నాలుగు శాతం పెరిగి 34.7శాతం నుంచి 38.5 శాతానికి,మహిళల నమోదు ఏకంగా 7 శాతం పెరిగి 34.1శాతం నుంచి 41.56 శాతానికి చేరింది. ఎస్సీల మొత్తం నమోదు శాతం 30.4శాతం నుంచి 39.2 శాతానికి చేరగా, పురుషుల నమోదు 28.6 నుంచి 35.6శాతానికి, మహిళల మోదు 32.4శాతం నుండి 42.9 శాతానికి అంటే ఏకంగా 10% పెరిగింది. అలాగే, ఎస్టీల నమోదు శాతాన్ని పరిశీలిస్తే మొత్తం నమోదు 28.4శాతం నుంచి 38 శాతానికి చేరగా, పురుషుల నమోదు 30.2 శాతం నుంచి 39.1 శాతానికి ,మహిళలను నమోదు 26.6శాతం నుంచి 36.9 శాతానికి చేరింది. జాతీయ సగటు జిఈఆర్ 28.4శాతం, పురుషులకు జిఈఆర్ 28.3, మహిళల జీఈఆర్ 28.5 శాతం మాత్రమే ఉంది. ఎస్సీ, ఎస్టీలసహా మహిళల ఏ కేటగిరీలో తీసుకున్నా తెలంగాణ జాతీయ సగటు కున్నా ఉత్తమంగా ఉండడం విశేషం.

రాష్ట్రాల్లో విద్యార్థుల సంఖ్య పరంగా ఉన్నత విద్యల్లో మొత్తం నమోదు 2017-18లో 14.19 లక్షలు ఉండగా, 2021-22 కు వచ్చేసరికి 15.96 లక్షలకి చేరింది.అంటే 1.77 లక్షల నమోదు పెరిగింది. పురుషుల నమోదు 7.35 లక్షల నుంచి 7.93 లక్షలకు పెరిగితే మహిళల నమోదు 6.83 లక్షల నుంచి 8.03 లక్షలకు చేరింది. ఎస్సీ విద్యార్థుల నమోదు 2017-18లో మొత్తం నమోదు 2.03 లక్షలుంటే,2021-22లో 2.53 లక్షలకు చేరింది. పురుషుల నమోదు 98 వేల నుండి 1.19 లక్షలకు చేరితే, మహిళల నమోదు 1.05 లక్షల నుంచి1.34 లక్షలకు చేరింది.

ఎస్టీల నమోదు 2017-18 నుంచి 2021- 22 మధ్యకాలంలో 1.06 లక్షల నుంచి 1.37 లక్షలకు, పురుషుల నమోదు 57వేల నుంచి 72వేలకు పెరిగింది.అలాగే మహిళల ఎన్రోల్మెంట్ 48 వేల నుంచి 65 వేలకు పెరిగింది. ఓబీసీల నమోదు 2017-18 నుంచి 20- 21-22 మధ్య కాలంలో 5.96 లక్షల నుంచి 7.39 లక్షలకు చేరగా, పురుషుల నమోదు 3.03 లక్షల నుంచి 3.70 లక్షలకు,మహిళల నమోదు2.92 లక్షల నుంచి 3.68 లక్షలు పెరిగింది.

**సర్వేలో వెల్లడైన విషయాలు:** కళాశాల సాంద్రత (కాలేజీ డెన్సిటీ) పరంగా18-23 ఏళ్ల మధ్య వయసుగల లక్ష జనాభా కు అత్యధిక కాలేజీలు ఉన్న రాష్ట్రంలో 66 కాలేజీలతో కర్ణాటక మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత 52 కాలేజీలతో తెలంగాణ రెండు స్థానంలో ఉంది.కాగా 49 కాలేజీలతో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉంది.ఈ విషయంలో జాతీయ సగటు కాలేజీల సంఖ్య 30 మాత్రమే ఉంది. ఒక రాష్ట్రంలో అత్యధిక కాలేజీలు ఉన్న వాటిల్లో మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, టాప్ 5 లో నిలువగా, ఆ తర్వాత ఏపీ,గుజరాత్ తర్వాత తెలంగాణ 2,395 కాలేజీలతో 8వ స్థానంలో ఉంది. ఉన్నత విద్య నమోదులో తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో పురుషులను వెనక్కి నెట్టి మహిళలు దూసుకు పోతున్నారు. కేరళ,తెలంగాణ,హర్యానా,అస్సాం, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్, మేఘాలయ,ఛత్తీస్ గఢ్ లలో పురుషుల కన్నా మహిళల నమోదు అధికంగా ఉంది. కేంద్రపాలిత ప్రాంతాలను మినహాయిస్తే అత్యధికంగా నమోదు శాతం గల రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉంది. తమిళనాడు (47), హిమాచల్ ప్రదేశ్ (43.1%), ఉత్తరాఖండ్ (41.8%), కేరళ (41.3%) తెలంగాణ (40% )రాష్ట్రాలు వరుసగా టాప్ 5 రాష్ట్రాల్లో నిలిచాయి. ఒక కాలేజీలో సగటు ఎన్ రోల్ మెంట్ తెలంగాణలో ఏటా పెరుగుతుంది. 2017-18 లో 558 మంది విద్యార్థులు ఉండగా 2018-19 లో 554, 2019-20 లో 545, 2020-21లో556,2021-22లో 611 మంది విద్యార్థులకు చేరింది. రాష్ట్రంలోని మొత్తం కాలేజీల సంఖ్య సైతం పెరుగుతుంది. 2017-18లో రాష్ట్రంలో మొత్తం కాలేజీల సంఖ్య 2,045 కాగా,2018-19 లో ఒక 1,988, 2019- 20 లో 2,071, 2020-21 లో 2,062, 2021-22లో 2,083 కాలేజీలకు చేరింది.



**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**
**9849328496**

# మనోభావాల మీద దాడి!

భారత్ లో ప్రజల మనోభావాలను ప్రభావితం చేసే రాజకీయాలు మొదలు అయిపోయాయి! ఒక రకంగా చెప్పాలంటే ప్రజల మనోభావాల మీద దాడి కి పాల్పడుతున్నారు! అయోధ్య లో రామమందిరం ప్రారంభోత్సవం, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ను బీజేపీ ఎలా రాజకీయ కరణం చేసిందో, చాలా స్పష్టంగా కనిపించింది. రాముడు, సీతా ఈ దేశంలో ఆరాధ్యులు, ఆదర్శ ప్రాయులు, రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ను టీవీ లలో దేశం అంతా చూసింది. దేశంలోని కొట్లాది రామ మందిరాలలో భక్తులు పూజలు నిర్వహించుకున్నారు.దేశంలో రాజకీయాలు మరీ అధ్వాన్నంగా మారాయి,నైతిక విలువలు లేవు,నిజాయితీ లేదు,ఎదుటి వారిని ఎలా బుట్టలో వేసుకోవాలి,తమ వైపు చేసుకోవాలి,ఓట్లు ఎలా సాదించాలి,అధికారంలోకి ఎలా రావాలి,వచ్చిన అధికారాన్ని ఎలా కాపాడుకోవాలి,ఎలా అధికారాన్ని రెన్యూవల్ చేసుకోవాలి?అనే ధ్యాసే ఉంటుంది,అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పీరియడ్ ఒడిసె దాకా ఇదే యావ,పరిపాలన అంతా ఇందుకోసమే కనిపిస్తుంది, ఈ పరిస్థితి ని ప్రజలు అందరూ చూస్తున్నారు కూడ,ఇదేమి కొత్త విషయం కాదు!,ప్రజలు వారి సమస్యలు, ముఖ్యంగా నిరుద్యోగ సమస్య, పెరుగుతున్న ఆకలి,అదుపులో లేని రోజు రోజుకు పెరుగుతున్న పెట్రోల్,గ్యాస్ సిలండర్,నిత్యావసారాల ధరలు, పెరుగుతున్న అసమానతల, పేదరికం, అసంతోషం, దివాళా తీస్తున్న దేశం ఆర్థిక పరిస్థితి,దేశం మీద పెరుగుతున్న అప్పులు,ఈ నేపథ్యంలో ఆ వైపు ప్రజల దృష్టి పడకుండా ప్రభుత్వ వైఫల్యాలు బయట పడకుండా, కులం, మతం, మందిర్, మస్జీద్, చర్చ్ గురుద్వారా, అంటూ రాజకీయాలను అమలు చేయడం గత పది ఏండ్లుగా జరుగుతుంది,జాతి,ధరమ్ ముచ్చట, మాట లేకుండా భారత్ లో రాజకీయాలకు తావు లేని పరిస్థితి వచ్చింది అంటే అతిషయోక్తి కాదు. అవకాశవాదం ప్రతీ రాజకీయ నేత నెత్తిన తాండవించే విధంగా మైండ్ గేమ్ నడుస్తున్నది,అందరూ నీతి మంతులమే అంటారు,మరీ అవినీతి,అక్రమాలు ఎందుకు జరుగుతున్నాయి?ఆ విషయం చెప్పరు, సమాధానం ఇవ్వరు,ఈ విషయం ఎలా ఉంటుందంటే, అందరూ శాఖా హారులే, మరి రొయ్యల మొలత్రాడు ఏమైనట్టు? అనే విధంగా ఉంటుంది,ఈ ప్రశ్నల కు జవాబు ఇచ్చినా, ఇవ్వకున్నా,విషయాలను సందిస్తూనే ఉండే నా లాంటి పాత్రికేయులు ఉండనే ఉంటారు. రాస్తూనే ఉంటాము,ప్రశ్నిస్తూనే ఉంటాము,చూయిస్తూనే ఉంటాము, మాట్లాడుతూనే ఉంటాము,అదంతే అనే ది కాదు,నేల మీద నిజం మట్టి మనుషులు చెబుతూనే ఉంటారు.నాలాంటి వారు రాస్తున్నాం కాబట్టి ఇంకా మా ఊపిరి నడుస్తున్నది! రాయకుంటే, గొంతు ఎత్తకుంటే ఎప్పుడో ఊపిరి మమ్మల్ని, మా దేహాన్ని విడిచి పెట్టేది! కుల,మతం పేరిట విడ దీసి జనాన్ని ఓట్లు అడుగు తున్నారు,ఎక్కడికక్కడ కుల సంఘాల సమీకరణలు జరుగుతున్నాయి.బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోను కేంద్రంలో అధికారంను ఒదులుకోడానికి సిద్ధంగా లేదు,ఎట్టి పరిస్థితుల్లోను అధికారాన్ని కాపాడుకోడానికి తన స్వంత రాష్ట్రం అయిన గుజరాత్ లో ఎంత కష్టపడ్డారో, అంత కన్నా ఎక్కువ ఇప్పుడు పీఎం నరేంద్ర మోడీ,హోమ్ మంత్రి అమిత్ షా ప్రయత్నాలు చేస్తున్నారు,వరుస పర్యటనలు, అభివృద్ధి పనుల శంకుస్థాపన లు,ఓపెనింగ్ లు చేస్తూనే ఉన్నారు,.హార్తిక్ పటేల్ లాంటి వాళ్ళు కేసు ల భయానికి కాంగ్రెస్ నుంచి బీజేపీ లో చేరారు బీజేపీ కి ఇండియా కూటమి గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్న నేపథ్యంలో బెంగాల్ సీఎం మమత బెనర్జీ పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ అన్నారు. అటు ఆమ్ ఆద్మీ పార్టీ పరిస్థితి అటో కాలు ఇటో కాలు అన్నట్లు ఉన్నది.బీహార్ లో సీఎం నితీష్ కుమార్ బీజేపీ కి దగ్గర అవుతున్నారు, అనే ప్రచారం ఊపు అందుకున్నది. కేజీరీ వాల్ క్రేజ్ కొంత తగ్గినట్లు కనిపిస్తున్నది.గుజరాత్ లో మాదిరి ముస్లిమ్స్,హిందూ ఓట్లలో ,ఆదివాసీ,పటేల్, ఓబీసీ, దళిత తదితర ఓట్లు అంటూ అన్ని పార్టీలు తిరుగుతున్నాయి అనిపిస్తుంది.కాంగ్రెస్ కు రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర కలిసి వచ్చే పరిస్థితి ఉంది!,అంబానీ,అదాని లాంటి కార్పొరేట్ లది కూడ గుజరాతే కాబట్టి ఇలాంటి వారు పీఎం కు అత్యంత సమీప మిత్రులు కాబట్టి,విపక్ష పార్టీలకు ఫండ్స్ లభించకుండా బీజేపీ ఒత్తిడు లు కూడ చేసినట్లు తెలుస్తున్నది. ఆచరణలో అలాంటి పరిస్థితులు విపక్షాలు చవిచూస్తున్నాయి. ఫండ్స్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని కూడ వారు అంటున్నారు. ప్రజల భావేద్వేగాలతో ఆడుకుని గెలువాలని పార్టీలు భావిస్తున్నాయి, బీజేపీ ఇందులో పోటీ పడుతున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో గెలువడం కోసం గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్,యూపీ లో మాదిరి బీజేపీ సామ, దాన, దండోపాయాలను,అన్నింటిని ఉపయోగిస్తున్నది,.ఎన్నికల ను గెలువడానికి పెద్ద ఎత్తున మైండ్ గేమ్ రాజకీయం మొదలు పెట్టారు,ఓటర్ల మెదడులలో చెదల్లా చొరబడి అస్థిరం చేసే పనికి శ్రీకారం చుట్టారు.,సందట్లో సడేమియాల్లా నేతలు తయారు అయ్యారు,ఏమైనా చెయ్యాలి,ఎన్నికల్లో గెలివాలి అనే ఒకే ఒక లక్ష్యం తో అడ్డమైన పనులకు ఒడిగడుతున్నారు,సభ్య సమాజం తల దించుకునే వ్యవహారాలు కొనసాగుతున్నాయి,ఇలాంటి మైండ్ గేమ్ ల నడుమ ఐక్యత,సమైక్యత, సద్భావన, ప్రేమ సందేశంతో సాగుతున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర కు లభిస్తున్న జనాదరణ,జనం రాహుల్ తో కనెక్ట్ అవుతున్న తీరు చీకటి లో ఈ దేశానికీ వెలుగును చూయిస్తున్నది,దేశంలోని మేధావి, న్యాయవాదులను, వైద్యులను,టీచర్లు,ప్రొఫెస్సర్,లెక్చరర్ లను, విద్యార్థి,యువజన,కార్మిక,రైతు,రైతు కూలిలను, మహిళలను,కుల,మతాలకు అతీతంగా వివిధ రంగాల వారిని రాహుల్ కు మద్దతు ఇవ్వడానికి కదిలే,కదిలించే పరిస్థితి వచ్చింది. ఈ యాత్ర ఎంత ఈ దేశాన్ని కదిలిస్తుందో,ఆలోచింపచేస్తుందో అర్దమ్ చేసుకోవచ్చు, కొందరు అర్దమ్ అయి కూడ అర్దమ్ కానట్టు ఉంటే తమని తాము మోసం చేసుకున్నట్టే అవుతుంది,,మైండ్ గేమ్ లు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తాయేమో, ఉపషమనాన్ని ఇస్తాయేమో గాని,అవి శాశ్వతముగా సమస్యను తీర్చలేవు,దేశంలోని నిరుద్యోగాన్ని, అసమానతలను, అధిక ధరలను రూపు మాపలేవు. రాజకీయ అస్థిరత్వాన్ని దూరం చేయలేవు,ప్రజల్లో ప్రస్తుతం ఉన్న అగ్రెస్ట్ ఎప్పుడో ఒకప్పుడు బరస్ట్ కాక తప్పదు,అప్పుడు అబద్దం తల దాచుకోవడం కూడ కష్ట తరం అయిపోతుంది,అని గుర్తిస్తే మంచిది! అది రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కనిపిస్తుందని ఆశిద్దాం! ప్రజల్లో నిజం పట్ల శ్రద్ద కలుగాలని కోరుకుందాం!మైండ్ గేములతో రాజకీయ జూదం ఆడుతున్న నేతలకు, పార్టీ లకు బుద్ది చెప్పాలని, సోయిగా వ్యవహారించాలని కోరుకుందాం!



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

# 'పల్టీ'మార్ నితీష్ కుమార్!



'పల్టీ' మార్ నితీష్ కుమార్ మరో సారి బీజేపీ వైపు పల్టీ కొట్టారు.ఇంటి దీపం ఇంటికి నిప్పు పెట్టేసింది. నితీష్ ఇలా పల్టీలు కొట్టుడు 7 వ సారి, పార్లమెంట్ ఎన్నికలు దగ్గర గా ఉన్న తరుణం లో నితీష్ ఇలా చేయడం వల్ల తనకు ఉన్న పేరును మంట గలుపుకున్నారు.నిజానికి నితీష్ ఇప్పుడు బీజేపీ తో వెళ్లి తన ఇమేజ్ ను దిగజార్చుకున్నారు అని చెప్పక తప్పదు.బీజేపీ ని భారత్ జలావ్ పార్టీ అని, ఆ పార్టీ తో కలిసి వెళ్లడం కన్నా, చచ్చి పోవడం మంచిదని, అదే మంచిది అనుకుంటానని నితీష్ కుమార్ గతం లో పేర్కొన్నారు. గతంలో మాజీ కేంద్ర మంత్రి జోర్జ్ ఫెర్నేండెజ్ విషంలోనూ నితీష్ ఇలాగే మోసం చేసాడు అనే ఆరోపణలు ఉన్నాయి. తాను సమాజ్ వాదిని అని వాదించే నితీష్ ఇప్పటి తన వ్యవహారం వల్ల పరువు పోగొట్టుకున్న పరిస్థితి ఉంది. ఒక అపనమ్మకం నేతగా ముద్ర పడిపోయింది. జెడియు దాదాపు ఖతం అయిపోయే పరిస్థితి వచ్చేసింది.2023 ఏప్రిల్ 13 న ఇదే బీహార్ లో జరిగిన సభలో కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ నితీష్ కుమార్ కు బీజేపీ తలుపులు బంద్ అని, ఆయనను ఎన్నడూ నమ్మము అన్నారు. జీవితాంతం తాను బీజేపీ తో కలిసి ఉండే ప్రసక్తి లేదన్నాడు నితీష్ కుమార్! ఈ రెండు పార్టీల నేతల మాటలు, వట్టి మాటలే అని తేలిపోయింది. నైతిక విలువలు బీజేపీ కి ఎలాగూ లేవు!నితీష్ కు ఇక అసలుకే లేవు! అధికారం కోసం తాము ఏమైనా చేస్తాము అనే పరిస్థితి ఉన్న పార్టీ లు, నేతల ను ప్రజలు నేలకేసి కొట్టే పరిస్థితి రావాలి, తప్ప వీరిలో మార్పు రాదు!ఆర్జెడి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎమ్మెల్ ) తదితర పార్టీ ల పొత్తుల బీహార్ ప్రభుత్వం ను స్వయంగా సీఎం నితీష్ కుమార్ కూల్చేసి, బీజేపీ తో పొత్తుకు సిద్ధం అయిపోయారు. ఆయన మళ్ళీ సీఎం గా ప్రమాణం చేయనున్నారు. ఇండియా కూటమి లో నితీష్ కుమార్ లాంటి వాళ్ళు వెళ్లిపోవడమే మంచిది అంటే అతిషయోక్తి కాదు!తనని తాను సమాజ్ వాదిగా చెప్పుకునే నితీష్ కుమార్ లాంటి వారి స్థిమితం లేని నిర్ణయాలు దిగ జారుడు రాజకీయాలు ఎలా ఉంటాయో స్పష్టంగా కనిపిస్తుంది.బీజేపీ తో నితీష్ డీల్ పక్కా గా ఏమి జరిగింది. డీల్ అయినప్పటికీ అందులో ఏమేమి జరిగింది?తేలాల్సి ఉన్నది. బీజేపీ ఇండియా కూటమి ని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్ గా బీజేపీ వ్యూహం పన్ను తున్నది. అందులో భాగంగానే బీహార్ లో నితీష్ కుమార్ ను తమతో కలుపుకోవడం జరిగింది. ఆర్జెడి వ్యూహం ఎలా ఉంటుందో వేచి చూడాలి!

**-ఎండి.మునీర్, సీనియర్ జర్నలిస్టు, విశ్లేషకులు,9951865223,**

# ఆదివాసుల ప్రాంతంలో బీజేపీని నిలువరించాలి

***2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల నుండి ఉత్తర తెలంగాణలో బిజెపి విజయాలను నమోదు చేసుకుంటూ వస్తోంది ఎంతో ప్రజా స్వామికిచైతన్యం కలిగిన ఈ ప్రాంతంలో ప్రధానంగా ఆదిలాబాద్ జిల్లాలో బిజెపి గెలుపునకు పెరుగుతున్న ఓటింగ్ శాతాన్ని కారణాలను అధ్యయనం చేయుటకు మేము ఒక ప్రయత్నం మొదలుపెట్టాం ఇందులో భాగంగా ఉట్నూరు ప్రాంతంలో పర్యటించి వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా మా దృష్టికి వచ్చిన అంశాలు***



కొమరం భీమ్ ఉద్యమాల నుండి ఇంద్రవెల్లి మీదుగా ఎన్నో ప్రజా ఉద్యమాలకు ప్రజాస్వామ్యకు చర్చలకు నెల వుగా ఉన్నటువంటి ఈ ప్రాంతంలో జరిగిన అణచివేత కార్యక్రమాల మూలంగా ఆ ప్రజా స్వామిక చైతన్యాన్ని పెంపొందించే శక్తులు తగ్గిపోయాయి .ఇటీవల కాలంలో కనీసం సామాజిక చైతన్యంతో అయినా పని చేద్దామని ప్రయత్నం చేసిన సంస్థలు ,వ్యక్తుల పైన కూడా నిర్బంధము అణచివేత వివిధ రకాల చట్టాల తోటి కేసులు బనాయించడంతో ప్రశ్నించే గొంతులు నొక్కబడ్డాయి. ఈ సంధి కాలాన్ని పక్కనే మహారాష్ట్ర కేంద్రంగా సాగుతున్న ఆర్ఎస్ఎస్ సరిగ్గా సద్వినియోగం చేసుకుంది వాళ్ళ రహస్య ఎజండాను అమలుపరచుటకు ఈ ప్రాంతాన్ని ఎంచుకొని వివిధ రూపాలలో ప్రజలను వారి వైపు తిప్పుకునే ప్రయత్నం మొదలుపెట్టారు ప్రధానంగా ఆదివాసీలు తాము పూజించే ప్రకృతి దేవతలను వారు ఆరాధిస్తున్నట్లు నమ్మబలికి వాళ్ల దేవతల స్థానాల్లో హనుమాన్ దేవాలయాల నిర్మాణాల పేరుతోటి వాటికి చందాలు అనే పేరు తోటి చిన్న తోపులలో కూడా దేవాలయాల నిర్మాణాన్ని ప్రారంభించారు. సాంప్రదాయక పూజలు పూజా విధానాలను మార్చారు సహజంగా ఆదివాసీ గుంపులలో ఉండే పెద్దలు, పూజారుల స్వభావాన్ని పేర్లను కూడా మార్చారు .ప్రశ్నించే చైతన్యం బదులు ఆ పూజారుల చుట్టూ వాళ్ళు బోధించే బోధనల చుట్టూ హైందవ సమాజం చుట్టూ తిప్పే ప్రయత్నం చేశారు. ప్రజలు కూడా వాళ్ళు తక్షణ ప్రయోజనాలలో పడి ఆర్ఎస్ఎస్, విహెచ్పి, వాటి అనుబంధ సంఘాలు వేసే వలలో ఇరుక్కుపోయాయరు. ఆర్ఎస్ఎస్ శక్తులు ఎంత దూరం ప్రయాణించాయంటే ఆదివాసీల దేవర్ల పేర్లు మార్చేస్థాయికి చేరాయి. అయినా ఆదివాసీలు వారిని నమ్మే పరిస్థితి ఏర్పడింది.

మరోవైపు మహారాష్ట్ర నుండి ఈ ప్రాంతంలో బ్రతకడానికి వచ్చినటువంటి వాళ్ళు ప్రధానంగా వలస వ్యాపారులు ఈ ప్రజలను తమ చేతుల్లోకి తీసుకోవడం ప్రారంభించారు . 1995లో ఆదిలాబాద్ జనరల్ స్థానంలో బిజెపి నుండి పోటీచేసిన పారిశ్రామిక వేత్త బజాజ్ కు లక్ష డెబ్బై వేలఓట్లు వచ్చాయి .ఆరోజు నుండి ఈ ప్రాంతంలో నిలదొక్కుకోవడానికి బిజెపి శతవిధాల ప్రయత్నిస్తున్నది అయినా రాజకీయంగా ఈ శక్తులు కోరుకున్నంతగా బిజెపికి ఓట్లు పడే పరిస్థితి లేదు.కానీ గత కొంతకాలంగా దురుద్దేశపూర్వకంగా ఈ ప్రాంతాల్లో ఉండే ఆదివాసీలకు బంజారాలకు మధ్య వైరుధ్యాలు పెంచి పోషించడం మూలంగా అది ఘర్షణ స్థాయికి చేరాయి. ఈ ఘర్షణను తాము రాజకీయంగా ఎదగాలనుకున్న వ్యక్తులు ఉపయోగించుకునే ప్రయత్నం చేశారు .రాజకీయ క్రీనీడల్లో ఆరోజు ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ పొందలేనటువంటి వ్యక్తి ఆదివాసీఉద్యమంలో ప్రజా ఉద్యమాల అండతో నాయకత్వ స్థానంలో ఉన్నటువంటి వ్యక్తి 2019 లో బీజేపీలోకి చేరడంతో ఆ పార్టీకి మరిన్ని జవసత్వాలు వచ్చాయి టికెట్ల పంపకాలలో సీట్లు రాని వ్యక్తులు బిజెపి పంచన చేరడం మెజార్టీ ఓటు బ్యాంకు గా ఉన్న ఆదివాసీలు తమ జాతివానికి మద్దతు ఇవ్వడం దీంతోపాటు ఇప్పటివరకు ఆర్ఎస్ఎస్ చేసిన ప్రయత్నాలన్నింటితోటి,ఆభవాజాలంలో ఉన్నటువంటి గిరిజనేతర ప్రజలు కూడా బిజెపికి ఓటు వేయడంతో బిజెపి అభ్యర్థి గెలుపొందాడు. దీని ద్వారా మరింత ఉత్సాహంతో ఆర్ఎస్ఎస్ విహెచ్పి ,బిజెపి, శక్తులు గ్రామలలో గ్రామీణ సంస్కృతిని పక్కకు నెట్టి తమ సంస్కృతిని ప్రజలపై రుద్దడం మొదలెట్టారు. దీనికి ప్రత్యామ్నాయంగా చైతన్యపరిచే ప్రజా సంఘాలు, పౌరా సమాజం స్వేచ్ఛగా తిరుగులేని పరిస్థితి ఏర్పడింది.మీద అక్రమ కేసులు బనాయించడంతో ఆ శక్తులు నిర్వీర్యం అయిపోయినాయి రాజకీయాల్లో ప్రధాన ప్రత్యర్థులుగా ఉండే పార్టీలు సైతం నిర్మాణాత్మకంగా ప్రజలను అంటిపెట్టుకొని ఉండకపోవడం ఎన్నికల నుంచి ఎన్నికల వరకే వచ్చేటటువంటి పార్టీలు ఉండడంతో ప్రజలతో నిత్యం సంబంధాలు ఉండే పార్టీ నాయకత్వం లేకపోవడంతో మిగతా పార్టీలు వాటి సానుభూతిపరులను కార్యకర్తలను స్థిరంగా ఉంచలేకపోయాయి. వీటితోపాటు కొన్ని అర్. ఎస్. ఎస్. ప్రేరేపిత సంస్థలు వనవాసికల్యాణ్, తదితర వీరికి సహకరిస్తున్నామని పేరుతో ఈ ప్రాంత ప్రజలను ఆకర్షించుకున్నారు .ఆ ప్రయత్నంలోనే బిజెపి ఇతర పార్టీలో ఉన్న బలహీనతలను సొమ్ము చేసుకుంటూ ఆ పార్టీ నాయకులను తన పార్టీలోకి లాక్కొని టికెట్లు ఇవ్వడం ,ఆ నాయకులు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టి 2023 ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు స్థానాలు గెలుపొందారు. ఇక్కడ సైదాంతిక ప్రచారం చేసే శక్తులు లేనందున కనీసం ప్రభుత్వ నుండి వారికి కొన్ని వనరులు అందగలిగినట్లయితే అభివృద్ధిని చూపించగలిగినట్లయితే విద్య, వైద్య వసతులు పెంపొందించగలిగి గినట్లయితే రాబోయే తరాలు ఆర్ఎస్ఎస్ బిజెపి వైపు వెళ్లకుండా ఉండగలిగే అవకాశం ఉంది.ఈ ప్రాంతంలో కొన్ని వంశాల వారికి అంటే మెస్రం వంశానికి, లేదా జోడేఘాట్ లాంటి వాటికే రాష్ట్ర ప్రభుత్వం కొద్దో గొప్పో నిధులు కేటాయించి మిగతా వంశాలను పట్టించు కోక పోవడంతో ఆగ్రహం తో వాళ్లు ఆర్ఎస్ఎస్ ప్రేంపిత ధార్మిక సంస్థల బ్రమలో పడిపోయారు. ప్రభుత్వ కంటే ఈ సంస్థలే మాకు మేలు చేస్తాయని నమ్ముతున్నారు. గిరిజ నేతర యువత కూడా ఆర్ఎస్ఎస్ వారు రెచ్చగొట్టే భావోద్వేగంతో వున్నారు.2023 ఎన్నికల్లో బీజేపీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు సీట్లు గెలుపొందటానికి ఈ పై కారణాలతో పాటు గెలిచిన ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో స్థానిక కారణాలు వున్నవి . కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమస్యలు, అభ్యర్థుల ఎంపిక కొంత కారణమైంది బీఆర్ఎస్ మీద వున్న వ్యతిరేకత ను కాంగ్రెస్ మేటేరియలైజ్ చేసుకొా లేకపోయింది. బిజెపి మాత్రం చాపకింద నీరులా ప్రజల్లో అంత ర్గతంగా ఏర్పరుచు కున్న నెట్ వర్క్ ను బాగావిని యోగించుకున్నది.

పౌరసమాజాన్ని , ప్రజా సంఘాలు స్వేచ్ఛగా తిరుగుబాటు కల్పిస్తూ ప్రభుత్వం తన వాగ్దానాలను అమలు చేస్తూ కొంత స్పెషల్ డ్రైవ్ చేస్తూ కింది కొన్ని కార్యక్రమాలను చట్టపరంగా చేపట్టినట్లయితే రాబోయే ఎన్నికల్లో బీజేపీ నీ నిలువరించుటకు అవకాశం ఉంది. ఐటీడీఏకు పిఓగా సీనియర్ ఐఎస్ అధికారిని నియమించాలి.సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ జీఓ ను పునరుద్ధరించి అమలు పరచాలి. జిల్లాల విభజన అనంతరం ఐటీడీఏ పరిధిలో నలుగురు కలెక్టర్లు వుండడంతో పి. ఓ. కలెక్టర్ ల తో సమన్వయం చేయలేక పోతున్నాడు. సాంస్కృతిక పరంగా స్థానిక గిరిజన వంశాలు , గిరిజనే తరులు జరుపు కొనే స్థానిక అన్ని జాతరలకు,పండుగలకు, (.మెస్రం వంశీయులు జరుపుకునే కేశ్లపూర్ నాగోబా జాతరకు ఇచ్చినట్లుగా) ప్రత్యేక నిధులు తక్షణమే మంజూరు చేయాలి. తక్షణమే ఆ ప్రాంత ప్రజలకు మేలు చేకూరి విశ్వాసం పెరగాలంటే అన్ని ప్రాంతాలకు స్పెషల్ డ్రైవ్ తో ఆర్టీసీ బస్సులు నడుపాలి మహిళల కు ఉచిత ప్రయాణం అవకాశాన్ని కల్పించాలి. యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. నైపుణ్య శిక్షణా సంస్థ ఏర్పాటు చేయాలి. పోడు భూములకు తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలి. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఖాళీ చేయిస్తున్న గ్రామాలకు వ్యవసాయ భూములతో కూడుకున్న ప్రత్యామ్నాయ నివాసిత ప్రాంతాలు ఏర్పాటు చేయాలి. ఆదివాసులు ఆర్వోఎఫ్ఆర్ పట్టాభూములను వ్యవసా పరంగా అభివృద్ధి చెయ్యాలి. వ్యవసాయానికి సాగునీరు అందించుటకు 3 ఫేస్‌లైన్ బోర్ బావి, బావులు కచ్చితంగా అటవీ శాఖ అభ్యంతరం లేకుండా అనుమతి ఇవ్వాలి. ఆదివాసుల పటిష్టమైన విద్య అందించ్చుటక ఏజెన్సీ విద్య అధికారిని పునరుద్దరణ చేయగలరు. వ్యవసాయంతో హార్టికల్చర్,పశుఅభివృద్ధి వృద్ధి ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలి.

**అంబటి శ్రీనివాస్, ధర్మార్జున్**
**రాష్ట్రఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**తెలంగాణ జనసమితి**

# ఆ గది అమ్మ మది

అభిరుచులను కూడగట్టుకొని
ఎన్నెన్నో రుచులను పండించిన
ఆత్మీయ ఆతిథ్యాన్ని అందించిన
మమతలు పంచిన మగువ
మది!
గదినిండా మగువ ఆలోచనలు
ఇల్లాలి కోరికల అల్లికలు
మండిన రోజులు కొన్ని
పండిన రోజులూ ఉన్నవి!
పిల్లల అల్లరి తీర్చిన
గోరుముద్దలు
పెద్దల ఆకలి తీర్చిన అక్షయ
పాత్రలు!
కోపాల భగ భగల జ్ఞాపకాలు
ప్రేమ పాయసాలు ఒలికిన
నిలయాలు!
ఇల్లాలి పాకశాస్త్ర కౌశలం
కొసరి కొసరి వడ్డించిన
షడ్రుచులు
ఎన్నో ఆలోచనలు ఆత్మీయతలు
రుచులు రూపు దిద్దుకున్న
పొదరిల్లు!
కమ్మదనం వండిన అమ్మ మది
అమ్మతనం పండిన ఇంటి గది
ఇల్లాలిని ఆవిష్కరించిన గది
అది
ప్రతి ఇంటిలో ఉండే
వంటగది!!

**జగ్గయ్య.జి**
**9849525802**

# ఈ చిక్కు ప్రశ్నలకు సమాధానాలెక్కడ..?

ఓ మనిషీ..!
ఈ విశాల విశ్వంలో
ఈ సూర్యుని క్రింద
ఈ భూమిపైన
నమ్మశక్యం కాని
ఎన్ని వింతలో..?
ఎన్ని విచిత్రాలో...?
ఎన్ని ధర్మ సందేహాలో..?
నీకు కంటినిచ్చిందెవరు..?
ఆ దైవమే..! ఐతే
ఆ కంటికి చూపును...
ఆ కంటికి వెలుగును...
ఆ కంటికి కనురెప్పలను...
ఆ కంటికి నిద్రను...
ఆ కంట్లో కన్నీరు
నిచ్చిందెవరు..? ఆ దైవమే..!
ఐతే
ఆ కన్నీటిని తుడిచే వ్రేలును...
ఆ మనిషిని ఓదార్చే ఒడిని...
ఆపదలో ఆదుకునే హస్తాన్ని...
ఆత్మీయతను పంచే...
సకాలంలో స్పందించే...
హృదయాన్నిచ్చిందెవరు..?
ఆ దైవమే..! ఐతే...
ఆ దైవాన్ని ప్రత్యక్షంగా దర్శించి
ఈధరణిలో ధన్యులైన ఆ
పుణ్యాత్ములెవరు?



**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**



# కామారెడ్డిలో రోడ్డు విస్తరణ పనులు

## సొంతింటిని కూల్చిన ఎమ్మెల్యే రమణారెడ్డి

**కామారెడ్డి, జనవరి 27(జనంసాక్షి):**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించి సంచలనంగా మారిన బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్రజా సేవలోనూ తన మార్కు చూపిస్తున్నారు. తన గొప్ప మనసు చాటుకున్నారు. నియోజవర్గంలో రోడ్డు విస్తరణ కోసం ఏకంగా తన సొంత ఇంటినే కూల్చేస్తున్నారు. దీంతో కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డిపై అంతటా ప్రశంసలు కురుస్తున్నాయి. కామారెడ్డిలో రోడ్డు ఇరుకుగా ఉండడంతో విస్తరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సి ఉంటుంది. దీంతో ఎమ్మెల్యే ఇంటి నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు కోసం అడ్డుగా ఉన్న నిర్మాణాలకు అధికారులు నోటీసులివ్వనున్నారు. రోడ్డును విస్తరించడానికి అడ్డుగా ఉన్న వాటిలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసం కూడా ఉంది. అలాగే రెండు సినిమా థియేటర్లు కూడా ఉన్నాయి. కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రమణారెడ్డి సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కామారెడ్డి బరిలో నిలిచిన సీఎం అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించారు. బరిలో అగ్ర నేతలు ఉన్నప్పటికీ ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారం చేసిన రమణారెడ్డి చివరికి విజయాన్ని అందుకున్నారు. కాగా ఎన్నికల ప్రచారం సమయంలో తన సొంత డబ్బులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని రమణారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. నిజానికి రమణారెడ్డి గత కొన్నేళ్లుగా స్వచ్ఛంద సేవలో ప్రజలతో మమేకం అయ్యారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు పనులను చేపట్టారు. అందుకే ఆయనను కెసిఆర్, రేవంత్ రెడ్డిలు ఓడించలేక పోయింది.



## 6.70 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

- పనులను సకాలంలో పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ జనవరి 27 (జనంసాక్షి):**
మండలంలో 6.70 కోట్ల నిధులను వెచ్చించి నిర్మించ తలపెట్టిన అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 4.70 కోట్ల రూపాయల ఆర్ అండ్ బి నిధులను వెచ్చించి తర్లపాడు-ఖానాపూర్ మార్గమధ్యంలో ఉన్న రింకోని వాగుపై వంతెన నిర్మాణానికి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. అలాగే మండలంలోని సుర్జాపూర్ గ్రామ పొలిమేర నుండి సదరమట్ ఆనకట్ట వరకు నిర్మించ తలపెట్టిన 3.8 కిలోమీటర్ల పొడవుతో ఉన్న రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల పంచాయతీరాజ్ నిధులను వెచ్చించి నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే సంబంధిత అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పనులు నాణ్యతగా కొనసాగించాలని అన్నారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. వేరువేరుగా ప్రారంభించిన ఈ కార్యక్రమాల్లో ఆర్ అండ్ బి డి ఈ మల్లారెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ శంకరయ్య, డి ఈ కమలాకర్, ఎంపీడీవో బాలే మల్లేశం, ఏపీవో చంద్రశేఖర్, జేఈ అన్వర్, ఆర్ అండ్ బి ఏఈ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, వైస్ చైర్మన్ ఖలీల్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ లు పుప్పాల శంకర్, గంగ నరసయ్య, మాజీ జెడ్పి కోఆప్షన్ యూసుఫ్ ఖాన్, ఫ్లోర్ లీడర్ సత్యం లతోపాటు సుర్జాపూర్ ఎంపీటీసీ జంగిలి శంకర్, మేడంపెల్లి సర్పంచ్ రాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్మన్ పై అసమ్మతి వర్గం పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ కుమార్ పై అసమ్మతి వర్గం అందించిన దరఖాస్తు మేరకు సెక్షన్ 37 మున్సిపల్ యాక్ట్ ద్వారా ఇచ్చిన నోటీస్ ప్రకారం శనివారం సూర్యాపేట మున్సిపాలిటీ నందు అవిశ్వాస తీర్మానం చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పై ఉదయం 11 గంటలకు, వైస్ చైర్మన్ పై మధ్యాహ్నం ఒంటి గంటకు అవిశ్వాస ఓటింగ్ చేపట్టగా ఇరువర్గాల సభ్యులు ఎవ్వరు హాజరు కాకపోవడంతో మరో దఫా ఛైర్ పర్సన్ పై అవిశ్వాసానికి మద్యాహ్నం 3 గంటలకు , వైస్ చైర్మన్ పై అవిశ్వాసానికి సాయంత్రం 4 గంటలకు అవకాశం ఇచ్చామని, అయినా కూడా సభ్యులు హాజరు కాలేదని తెలుపుతూ 1965 యాక్ట్ సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ద్వారా అవిశ్వాసం నెగ్గ లేదని వెల్లడించారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ అవిశ్వాస తీర్మానంపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం అర్ధ గంట సమయం కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకట రెడ్డి, ఆర్డీఓ కృష్ణయ్య, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అబద్దాలతో అధికారం కోల్పోయాం

- కొంపముంచిన యూ ట్యూబ్ ఛానళ్ల ప్రచారం
- బిఆర్ఎస్ కృతజ్ఞతా సభలో హరీష్ రావు వలపోత

సిద్దిపేట, జనవరి 27 (జనంసాక్షి):
అబద్దాల ప్రచారంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. 1.8శాతం ఓట్లతో అధికారం కోల్పోయామని చెప్పారు. దళిత, బీసీ బంధుతో ఓట్లు తగ్గాయన్నారు. యూట్యూబ్ చానెళ్లు కూడా సగం మన కొంప ముంచాయన్నారు. శనివారం నాడు సిద్దిపేట కొండా మల్లయ్య గా÷-డ్గ÷న్‌లో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... ప్రజల తీర్పు శిరసావహించాలని.. నాడు పది సీట్లు వచ్చినా తాము వెనకడుగు వేయలేదని చెప్పారు.కాంగ్రెస్ తీరు అనాడు ప్రచారంలో.. అబద్దాలు, నేడు పాలనలో అసహనం పెరిగిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రకటించిన ఏ హామీను నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. రూ. 2 లక్షల రుణమాఫీ, వడ్లకు 5 వేల బోనస్, 4 వేల రూపాయల పింఛన్, కరెంట్ బిల్లుల మాఫీ వంటి హామీలు అమలు చేశారా ? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నవాళ్లకు ఓపిక ఉండాలని.. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని హరీశ్ రావు నిలదీశారు. బీఆర్ఎస్‌కు ఉద్యమాలు, దాడులు, బెదిరింపులు కొత్తకాదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలా ఎగ్గొట్టాలనే ఆలోచిస్తోందని.. అందుకే అప్పుల పేరుతో కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. ఫిబ్రవరి రెండో వారంలో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని అంటున్నారని.. ఈ లోగా కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన



మహిళలు 1.50 కోట్ల మంది ఉన్నారని.. వారందరికీ వెంటనే 2,500 రూపాయలు ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరం కూడా నీరుపారడం లేదన్నారు.. మరి మొన్న మంత్రి కొండా సురేఖ రంగనాయకసాగర్ గేట్లు ఎందుకు వదిలారని ప్రశ్నించారు. రైతులకు 24 గంటలు కరెంట్ రావట్లేదని చెప్పారు. ఎరువుల కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది కాంగ్రెస్, బీజేపీలు కావని.. బీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ స్థానాలను ఎక్కువగా గెలిస్తేనే... కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీసేందుకు అవకాశం ఉంటుందని హరీశ్ రావు అన్నారు.

# బీహార్ పరిణామాల నేపథ్యం

- అమిత్‌షా తెలంగాణ పర్యటన రద్దు
- ప్రకటన విడుదల చేసిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 27 (జనంసాక్షి):**
కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన వాయిదా పడింది. ఈ మేరకు కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆదివారం అమిత్ షా రావాల్సి ఉండగా బీహార్ పరిణామాల నేపథ్యంలో వాయిదా వేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా ఆదివారం బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణలో పర్యటించి ఒకే రోజు మూడు సభల్లో పాల్గొనాలని నిర్ణయించారు. అయితే కొన్ని అత్యవసర పనుల వల్ల అమిత్ షా పర్యటన రద్దు అయ్యింది. దీంతో అమిత్ షా పాల్గొనాల్సిన కరీంనగర్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ సమావేశాలు వాయిదా పడిన్నట్లైంది. బీహార్‌లో తాజా రాజకీయ పరిణామాలతో అమిత్ షా టూర్ రద్దు అయినట్లు సమాచారం. త్వరలోనే అమిత్ షా తెలంగాణ పర్యటన ఉంటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం రాష్ట్రానికి రావాల్సి ఉంది. కానీ బిహార్ లో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో తెలంగాణలో అమిత్ షా పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని అత్యవసర పనుల వల్ల రాష్ట్రంలో అమిత్ షా పర్యటన వాయిదా పడినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్, మహబూబ్ నగర్,హైదరాబాద్ సమావేశాలు వాయిదా వేసినట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు.



బిహార్ రాజకీయ పరిస్థితుల కారణంగా అమిత్ షా రేపటి తెలంగాణ పర్యటన రద్దు చేసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని కొంగరకలాన్ గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల పార్టీ అధ్యక్షులతో అమిత్ షా సమావేశం ఉంటుందని ఎలాన్ చేశారు. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ మంచి ఫలితాలను సాధించింది. 8 స్థానాల్లో గెలవడమే కాకుండా మరో 18 స్థానాల్లో రెండో స్థానంలో నిలిచింది. దీంతో బీజేపీ బాగా బలపడుతోందని హైకమాండ్ అంచనాకు వచ్చింది. ఈ క్రమంలో పార్టీ నేతకు దిశానిర్దేశర చేయాలని అనుకుంటు న్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ నేతలు వర్గ పోరాటానికి దిగడంతో పార్టీ ఎక్కువగా నష్టపోయింది. సీనియర్లు అందరూ ఓడిపోవడానికి వర్గ పోరాటమే కారణమని భావిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం.. బీజేపీ హైకమాండ్ ఢిల్లీలో ఓ వార్ రూం సిద్ధం చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే వార్ రూం పని చేసే ?అవకాశాలు ఉన్నాయి. అక్కడి నుంచి వచ్చే సూచనలు, సలహాలు ఆధారంగా పని చేసే అవకాశాలు ఉన్నాయి. కనీసం పది నియోజకవర్గాల్లో గెలుపు అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా ప్రయత్నిం చాలని ఇప్పటికే దిశానిర్దేశర చేశారు.



## గాల్లో దీపంలా విద్యార్థినుల భద్రత

### ఓయూ లేడీస్ ఘటనపై కవిత విమర్శలు

**హైదరాబాద్, జనవరి 27 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పాలనలో విద్యార్థినిల భద్రత గాల్లో దీపంగా మాందనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇందుకు ఉస్మానియా పీజీ లేడీస్ హాస్టల్ ఘటనే నిదర్శన్నారు.శుక్రవారం రాత్రి సమయంలో ఉస్మానియా యూనివర్శిటీలోని లేడీస్ హాస్టల్ లోకి ప్రవేశించిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తుల్లో ఒకరిని విద్యార్థినులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై శనివారం ఉదయం విద్యార్థులు ఆందోళన చేపట్టారు. దీనిపై ఎక్స్ వేదికగా కవిత స్పందించారు. మొన్న ఓయూ పరిధిలోని అమ్మాయిల వసతి గృహాల వద్ద ఆగంతకుల అల్లర్లు మితిమీరుతున్నాయని వార్తలు వచ్చినా.. ప్రభుత్వం మేల్కోలేదని ఆమె మండిపడ్డారు. ఫలితంగా ఆగంతకులు రెచ్చిపోయి నిన్న సికింద్రాబాద్ అమ్మాయిల వసతి గృహంలోకి చొరబడ్డారు... అమ్మాయిలు అప్రమత్తంగా ఉండి ఒకరిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు..వారి ధైర్య సాహసాలను అభినందిస్తున్నానన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నానని డీజీపీకి ట్యాగ్ చేశారు.

## రాజ్యాంగ విధ్వంసపు కుట్రలను తిప్పి కొట్టాలి: ముఫ్తీ అహమద్ ఇషాతి

**ఖమ్మం ఆర్సి, జనవరి 27(జనంసాక్షి) :**
ప్రస్తుతం దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు ఎంతోమంది మేధావులు , మహనీయులు, మౌలానాలు కలిసి రూపొందించిన భారత రాజ్యాంగాన్ని ప్రస్తుత పాలకులు విధ్వంసం చేసే కుట్రలను పన్నుతున్నారని వాటిని తిప్పి కొట్టాలని , ఈ బాధ్యతను భావితరాలు తీసుకోవాలని మదర్సే ఇస్లామియా దారుల్ ఉలుం ( కాల్వ ఒడ్డు ఖమ్మం ) ఉపాధ్యాయులు ముఫ్తీ అహమద్ ఇశాతి అన్నారు. మదర్సాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు . తొలుత ఆ మదర్సా ప్రధాన ఉపాధ్యాయులు మౌలానా అబ్దుల్ సత్తార్ ఖాస్మీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఫ్తీ అహ్మద్ ఇషాతి మాట్లాడుతూ ఈ దేశంలో కుల మత, వర్గ భేదాలకు అతీతంగా దేశ రాజ్యాంగం సమాన హోదా కల్పించిందని , అదేవిధంగా దేశంలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు దేశంలో శాంతి, సౌభాగ్యం, సామరస్యం వర్ధిల్లే విధంగా అనేక చట్టాలను రూపొందించారని తెలిపారు. నేటి పాలకులు ఆ



ప్రజాస్వామ్యాన్నితూట్లు పొడుస్తూ, మన రాజ్యాంగాన్ని , రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసే విధంగా దేశంలో విభజించే ,పాలించే ,విచ్ఛిన్నకర ప్రణాళికలను అమలు పరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్ ప్రజాస్వామ్యం స్థానంలో నియంతృత్వం ప్రవేశపెట్టినందుకు మతసామరస్యాన్ని సైతం పణంగా పెట్టేందుకు నేటి పాలకులు దుస్సాహసానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. మేధావులు ,ప్రజాస్వామ్య వాదులు, యువకులు, విజ్ఞానవంతులు, వివేకవంతులు , మదర్సా విద్యార్థులు ఇటువంటి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే నువ్వు పురస్కరించుకొని మదర్స్ ఇస్లామియా దారుల్ ఉలుం విద్యార్థులు ఈ కార్యక్రమం సందర్భంగా దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మౌలానా సాబీర్, మౌలానా సల్మాన్, మౌలానా ఆరిఫ్, ముఫ్తీ మహబూబ్ అలీ , హాఫిజ్ గులామ్ ముస్తఫా, ముఫ్తీ రిజ్వాన్ , మౌలానా సోహెల్ ,మౌలానా జావిద్ , హఫీజ్ అబ్దుల్ రెహమాన్ , మునిర్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తు

### బోగస్ రేషన్ కార్డుల తొలగింపును ఈకెవైసీ అమలు

**హైదరాబాద్, జనవరి 27 (జనంసాక్షి):**
తెలగాణలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, అనర్హుల రేషన్ కార్డులను కూడా తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల వచ్చిన అబ్యర్థనల ఆధారంగా కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం కసతరత్తు చేస్తోంది. రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నవారికి తెలంగాణ ప్రభుత్వం ఇలా శుభవార్త చెప్పబోతోంది. చెప్పింది. ఇటీవలే 5 గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్న సర్కార్.. తాజాగా రేషన్ కార్డులకోసం మరోచోట దరఖాస్తులు స్వీకరిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఫిబ్రవరి చివరి వారంలోపు వీటిని సమర్పించవచ్చు. బోగస్ రేషన్ కార్డుల నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం ఈకేవైసీ చేపట్టింది. ఇది పూర్తి చేయడానికి జనవరి 31 వరకు గడువు పొడగిస్తూ పౌర సరఫరాల కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు కొనసాగిన ప్రజాపాలనలో కూడా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. సబ్సిడీ సిలిండర్ల కోసం మొత్తం 91.49 లక్షల మంది మహిళలు దరఖాస్తు చేసుకోగా, 92.23 లక్షల మంది మహిళలు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు.

### ఏకపక్ష నిర్ణయాలతో విభేదాలు సృష్టిస్తున్న

# అధికారులను సస్పెండ్ చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జర్నలిస్టులకు రాజ్యాంగం పరంగా వచ్చిన హక్కులను కాలరాస్తూ, నియంతలా వ్యవహరిస్తూ, ఏకపక్ష నిర్ణయాలతో వ్యవహరిస్తున్న జిల్లా సమాచార శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని పలువురు జర్నలిస్టులు అన్నారు.శనివారం సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాసాల విషయంలో మున్సిపల్ కార్యాలయంలోకి జర్నలిస్టులను అనుమతించే విషయంలో సమాచార శాఖ అధికారులు వివక్షతను ప్రదర్శించారని నిరసిస్తూ శనివారం రైతు బజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ బంటు కృష్ణ, పాల్వాయి జానయ్యలు మాట్లాడారు. చిన్న పత్రికలు పెద్ద పత్రికలు, చిన్న ఛానల్ పెద్ద ఛానల్ అంటూ విలేకరుల మధ్య తగాదాలు సృష్టిస్తున్నా రని అన్నారు.ఎన్నికల కమీషన్ నిబంధనలు అంటూ జిల్లా ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించారని, విలేకరులను అనుమతించే విషయంలో ఎలక్షన్ కమిషన్ రూల్స్, జీవోలు ఉంటే వెంటనే బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. సమీకరించు, బోధించు, పోరాడు అని పిలుపునిచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్



అంబేద్కర్ కల్పించిన హక్కుల ప్రకారం ప్రతి మనిషి తోటి మనిషితో సమానత్వం కలిగి ఉండాలని రాజ్యాంగం చెబుతున్నప్పటికీ కొందరి అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు వివక్షతకు గురి కావడం బాధాకరమన్నారు. సమాజంలోని అందరి హక్కులు, బాధ్యతల కోసం కొట్లాడే జర్నలి స్టులు తమ హక్కులు, బాధ్యతల కోసం కూడా ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేయాల్సి రావడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు అందించి అనంతరం జరిగే ధర్నా కు యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. తదుపరి రాష్ట్రవ్యాప్త కార్యాచరణను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో విలేకరులు కొండ్లే కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, పుట్ట రాంబాబు,తండు నాగేందర్, రాచకొండ రామచంద్ర రాజు, ఎస్ కె చాంద్ పాషా, సతీష్, దుర్గం బాలు, ప్రభు, కొరివి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్ల ఎంపిక ప్రక్రియకు స్వస్తి పలకాలి

- ఆటో రెన్యువల్, 12 నెలలకు కన్సాలిడేటెడ్ పే ఇవ్వాలి
- రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర ఈశ్వర్ లాల్
- నాగర్ కర్నూల్ గెస్ట్ లెక్చరర్ల జిల్లా నూతన కమిటీ ఎన్నిక
- అధ్యక్షులుగా సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ముజఫర్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 27(జనం సాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లాలోని ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన అతిథి అధ్యాపకులు శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఐడి కాలేజీలో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ సంఘం జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర ఈశ్వర్ లాల్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో గెస్ట్ లెక్చరర్లకు 42 వేల రూపాయల వేతనం ఇస్తామనె హామీ ఇచ్చారని ఈ హామీని సత్వరమే అమలు చేయాలని పేర్కొన్నారు. గెస్ట్ లెక్చరర్లను ప్రతి సంవత్సరం డెమో ద్వారా ఎంపిక చేసే ప్రక్రియకు స్వస్తి పలికి పనిచేస్తున్న అతిథి అధ్యాపకులనే ఆటో రెన్యువల్ చేయాలని, గతంలో హైకోర్టు 2019 వ సంవత్సరంలో ఆటో రెన్యువల్ చేసుకోవచ్చు అని ఇచ్చిన తీర్పును కచ్చితంగా అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుత నిబంధనలకు లోబడి సంవత్సరంలో కేవలం 180 రోజులు లేదా 6 నెలలకు మాత్రమే వేతనం ఇస్తున్నారని, యూనివర్సిటీల అల్మనక్ ప్రకారం కాకుండా యుజిసి 2019 నిబంధనల ప్రకారం పీరియడ్ కు 1500 లేదా నెలకు 50 వేల రూపాయల లో కూడిన 12 నెలలకు కన్సాలిడేటెడ్ పే ను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## గెస్ట్ లెక్చరర్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సతీష్ కుమార్, ముజఫర్





నూతనంగా జిల్లా అధ్యక్షులుగా సతీష్ కుమార్ (నాగర్ కర్నూల్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల) , జనరల్ సెక్రటరీ ముజఫర్ (నాగర్ కర్నూల్ సైన్స్ కళాశాల),ట్రెజరర్గా రమేష్ (కల్వకుర్తి డిగ్రీ కళాశాల), ఉపాధ్యక్షులుగా యాదగిరి (పాలెం డిగ్రీ కళాశాల), గాయత్రి (కొండనాగుల డిగ్రీ కళాశాల) మరియు సోఫీ పాషా (కొల్లాపూర్ డిగ్రీ కళాశాల) , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చంద్రశేఖర్, దశరథం, నరేష్, మీడియా ఇంచార్జీలుగా పరమేశ్వర్ (నాగర్ కర్నూల్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల), యాదగిరి (పాలెం డిగ్రీ కళాశాల), సెక్రటరీలుగా రేవతి వెంకటస్వామి, ప్రవళిక, స్వామి సాగర్, ప్రచార కార్యదర్శిగా శంకర్. కార్యవర్గ సభ్యులుగా మల్లేష్, మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఏపీఎంలు, సీసీలు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సెర్ప్ వింగ్ కు సంబంధించిన డిపిఎం, ఏపీఎం, సీసీలతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. ఏపీవోలు, సీసీలు తమ తమ పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో చాలా అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివో,ఎస్ హెచ్ జి ల గ్రేడింగ్ ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. నెలకోసారి చేసే పని పట్ల చిత్తశుద్ధి లేకపోతే ఎలాగని సిసిలపై అసహనం వ్యక్తం చేశారు.సీసీలపై ఏపీఎంల అజమాయిషి ఉండటం లేదన్నారు. టార్గెట్లను 100% పూర్తి చేయకున్నా కనీసం 75 శాతమైనా చేయాలని సూచించారు. బ్యాంకు లింకేజీల విషయంలోనూ అందరి పనితీరు సంతృప్తిగా లేదన్నారు. మద్దూరు, కోస్గి సీసీలు వెంటనే టార్గెట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. మద్దూరు, కోస్గి, నర్వ, ఊట్కూర్, నారాయణపేట, మక్తల్ ,మాగనూరు, కృష్ణ మండలాల టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాల సీసీలు తమకు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లా టార్గెట్ల పరంగా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, డిపిఎంలు ఏపీఎంలు, సిసిలు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారి



**మద్దూరు జనవరి 27 జనం సాక్షి:**
మద్దూర్ మండల కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా -ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల రావు సందర్శించారు. అభ్యర్థులతో కంప్యూటర్ శిక్షణా తరగతులు ఏ విధంగా ఉపయోపడుతున్నాయో,ఏయే అంశాలు నేర్చుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకున్నారు. నేటి కాలంలో కంప్యూటర్ ప్రాధాన్యతను వివరించారు. అలాగే కంప్యూటర్కు సంబంధించిన మెటీరియల్ అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం అభ్యర్థులకు బిస్కెట్స్, పళ్ళు అందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలత, డిసిపిఓ తిరుపతయ్య, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సిములు, సిఏసిసి మెంటార్ శ్రావణి, నిర్వాహకులు ఖంరోద్దీన్, ట్రైనర్స్ పాల్గొన్నారు.



## బొమ్మను పాడులో ఘనంగా కర్ముకలమ్మ జాతర

**నారాయణ పేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట మండలం బొమ్మన్ పాడు గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే కర్ముకలమ్మ జాతర ఉత్సవాలు శు క్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.జాతర సందర్భంగా కర్ముకలమ్మ ,పల్లకి సేవ నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి నారాయణపేట ఎంపిపి అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి గ్రామ సర్పంచ్ ,బిఆరెస్ నాయకులు భగవంతు, పాడువల్లి రాములు, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏపూరి రాములు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అమ్మ తల్లి ఈ గ్రామ ప్రజలను సల్లగా దీవించి ఆశీర్వదించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుగుణ భగవంతు సోషల్ మీడియా రవి, జాజా పురం రమేష్ గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రమేష్ గౌడ్‌ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు మిథున్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
గత రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బొక్కలోనిపల్లి గ్రామ బిజెపి నాయకుడు రమేష్ గౌడ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని బిజెపి రాష్ట్ర నాయకుడు ఏపీ మిథున్ రెడ్డి శనివారం హాస్పిటల్‌కి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయనతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాండురంగ రెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వరి పంట క్షేత్రస్థాయి పరిశీలన

**కోహెడ జనవరి 27 జనం సాక్షి:**
మండలంలోని వరికోలు గ్రామంలో శనివారం వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ వరి పంట క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు అలాగే జింక్ లోప లక్షణాలు గమనించడం జరిగింది అని చెప్పారు. వరి 20-25 రోజుల పిలక దశలో కాండం తొలుచు పురుగు ఉధృతి గమనించడం జరిగిందని ఆయన తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణ కోసం 3%+% కర్బో ఫ్యూరాన్ గుళికలు ఎకరానికి 10కేజీల చొప్పున, కర్టాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 8కేజీల చొప్పున క్లోరోంట్రానిలిప్రోలే 0.4% గుళికలు ఎకరానికి 4కేజీల చొప్పున పొలంలో పలుచగా నీరు ఉంచి చల్లాలని ఆయన తెలిపారు.అలాగే జింక్ లోపం ఉన్న వరి పొలంలో ఆకుల చివర్లో మధ్య ఈనేకు ఇరువైపుల తుప్పు లేదా ముదురు ఇటుక రంగు చిన్న మచ్చలు ఏర్పడతయి దాని నివారణకు జింక్ సల్ఫేట్ 2గ్రా/లీటరు నీటికి, 7రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసినట్లయితే జింక్ లోపాన్ని నివారించవచ్చు అని చెప్పడం జరిగింది. రైతులు గమనించి పంటను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కేసులు పెండింగ్‌లో పెట్టొద్దు..!

### జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఎలాంటి కేసులను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు. నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సిఐలు,డీఎస్పీ ఎస్సై లతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత సిఐ, ఎస్సై అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ల వారీగా యు, ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు.నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి ఆర్ పిసి తదితర కేసులను సమీక్ష చేశారు. మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు,నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు.పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సిది ఎన్ టి ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు.పి ఒ సి ఎస్ ఓ కేసులు,రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు.ప్రతి కళాశాలలో లెక్చరర్స్, విద్యార్థులతో కలిపి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి స్కూలు కళాశాలలో మహిళలు, అమ్మాయిల రక్షణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు.వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట,అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో డిఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సిఐలు రవి బాబు, రామ్ లాల్, రాజేందర్, జనార్ధన్, ఎస్సై లు విజయ్ కుమార్, పర్వతాలు, విజయ్ భాస్కర్, హరి ప్రసాద్ రెడ్డి, జయ ప్రసాద్, గోకరి, మల్లేష్, కుర్మయ్య, రమేష్, శ్రీనివాసులు, శ్రీనివాస రావు, సురేష్, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం

- అంగవైకల్యం అన్నది శరీరానికి గానీ మనస్సుకు కాదు
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి టౌన్ జనం సాక్షి:**
దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే వారు అనుకున్న లక్ష్యాలను సాధించి విజయాలను సొంతం చేసుకో గలుగుతారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు 2023-24, మరియు లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ, అంగవైకల్యం అన్నది శరీరానికి గాని మనసుకు కాదని, దృఢ సంకల్పంతో ఆశయాన్ని నిర్ణయించుకుని ఆ దిశగా అడుగులు వేస్తే కచ్చితంగా అనుకున్నది సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా తన ఐఏఎస్ బ్యాచ్ అధికారి అజయ్ ఆరోరా విజయాన్ని సభికులకు చెప్పారు. ఆయన పూర్తి అంధుడైనప్పటికీ పట్టుదల ఆత్మవిశ్వాసంతో విజయాన్ని సాధించారని, రాజస్థాన్ క్యాడర్లో ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఆయన లాంటివారు అందరికీ స్ఫూర్తి ప్రదాతలన్నారు. దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ, మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, జీవితంలో మంచిగా స్థిరపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జె.హనుమంతరావు మాట్లాడుతూ దివ్యాంగులు తమలో ఉన్న వైకల్యాన్ని గురించి ఆలోచించకుండా తమలో ఉన్న నైపుణ్యాలను, ప్రావీణ్యతను వెలికి తీసుకురావాలన్నారు. రాజ్యాంగపరంగా దివ్యాంగులు పొందాల్సిన హక్కులకు అంతరాయం కలిగితే, తమ సమస్యలు నెరవేరకపోయినట్లయితే న్యాయ సేవా సదన్ లో ఒక చిన్న దరఖాస్తు ఇస్తే చాలన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.తమను న్యాయ సలహా కోసం సంప్రదించవచ్చనీ తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సామాజిక సేవలందించిన దివ్యాంగులను కలెక్టర్, డి.ఎస్.ఎల్.ఎ సెక్రటరీ మేమెంటో, ప్రశంసా పత్రాలను బహూకరించారు. దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బ్యాటరీ వీల్ చైర్స్(2), ఫోర్ జి స్మార్ట్ ఫోన్స్(3), రిట్రో ఫిట్టేడ్ మోటారైజ్డ్ వెహికల్స్(8) అర్హులైన దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి డబ్ల్యు ఓ సంధ్యారాణి, డీఆర్డీఓ శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఈవో వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ గీత, ఏపీడి సూర్యారావు, సిడిపిఓ రేణుక, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు కూనవేణుగోపాల్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు జుబేదా, మన్నె పోచయ్య, బొక్క ఇస్మాయిల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా పాలెం విద్యాసంస్థల వజ్రోత్సవ వేడుకలు

**బిజినేపల్లి జనవరి 27 జనం సాక్షి:**
శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ ,సైన్స్ డిగ్రీ కళాశాల.తెలుగు ప్రాచ్య (ఓరియంటల్)కళాశాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవాలు(60) స..ల సందర్భంగా మొదటిరోజు శనివారం నాడు బిజీనేపల్లి మండల పరిధిలోని పాలెం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆడిటోరియం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ విష్ణు సహస్ర పారాయణం సామూహికంగా అధ్యాపకులు కట్టా రవికుమార్ విద్యార్థులతో సామూహిక పఠనం నిర్వహించారు. పాలెం విద్యాసంస్థల విద్యార్థులు అధ్యాపకులచే సుబ్బయ్య విగ్రహానికి పూలఅలంకరణ చేశారు. పాఠశాల విద్యార్థులచే ప్రభాతభేరి శోభాయాత్ర ప్రధాన రోడ్డు నుండి దేవాలయ ఆడిటోరియం వరకు నిర్వహించారు. శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వర స్వామి దర్శనం ప్రత్యేక పూజలు చేశారు. అవధాని మద్దూరి రామమూర్తి చే అష్టావధానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ రంగాచార్యులు వహించారు. ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేక కార్యక్రమాలు కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు వివిధ ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వజ్రోత్సవాల కమిటీ అధ్యక్షులు బి.బుడ్డయ్య కార్యదర్శులు కే.మోహన్ బాబు,డాక్టర్ మల్లికార్జున్, గాడి సురేందర్, గోపాల స్వామి, కట్టా రవికుమార్,విద్యార్థులు కవులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షించుకోవాలి

### డిఈఓ అబ్దుల్ ఘని

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో చక్కగా పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం ను ప్రోత్సాహం కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖ ఉత్తమ ఉపాధ్యాయలను, ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసి సన్మానం చేసారు. దీనిలో భాగంగా మండలంలోని ఎంపీపీస్ లక్ష్మీపూర్ పాఠశాలను ఎంపిక చేసినందుకు ఆ పాఠశాల హెచ్ఎమ్ ఆర్టియు, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డిని పి ఆర్టి యు ఆధ్వర్యంలో డిఈఓ అబ్దుల్ గని చేతుల మీదుగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలను మూత బడే దశ నుండి కాపాడి అందరికి జనార్దన్ రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. అందరూ ఇదే విధంగా కృషి చేసి ఉత్తమ పాఠశాల లు తయారు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి, గౌ అధ్యక్షులు ఎం. లక్ష్మారెడ్డి, మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, జహీరోద్దీన్, నరేష్, ప్రకాష్ సత్య నారాయణ, విజయ్ కుమార్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## జనంసాక్షి దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ

### జనంతో మమేకమైందని జనంసాక్షి దినపత్రిక

**రాయికోడ్ జనవరి 27 జనం సాక్షి:**
ప్రజాసమస్యలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలుస్తున్న జనంసాక్షి దినపత్రిక జనంతో మమేకమైందని జహీరాబాద్ రూలర్ సీఐ నోముల వెంకటేశం, సర్పంచ్‌లు ప్రవీణ్ కుమార్ కేదార్నాథ్ పటేల్ తెలిపారు. శనివారం రాయికోడ్ చౌరస్తా వద్ద గల జ్ఞాన జ్యోతి స్కూల్ ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ మనీల్, సర్పంచ్‌లు పి కేదార్నాథ్ పటేల్ బీ ప్రవీణ్ కుమార్, హద్నూర్‌లో సీఐ నోముల వెంకటేశం జనంసాక్షి 2024సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ రెడ్డి, జనం సాక్షి రిపోర్టర్ బాబురావు, ఉర్దూ రిపోర్టర్ సద్దాం, నాయకులు అశోక్, అంజనేయులు, సంగన్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అప్లికేషన్లలో తప్పులున్నాయని నగదు డిమాండ్

- హెచ్ఎండీఏ, రెరాలోనూ శివబాలకృష్ణ అక్రమాలు
- 50 ప్రాపర్టీస్ పత్రాలు స్వాధీనం చేసుకున్న ఆఫీసర్లు
- లంచంగా లక్షల రూపాయల విలువైన కానుకలు
- 45 పేజీల రిమాండ్ రిపోర్ట్ ను కోర్టుకు సమర్పించిన ఏసీబీ



**హైదరాబాద్, జనవరి 27 (జనంసాక్షి ):**
ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్టయిన రెరా కార్యదర్శి, హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ అక్రమాల గుట్టును ఏసీబీ రట్టు చేస్తోంది. ఇందుకు సంబంధించిన 45 పేజీల రిమాండ్ రిపోర్ట్ ను ఏసీబీ కోర్టుకు అందించింది. అప్లికేషన్లలో తప్పులున్నాయని పేర్కొంటూ భారీ ఎత్తున ముడుపులు తీసుకున్నారని ఏసీబీ పేర్కొంది. లంచంగా విల్లాలు, ప్లాట్లను తీసుకున్నట్టు తెలిపింది. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో శివ బాలకృష్ణ ప్రస్తుతం చంచల్ గూడ జైలులో ఉన్నారు. శివ బాలకృష్ణ విచారణకు ఏమాత్రం సహకరించలేదని ఏసీబీ పేర్కొంది. 1994లో గ్రూప్1 క్యాడర్‌లో సర్వీస్‌లోకి వచ్చిన శివబాలకృష్ణ.. అనంతపురం, గుంటూరు, వైజాగ్, జీహెచ్ఎంసీ, మున్సిపల్ శాఖల్లో కీలక పదవులు చేపట్టారు. 2021 నుంచి 2023 వరకు హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా బాలకృష్ణ విధులు నిర్వహించారు. ఆ సమయం ఆయనకు బాగా కలిసొచ్చింది. భారీగా అక్రమార్జనకు పాల్పడ్డారు. బాలకృష్ణ ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ, రెరాలో భారీగా అక్రమాలు జరిగాయని ఏసీబీ తెలిపింది. 50 ప్రాపర్టీస్ కు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొంది. 4.9 కోట్లు స్థిరాస్తులు, 8.2 కోట్ల చరాస్థులున్నట్టు తెలిపింది. పుప్పాలగూడ ఆదిత్య ఫోర్ట్ వ్యూలో విల్లా హౌజ్, సోమాజిగూడ లెజెండ్ తులిప్స్‌లో ప్లాట్, శేరిలింగంపల్లిలో అధితలో ప్లాట్, మల్కాజిగిరి, చేవెళ్లలో ప్లాట్స్ ఉన్నట్టు నిర్ధారించామని చెప్పింది. నాగర్ కర్నూల్‌లో 12.13 ఎకరాల జాగా, చేవెళ్ల, అబ్దుల్లాపూర్, భువనగిరి, యాదాద్రి, జనగాం, సిద్దిపేట, గజ్వేల్, భూములు, ప్లాట్స్ ఉన్నాయని చెప్పింది. 99లక్షల నగదు, నాలుగు కార్లు, గోల్డ్ , సిల్వర్, వాచ్‌లు, ఫోన్స్, గృహోపకరణాలున్నాయని తెలిపింది. రొలెక్స్, రాడో, ఫాసిల్, టిసాట్ బ్రాండెడ్ కంపెనీలకు చెందిన 120 రిస్ట్ వాచీలు స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ 32 లక్షలు ఉంటుందని చెప్పింది. ఆపిల్ ఫోన్స్ తోపాటు ట్యాబ్స్ 31 స్వాధీనం చేసుకున్నామని తెలిపింది.

# గ్రామీణ క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## ఎంపీ సోయం బాపురావు



**నెరడిగొండ జనవరి 27 (జనంసాక్షి):**
గ్రామీణ యువతి యువకులు విద్యతోపాటు క్రీడారంగంలో ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలని ఆదిలాబాద్ జిల్లా ఎంపీ సోయం బాపురావు అన్నారు. శనివారం రోజున మండలంలోని వాగ్దరి గ్రామంలో యువ మిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ సోయం బాపూరావు హాజరై ప్రారంభించారు. ముందుగా వాగ్గరి గ్రామంలో ఉన్న కొమరం భీం విగ్రహానికి పూజ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఎన్నో క్రీడా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. గ్రామంలో ఉన్న క్రీడాకారులు చదువు తోపాటు క్రీడ రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. వాగ్దారి గ్రామ అభివృద్ధి కోసం రోడ్డు లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తామనిక హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుమ్ముల గంగాదేవి నాయకులు మురళి దక్షిణ రైల్వే బోర్డ్ సభ్యులు జివి రమణ రాళ్ల బండి మహేంద్ర భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి యువ మిత్ర యూత్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ సోయం ఉప సర్పంచ్ సోయం మోహన్ మండల బిజెపి అధ్యక్షుడు హీరాసింగ్ మండల్ కిషన్ మూర్ఛ వెంకటేష్ యువ క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి,జనవరి 27 (జనంసాక్షి):**
బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మామిడాల రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ ఒక వరం లాంటిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేస్తుందని తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేశామని రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలను అమలు చేయబోతున్నామన్నారు. సర్పంచులు గ్రామాని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఎంతో ఇబ్బంది పడుతున్నారని,పెండింగ్ బిల్లులను త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని రాగన్న గూడెం గ్రామంలో ఐమాక్స్ లైట్లు,క్రీడా ప్రాంగణం, స్మశాన వాటికలను ప్రారంభించారు. ఎస్ ఆర్ ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దాత సహాయంతో 3లక్షలరూపాయలతో నిర్మించిన శివుని విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,జడ్పిటిసి రంగు కుమార్,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,సర్పంచ్లు గారే నర్సయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి,కుంచార్ పారినాథ్, సూదుల దేవేందర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ కార్యాలయలు ప్రారంభించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి..



**పెద్దవంగర జనవరి 27(జనంసాక్షి):**
నూతన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభోత్సవ శనివారం మండల కేంద్రంలో అవుతాపురం, రాజమన్సింగ్ తండా, కాన్వాయ్ గూడెం గ్రామాలలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొని, గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,మాట్లాడుతూ. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మన అందరి మీద ఉందని, రాష్ట్రాన్ని నడిపించడంలో సచివాలయం ఎంత కీలకపాత్ర పోషిస్తుందో, గ్రామాన్ని నడిపించడంలో కూడా గ్రామపంచాయతీ అంత కీలక పాత్ర పోషిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు గ్యారెంటీ అమలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని గ్యారెంటీలను కూడా అమలు చేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి,గ్రామ సర్పంచులు మంజుల, పటేల్ నాయక్,ఎంపీటీసీ సభ్యులు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకుడు



**మంగపేట జనవరి 27 (జనంసాక్షి):**
మండలంలోని అక్కినపల్లి మల్లారం గ్రామానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు గ్రామ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని శనివారం ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పంచా యతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కని గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామానికి కావలసిన సిసి రోడ్ , సైడ్ డ్రైనేజ్ నిర్మాణా లకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన మంత్రి సీతక్క తప్పకుండా గ్రామ అభివృద్ధి కి నిధులు మంజూరు చేస్తానని ఏ సమస్య ఉన్న తనకు తెలియజేయాలి అని పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ ఉపాధ్యక్షులు ధూళిపాల బాలకృష్ణ గ్రామ ఎస్సీ సెల్ కార్యదర్శి చెట్టుపల్లి చౌదరి, రవి, రాజు,దూలగొండ నారాయణ,ఇనుముల నర్సింగరావు, దాసరి ఈశ్వర్, ఎస్టీ సెల్ నాయకులు సేగ్గెం వెంకటేశ్వర్లు గ్రామ యూత్ నాయకులు చెట్టుపల్లి నర్సింగరావు, బిలపాటి ప్రేమ కుమార్, ఇనుముల ప్రశాంత్ పాల్గొన్నారు.

# మేడారం జాతర పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు ప్రతినిధి, జనవరి 27 (జనంసాక్షి):** మేడారం జాతర పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ హరిత హెూటల్, దేవాలయ పరిసరాలు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్,ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఊరట్టం రోడ్డు అభివృద్ధి పనులు,కన్నేపల్లిసారలమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖల ద్వారా ప్రతిపాదిత పనులన్నీ ఈ నెలాఖరుకు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాత్కాలిక పనులు, అప్పటికప్పుడు చేయాల్సినవి ప్రణాళికాబద్ధంగా పూర్తికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వుండి,పనుల పర్యవేక్షణ చేస్తున్నట్లు, ప్రతిరోజు పనుల పురోగతిని సమీక్షిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. పనులు నాణ్యత తో,నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా జిల్లా స్థాయి అధికారులతో జోనల్ వైజ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు, ఈ బృందాలు ప్రతిరోజు క్షేత్ర సందర్శన చేసి, పనుల నాణ్యత, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకొంటాయని, పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదిక సమర్పిస్తాయని కలెక్టర్ అన్నారు. కన్నేపల్లిసారలమ్మ దేవాలయం వద్ద టాయిలెట్స్ మరమ్మతులు చేయించాలని, సెంటర్ లో ఉన్న వీధి దీపాల మరమత్తులు చేపట్టి వెంటనే అందుబాటు లోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని సదుపాయాలకల్పనకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ రాజేందర్, ఈఈ పిఆర్ అజయ్ కుమార్, డిపిఓ వెంకయ్య, తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జాతర పనులలో నాణ్యత పాటించడం లేదని

# వచ్చిన వార్తలలో వాస్తవం లేదు..

## పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్



**ములుగు ప్రతినిధి, జనవరి 27 (జనం సాక్షి):**
మేడారం జాతర సందర్భంగా జరుగుతున్న పనులను అధికారులు నాణ్యత పాటించడం లేదంటూ అంటూ వచ్చిన వార్త ఎలాంటి వాస్తవ లేదని పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్ వివరణ ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమీక్ష సమావేశాల ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఉన్నత అధికారుల పర్యవేక్షణలో మేడారం జాతర పనులను నాణ్యత పాటించాలని చేసిన హెచ్చరిక నేపథ్యంలో సంబంధిత క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ తరచుగా పర్యవేక్షిస్తూ వారు చేసిన పలు సూచనలను పాటిస్తూ, క్వాలిటీ కంట్రోల్ డిఈ,ఏఈ,టెక్నీషియన్స్ టెస్టింగ్ పరికరాలతో ప్రతి స్టేజిలో నాణ్యతకు సంబంధించిన టెస్టులు చేస్తున్నామని మా శాఖకు సంబంధించిన పనులలో నాణ్యత పాటించడం లేదు అన్న విషయం పూర్తిగా అవాస్తవమని అన్నారు. స్థూపం నుండి ఊరట్టం వరకు గల రోడ్డు నత్తనడక నడుస్తుంది అన్న విషయంలో కూడా వాస్తవం లేదని కన్నెపల్లి గ్రామంలో వడ్ల లోడ్ లారీలు బయటకు వెళ్లే మార్గం లేక రెండు రోజులు పని ఆపవలసిన ఊరటం కాల్వపల్లి తాత్కాలిక రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదని మోరం పోయవలసిన పనులు జరుగుతున్నాయని అన్నారు.

### ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత

# శక్తివంతమైనది

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేయించుకోవాలి..**

**ఎన్నికల సంఘం విధి విధానాలపై అందరికీ అవగాహన ఉండాలి..**



**ములుగు ప్రతినిధి, జనవరి 27 (జనంసాక్షి):**
ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐటిడిఎ పిఓ అంకిత్,అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ లతో కలిసి పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల కమిషన్ విధి విధానాలు గురించి అందరికీ అవగాహన ఉండాలని అన్నారు. జరిగిన ఎన్నికలలో బిఎల్ఓ ల పనితీరు అభినందనీయమని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికలలో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని రాబోయే ఎన్నికల పండగకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని,ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియో గించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ములుగు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని,ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజ, డిఎస్పి రవీందర్,తహశీల్దార్లు, డిటిలు,బిఎల్ఓ లు,తదితరులు పాల్గొన్నారు.

# జనంనాడి పసిగట్టడంలో జనంసాక్షి

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య



**కొత్తగూడ జనవరి 27 జనంసాక్షి:**
మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో జనంసాక్షి నూతన 2024 క్యాలెండర్ను ఆవిష్కరించిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కోడలు కుంజ కూసుమంజలి సూర్య అనంతరం మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న మార్పును ముందుగానే పసిగట్టి ప్రజల గుండె చప్పుడు ఏమనుకుంటుందో ముందుగానే సర్వే రూపకంగా తెలంగాణ ప్రజలు కోరుకున్న విషయాన్ని తెలపడంలో జనంసాక్షి సాటి ఎవరూ లేరని అన్నారు. సంస్థ ఎంతో ధైర్య సాహసాలతో అధికారంలోకి ఎవరు వస్తారు సాసోపేతంగా తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంస్థ యాజమాన్యానికి అదే విధంగా సంస్థలో పనిచేస్తున్న విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ జడ్పిటిసి పుష్పలత,కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, గోవిందపురం సర్పంచ్ ఈర్ప రాజేశ్వర్ కొత్తగూడ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య,యూత్ అధ్యక్షులు విజయ్, కొత్తగూడ జనంసాక్షి రిపోర్టర్ పరుశురాములు,గంగారం రిపోర్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయడానికి చెల్లించే ఫీజు తేది పెంపు



**టేకులపల్లి, జనవరి 27 (జనంసాక్షి):** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 2024 కు హాజరయ్యే విద్యార్థులు రూ. 1000/- అపరాధ రుసుముతో ఫిబ్రవరి 5 తేదీ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చెల్లించవచ్చునని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు ఏసీజీఇ ఎస్.మాధవరావు 9989027943 సంప్రదించవచ్చునని తెలిపారు.

# గ్రంధాలయాల అభివృద్ధికి వార్షిక బడ్జెట్ ఆమోదం



**నిర్మల్ బ్యూరో, జనవరి27,జనంసాక్షి:**
జిల్లాలో గ్రంథాలయాలను సందర్శించే పాఠకుల సౌకర్యార్థం బడ్జెట్ అంచనాలను తయారు చేసినట్లు జిల్లా గ్రంథాలయాల ఇంచార్జి సెక్రెటరీ లక్ష్మి స్వరాజ్యం వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్ అధ్యక్షతన తన ఛాంబర్ లో జిల్లా గ్రంథాలయాల బడ్జెట్ అంచనాల పై కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా గ్రంథాలయాల బడ్జెట్ అంచనాల ను గ్రంథాలయాల సెక్రెటరీ చదివి వినిపించారు. 2024-25 సంత్సరానికి సంబందించిన వ్యయములతో కూడిన బడ్జెట్ పరిశీలన, ఆమోద నిమిత్తం కమిటీ సమావేశమై కంప్యూటర్, లైబ్రరీ బుక్స్, జిల్లాలో గ్రంథాలయాల మేంటనెన్స్ సెమినార్లు తదితర అంచనాలతో కూడిన 1 కోటి 28 లక్షల 45 వేల 700 రూపాయాల బడ్జెట్ ను కమిటి ఆమోదం తెలిపింది. ఈ కమిటీలో రమేష్, తిరుమల, విద్యా శాఖ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# 250 పడక ఆసుపత్రి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

## మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..



**నర్సంపేట (జనవరి 27) జనంసాక్షి :** పట్టణంలోని 250 పడక ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. శనివారం అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ ఇంజనీరింగ్ వైద్య అధికారులతో కలిసి దామెర చెరువు ప్రాంతంలో నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రిని సందర్శించడంతోపాటు వైద్య కళాశాల నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేయడం జరిగింది. ఆయన అన్నారు ఈ అకాడమీ ఇక్కడ ఇయర్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మూడు నెలలు వైద్యశాల అందుబాటులోకి వచ్చే విధంగా పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వైద్య విద్య కళాశాలకు స్థలం కేటాయించడంతోపాటు రైతులకు దారి,ఆసుపత్రి దారిలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని రెవిన్యూ అధికారులకు సూచించారు ఆస్పత్రి నాణ్యత ప్రమాణాలు వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్, గోపాల్. మనో లాల్, ఇంజనీరింగ్ అధికారులు,ఎమ్మార్వో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**రఘునాథపాలెం,జనవరి27(జనంసాక్షి):**
ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో రూ.20 లక్షల అంచనావ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కార్పోరేటు స్థాయిలో వైద్య సేవంలందిస్తున్న జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అనుసందానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు నిర్మించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.గ్రామ సర్పంచ్ వాంకుడోతు విజయ, రఘునాథపాలెం తహశీల్దారు విల్సన్, ఎంపిడి.ఓ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్రీనివాస్, మెడికల్ అఫీసర్ బాలకృష్ణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ నిలోహణ, వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇ.ఇ తాణాజి, పంచాయితీరాజ్ డి.ఇ ఆదిత్యనాథ్, ఆర్అండ్‌బి ఏఇ. విశ్వనాథ్, అధికారులు, ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అభివృద్ధి ఆత్మ గౌరవం కోసమే అవిశ్వాస తీర్మానం పెట్టాం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
అభివృద్ధి, ఆత్మ గౌరవం కోసమే అవిశ్వాస తీర్మానం పెట్టమని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాసం తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కూడా వారిని వ్యతిరేకించడానికి కారణం కూడా అభివృద్ధి, ఆత్మగౌరమేనని అన్నారు. అవిశ్వాస తీర్మానం పై సంతకాలు పెట్టిన తాము 31మంది కౌన్సిలర్లు ఉన్నామని అభివృద్ధి కొరకు, అవినీతిపై పోరాడుతామన్నారు.17 రోజుల సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్ల శ్రమను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వృధా చేశారన్నారు. అవిశ్వాస తీర్మానంపై సంతకం పెట్టి తమ నుండి వెళ్లిపోయి చరిత్ర హీనులుగా మిగులుతారని అన్నారు.గత నాలుగేళ్లుగా కౌన్సిలర్లకు ఎలాంటి గౌరవం లేదని అన్నారు.ఎస్సీ కౌన్సిలర్లు ఉన్న పెరుమాళ్ళ అన్నపూర్ణకే చైర్ పర్సన్ పదవి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు.పైసాకు ప్రలోభాలకు లొంగకుండా అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకుందామని అనుకున్నామని తెలిపారు.మున్సిపాలిటీలో జరిగే ప్రతి అవినీతి పనికి తాము అడ్డుపడుతామన్నారు.అభివృద్ధి పనులు జరగడం లేదని, ఏలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే పనులు జరుగుతాయో, అలాంటి వ్యక్తితోనే తాము క్యాంపుకు వెళ్లామని తెలిపారు.ఒక వ్యక్తితో తమకు తీరని అన్యాయం జరిగిందన్నారు.నైతికంగా తమదే గెలుపని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు తాము లొంగలేదని స్పష్టం చేశారు.

## కోదాడ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లపై నెగ్గిన అవిశ్వాసం

**కోదాడ, రూరల్ జనవరి 27(జనంసాక్షి)**
కోదాడ పురపాలక సంఘ చైర్పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ వైస్ చైర్ పర్సన్ పద్మ మధుసూదన్లపై శనివారం పాలకవర్గ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. ఎన్నికల అధికారి కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సమావేశ మందిరంలో అవిశ్వాస తీర్మానానికి సభ్యుల నుండి ఓటింగ్ నిర్వహించారు మొత్తం పాలకవర్గ సభ్యులు 35 మంది కాగా ఒకరి మృతి చెందగా కౌన్సిల్లో 34 మంది సభ్యులు ఉన్నారు వీరి లో అవిశ్వాస తీర్మాన సమావేశానికి టిఆర్ఎస్ కౌన్సిలర్ కల్లూరు పద్మజ గైర్హాజరయ్యారు. సమావేశ మందిరంలో ఉన్న 33 మంది కౌన్సిలర్లలో 29 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. వ్యతిరేకంగా ముగ్గురు కౌన్సిలర్లు ఓటు వేయగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ మేదరలలిత ఓటు వేయకుండా తటస్థంగా ఉన్నారు. దీంతో మెజారిటీ కౌన్సిలర్ల ఆమోదం మేరకు చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ లపై అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో సూర్యనారాయణ వెల్లడించారు. కాగా చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లను పీఠాలను కాంగ్రెస్ పార్టీ హస్త గతమయ్యాయి. చైర్ పర్సన్ గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావు లు ఎన్నిక అయ్యే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టుల నాణ్యతకన్నా కమీషన్లపైనే దృష్టి

- ఒకేరోజు రూ.134.5 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లాలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్
- పలు రోడ్లు, బ్రిడ్జిలకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించిన మంత్రి



**నల్గొండ, జనవరి 27(జనంసాక్షి):**
కేసిఆర్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు నిర్మాణం కాకముందే కూలిపోతున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నాణ్యతకన్నా కమీషన్లపైనే దృష్టిపెట్టిందని అందువల్లే ఒక్క ప్రాజెక్టు కూడా నాణ్యంగా లేదని.. ప్రజాధనాన్ని వృధా చేసిన ఆ పార్టీ నాయకులు ఇవ్వాల మాకు నీతులు చెప్పడం ఏమిటని ఆయన మండిపడ్డారు.సాగర్ లో నీరు లేకపోవడం,శ్రీశైలం సోరంగ మార్గం ద్వారానే నీటి కోసం రాజశేఖర్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1500 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టినట్లు,పనులు అసంపూర్తిగా ఉన్నయాని,మూడు సంవత్సరం ల్లో సొరంగ మార్గం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని తెలిపారు.
ఏ.యం.అర్.పి.ద్వారా త్రాగు నీరు రెండు రోజులు అవుతుందని, మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు 510 కోట్ల రూ.లతో,310 కోట్ల రూ.లతో డిస్ట్రిబ్యూటరీ ల పనులు నెలలోపు టెండర్ పిలిచి పనులు మొదలు పెట్టనున్నట్లు తెలిపారు.
ముషంపల్లిలో రూ. 99.80 కోట్ల నిధులతో నల్గొండ, ముషంపల్లి, ధర్మాపురం,కన్నేకల్, తిప్పర్తి రోడ్డు వెడల్పు,పటిష్ట పరచు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.. ముషంపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలో ఇప్పటికీ కనీసం స్వచ్ఛమైన తాగునీరు అందించని ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుమీద వేలకోట్లు దోపిడి చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముషంపల్లి పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రికి పాఠశాలలో పిల్లలకు, టీచర్లకు త్రాగునీటి గురించి స్థానికులు విన్నవించగా.. తక్షణమే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కిన్లీ కంపెనీ వారితో సమన్వయం చేసుకొని హైకెపాసిటీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అదే విధంగా రెండు అదనపు క్లాస్ రూం లు,5 లక్షల రూ లతో అంగన్ వాడి భవనం నిర్మాణం మంజూరు కు మంత్రి ప్రకటించారు.వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.గ్రామం లో మిగిలిన సి.సి.రోడ్లకు 20 లక్షలు మంజూరు చేశారు. సైడ్ డ్రైన్ తో పాటు ఎస్.సి.కాలనీ,బి.సి.కాలనీ లో సి.సి.రోడ్లు సి.సి.రోడ్లు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.నల్గొండ పట్టణంలో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన మంత్రి.. అనంతరం మాట్లాడుతూ.. లిఇది ఒక భవనం కాదని ఎందరో నిరుద్యోగ యువతీ యువకుల జీవితాల్లో, కుటుంబాల్లో వెలుగులు నింపే దీపమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందరు నాయకుల్లాగా.. తాను ప్రారంభోత్సవాలు చేసి చేతులు దులుపుకునే రకం కాదని.. ప్రారంభించిన ప్రతీ పనిని పూర్తి చేసేవరకు పర్యవేక్షిస్తానని.. నిర్మాణం పూర్తయిన తర్వాత స్కిల్ సెంటర్లో నా నల్గొండ బిడ్డలకు కోర్సు ముగిసిన రెండు నుంచి మూడు నెలల్లో ఉపాధి దొరికేలా సిబ్బందితో పనిచేయిస్తానని మంత్రి తెలిపారు.ఇది తన కలల ప్రాజెక్టు అని.. నన్ను గుండెల్లో పెట్టుకున్న నల్గొండ యువత రుణం తీర్చుకోవడానికి నాకు దొరికిన అవకాశమని మంత్రి అన్నారు. యువత కూడా చెడు వ్యసనాలకు, దురలువాట్లకు లోనుకాకుండా స్కిల్ సెంటర్ లో చేరి మీ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని నేను కోరుకుంటున్నా. ఉద్యోగాలు రాలేదని డిప్రెషన్ లోకి వెళ్లకుండా స్కిల్ సెంటర్లో చేరి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన యువతకు సూచించారు.నల్గొండ బిడ్డలకు ఏ కష్టం వచ్చినా.. తాను అండగా ఉంటా.. కొద్ది రోజులు ఎక్కువ మంది నన్ను కలవడానికి రావడం వల్ల అందరిని కలవలేకపోతున్నా... అయ్యో మంత్రిని కలుద్దమనుకుంటే కలవలేకపోయామని నారాజు కావద్దు మీ అందరి గుండె చప్పుడు నాకు తెలుసు.. మీ ఇంట్లో మనిషిగా మీ అందరి సమస్యలను తీర్చుతానని మాటిస్తున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటా.. చెప్పిన ప్రతీ పనిని పూర్తి చేస్తానని ప్రకటించారు.
అంతకు ముందు.. నల్గొండ పట్టణం పానగల్ లో ఒక కోటి 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బాలసదనం, 50 లక్షల వ్యయం తో నిర్మించనున్న వయో వృద్ధుల వసతి గృహం కు, నల్గొండ జిల్లా, కన గల్ మండలం దర్వేశి పురం గ్రామం లో 12 కోట్ల 40 లక్షల అంచనా తో నిర్మించనున్న మహబూబ్ నగర్- నల్గొండ రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి పునర్ నిర్మాణ పనులకి శంకుస్థాపనలు చేశారు.జిల్లా కేంద్రం లో ఐ టీ. ఐ కళాశాల ఆవరణ లో 20 కోట్ల రూ లతో బ్యాక్ ఆధ్వర్యం లో నిర్మించనున్న నైపుణ్య అభివృద్ధి కేంద్ర భవనం పనులకు మంత్రి శంకు స్థాపన చేశారు.మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగ యువత కు, ఐ టి. ఐ.,పాలిటెక్నిక్,డిగ్రీ చదువుకున్న యువతీ,యువకులకు 3 నెలలకు ఒక బ్యాచ్ చొప్పున ప్లంబర్,ఎలక్ట్రీషియన్,కంప్యూటర్ బేసిక్స్,ఇంకా వివిధ కోర్సుల్లో శిక్షణ నిర్వహించి వారికి స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.వారం పది రోజుల్లో టెండర్ పిలిచి నెల రోజుల్లో పనులు మొదలు పెట్టి ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ఇంకా అవసరమైతే పది కోట్ల రూ లతో అన్ని సౌకర్యాలు కల్పించి ఈ కేంద్రాన్ని రాష్ట్రం లోనే మోడల్ గా రూపదించ నున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.యువత ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని తమ స్వ శక్తి తో నిరాశ చెందకుండా కష్టపడి ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, న్యాక్ డైరెక్టర్ జనరల్ బిక్షపతి,డైరెక్టర్ రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సుడిగాలి పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు..
- కొత్త పుంతలు తొక్కనున్న మధిర అభివృద్ధి..



**మధిర ఆర్.సి, జనవరి 27 (జనంసాక్షి)**
పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు మధిర వచ్చిన మల్లు భట్టి విక్రమార్కకు ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల్లో జొన్నలగడ్డ గ్రామంలో ఘన స్వాగతం లభించింది. వందలాదిగా కార్యకర్తలు డిప్యూటీ సీఎం బట్టి కి ఎదురేగి ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులు బట్టి విక్రమార్కకు పుష్పగుచ్చా లిచ్చి శాలు వాలు కప్పి సన్మానించారు. ఇక్కడ నుండి నేరుగా బయ్యారం బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యంలో మడుపల్లి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు సాదు సమాధానం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలువురు గ్రామస్తుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం బయ్యారం గ్రామంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ఘన స్వాగతం లభించింది. సర్పంచ్ గొర్రె ముచ్చు ప్రకాశమ్మ, ఎంపీటీసీ జయరాజు పలువురు కాంగ్రెస్ నాయకులు బట్టికి ఘన స్వాగతం పలికారు. ఇక్కడ 20 లక్షల రూపాయలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రవాణా లేని బయ్యారం గ్రామానికి 2009లో రహదారిని ఏర్పాటు చేశానని, మదర్ నుండి బయ్యారం మీదగా ఖమ్మం వరకు రహదారి నిర్మాణం జరిగిందని, మడుపల్లి చెరువు కట్ట ను టూరిజంగా అభివృద్ధి చేస్తానని, మహిళలకు ఫ్రీ బస్సు కోసం బయ్యారంకి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానన్నారు. అనంతరం చిలుకూరు గ్రామానికి వెళ్ళిన బట్టి విక్రమార్కకు చిలుకూరు సర్పంచ్ నిడమానూరు సంధ్య ప్రముఖ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా స్వాగతం పలికారు. వీధుల్లో మహిళలు పూలతో స్వాగతం పలికారు. ఇక్కడ గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మరియు దివంగతులు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పాములు సంగయ్య విగ్రహాలకు మల్లు భట్టి విక్రమార్క పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే చిలుకూరు గ్రామం అభివృద్ధి జరిగిందన్నారు. చిలుకూరు గ్రామంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరిస్తామని, గ్రామంలో ఆధునిక లైబ్రరీని నిర్మిస్తామని పలు డొంక రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నిదానపురం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి ప్రారంభోత్సవం చేశారు. నిదానపురంలో సర్పంచ్ బాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాటూర్ లో హెల్త్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుందని అందుకే తమ హామీల్లో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచినట్లు ఆయన తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో మధిర మండల కాంగ్రెస్ ప్రముఖులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం వికటించి నలుగురు విద్యార్థులకు అస్వస్థత..

**కోదాడ, జనంసాక్షి:**
మధ్యాహ్న భోజనం వికటించి నలుగురు విద్యార్థులు అస్వస్థత గురయ్యారు.శనివారం అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది.ప్రధానోపాధ్యాయులు పర్య వేక్షణ లేకుండా పాఠశాలకు రాకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండడంతో ఈ దారుణం జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని పాఠశాలకు రాకుండా హాజరు రిజిస్టర్లో సంతకాలు పెట్టుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో ఈ దారుణం జరుగుతుందని తల్లిదండ్రులు వాపోయారు .

**పాఠశాలను పరిశీలించాం..**
**కోదాడ విద్యాధికారి సలీం షరీఫ్..**
విషయం తెలిసిన వెంటనే పూర్తిస్థాయిలో విచారణ నిమిత్తం ఆర్డీవో సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఎమ్మార్వో రవికుమార్ తో కలిసి అనంతగిరి మండల కేంద్రంలోని పాఠశాలకు వెళ్లాం. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నాం. పాఠశాలలోనీ విద్యార్థులకు ఎక్కువ శాతం వంకాయ కూరను వడ్డించకూడదు. కానీ విరుద్ధంగా వంకాయ కూర చేయడం అది విద్యార్థులకు గిట్టకపోవడంతో నలుగురు విద్యార్థులు స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారని ప్రస్తుతం వారి ఆరోగ్యం మీద కడగనే ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైతం మధ్యాహ్నం సమయంలో వారి సొంత బావమరిది గుండె నొప్పితో బాధపడుతూ ఉండగా వెళ్లాల్సి వచ్చిందని ఆయన వివరణ తెలిపారు.

## ఏకపక్ష నిర్ణయాలతో విభేదాలు సృష్టిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జర్నలిస్టులకు రాజ్యాంగం పరంగా వచ్చిన హక్కులను కాలరాస్తూ, నియంతలా వ్యవహరిస్తూ, ఏకపక్ష నిర్ణయాలతో వ్యవహరిస్తున్న జిల్లా సమాచార శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని పలువురు జర్నలిస్టులు అన్నారు.శనివారం సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాసాల విషయంలో మున్సిపల్ కార్యాలయంలోకి జర్నలిస్టులను అనుమతించే విషయంలో సమాచార శాఖ అధికారులు వివక్షతను ప్రదర్శించారని నిరసిస్తూ శనివారం రైతు బజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ బంటు కృష్ణ, పాల్వాయి జానయ్యలు మాట్లాడారు. చిన్న పత్రికలు పెద్ద పత్రికలు, చిన్న ఛానల్ పెద్ద ఛానల్ అంటూ విలేకరుల మధ్య తగాదాలు సృష్టిస్తున్నారని అన్నారు.ఎన్నికల కమీషన్ నిబంధనలు అంటూ జిల్లా ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించారని, విలేకరులను అనుమతించే విషయంలో ఎలక్షన్ కమిషన్ రూల్స్, జీవోలు ఉంటే వెంటనే బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. సమీకరించు, బోధించు, పోరాడు అని పిలుపునిచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల ప్రకారం ప్రతి మనిషి తోటి మనిషితో సమానత్వం కలిగి ఉండాలని రాజ్యాంగం చెబుతున్నప్పటికీ కొందరి అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు వివక్షతకు గురి కావడం బాధాకరమన్నారు. సమాజంలోని అందరి హక్కులు, బాధ్యతల కోసం కొట్లాడే జర్నలిస్టులు తమ హక్కులు, బాధ్యతల కోసం కూడా ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేయాల్సి రావడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు అందించి అనంతరం జరిగే ధర్నాకు యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. తదుపరి రాష్ట్రవ్యాప్త కార్యాచరణను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో విలేకరులు కొండ్లే కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, పుట్ట రాంబాబు,తండు నాగేందర్, రాచకొండ రామచంద్ర రాజు, ఎస్ కె చాంద్ పాషా, సతీష్, దుర్గం బాలు, ప్రభు, కొరివి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెటూరు నుండి ఢిల్లీ వరకు

**నేరేడుచర్ల( జనంసాక్షి) :**
ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి డప్పు కళాకారిణి చెందిన నన్నెపంగ రమణ పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,, మామిడి హరికృష్ణ శకటం ఇంచార్జి విశ్వకర్మ సహకారంతో అందె మ్యూజిక్ అకాడమీ అందె భాస్కర్ సౌజన్యంతో శుక్రవారం ఏర్పాటు చేసిన చాకలి అయిలమ్మ, రాంజీ గోండు, కొమురం భీమ్, లా శటకం వెంట కళాబృందంతో కలిసి డప్పు కొట్టె అవకాశం వచ్చిందని ఆమె అన్నారు.రమణ తమ భర్త సంసోను సహకారం తో డప్పు శిక్షణ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ దగ్గర డప్పు శిక్షణ తీసుకోని డప్పు కళా రంగంలో రానిస్తుంది.ఘనతంత్ర వేడుకలో పాల్గొనడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు రమణకీ అభినందనలు తెలిపారు.



# కొత్త పథకాల ఏరువాక..?



కేంద్ర ప్రభుత్వం త్వరలోనే తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఈ బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా రైతులకు ఇందులో ఎలాంటి వరాలు కురిపిస్తారోనన్న చర్చ సాగుతోంది. రైతులకు ఏటా కనీస ఆదాయ కల్పనకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని 2019నాటి తాత్కాలిక బడ్జెట్లోనే ప్రకటించారు. అయినా, ఆ పథకాన్ని రెండు నెలల ముందుగానే- 2018 డిసెంబరు నుంచి అమలులోకి తెచ్చారు. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందే పెద్ద సంఖ్యలో రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులు అందించారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందూ రైతుల కోసం అలాంటి విశేష పథకం ఏదైనా రాబోయే బడ్జెట్లో ప్రవేశపెడతారా అన్నది కీలక ప్రశ్న. కొత్త బడ్జెట్లో వ్యవసాయ రంగం కోసం చేయదగిన ప్రతిపాదనలను అంచనా వేయడం సందర్భోచితంగా ఉంటుంది. రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించడం చాలా ముఖ్యం. సాగు నీటి సౌకర్యం, వ్యవసాయ సామగ్రి కొనుగోలు వంటి దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం రాయితీపై అన్నదాతలకు నేరుగా రుణాలివ్వాలి. తాత్కాలిక అవసరాలపై కాకుండా దీర్ఘకాల ప్రయోజనాలపై కేంద్రం దృష్టి సారించాలి. వ్యవసాయ ప్రగతికి, బఫర్ నిల్వల సృష్టికి పంట బీమా సదుపాయం ఎంతగానో తోడ్పడుతుంది. రాబోయే బడ్జెట్లో ఈ సౌకర్యాన్ని బాగా విస్తరించాలి. ముఖ్యంగా, వినూత్న సాగు విధానాలకు బడ్జెట్ అండనివ్వాలి. నీటి కొరత అధికంగా ఉండే భారత్‌లో బిందు సేద్యానికి పెద్దయెత్తున ప్రోత్సాహకాలు, పన్ను రాయితీలు, సులభ రుణాలను కల్పించాల్సిన అవసరం ఉంది. సేద్య భూమి కొరతను అధిగమించడానికి ఎత్తిపోతల పథకాలు, నిటారు సేద్యం (వర్టికల్ ఫార్మింగ్) కీలకమవుతాయి. 2024 బడ్జెట్లో ఈ తరహా సాగు విధానాలకు ప్రోత్సాహకాలను ప్రకటించాలి.

## పప్పుగింజల కొరత

రసాయన ఎరువుల విచ్చలవిడి వాడకంతో నేల నిస్సారమవుతోంది. దీన్ని నివారించేలా భూసార పరీక్షకు సంచార ప్రయోగశాలల కోసం నిధులు కేటాయించాలి. భారతీయ వ్యవసాయం తక్కువ ధరకు లభించే యూరియాపైనే అధికంగా ఆధారపడుతోంది. ఇది భూసారాన్ని దెబ్బతీస్తోంది. దీన్ని నివారించడానికి పొటాషియం, ఫాస్పేట్ ఎరువుల వినియోగాన్ని అవసరం మేరకు పెంచాలి. వ్యవసాయ ఉత్పత్తుల రవాణాలో వృథాను తొలగించడానికి, శీతల నిల్వ కేంద్రాలు, వ్యవసాయ గిడ్డంగుల ఏర్పాటుకు ప్రాధాన్యమివ్వాలి. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ వసతులను విస్తరించాలి. వ్యవసాయ మౌలిక వసతుల నిర్మాణానికి పన్ను రాయితీలను బడ్జెట్లో పొందుపరచాలి. వ్యవసాయోత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధిస్తే దిగుమతులపై ఆధారపడాల్సిన దుస్థితి తప్పుతుంది. భారత్ ఇప్పటికీ పప్పు గింజలు, వంట నూనెలు, కూరగాయల కోసం దిగుమతులపై ఆధారపడాల్సి రావడం ఏమాత్రం సమర్థనీయం కాదు. 2024-25 మార్కెటింగ్ సంవత్సరంలో పప్పు గింజల కొరతను తీర్చడానికి భారత్ 10 లక్షల టన్నుల కందిపప్పును దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. దేశీయంగా పప్పుగింజల పంట విస్తీర్ణం తగ్గడమే ఈ కొరతకు కారణం. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌లలో వర్షపాతంలో వచ్చిన మార్పులతో అక్కడ కంది ఉత్పత్తి పడిపోయింది. 2022-23లో దేశంలో 34 లక్షల టన్నుల కందిపప్పు మాత్రమే ఉత్పత్తి అయింది. అంతకుముందు సంవత్సరంలో అది 42 లక్షల టన్నులు. 19శాతం తరుగుదల ఏర్పడింది. ఈ కొరతను భర్తీ చేయడానికి ఆఫ్రికా దేశాల నుంచి కందిపప్పును దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. 2018 నుంచే భారత్‌లో కంది ఉత్పత్తి తగ్గిపోతూ వస్తోంది. దేశీయంగా అన్ని రకాల పప్పుగింజల సాగు విస్తీర్ణం సన్నగిల్లుతోంది. 2023 సెప్టెంబరు నాటికి దేశంలో 122.57 లక్షల హెక్టార్లలోనే పప్పు గింజలు సాగయ్యాయి. అంతకు ముందు సంవత్సరం ఈ విస్తీర్ణం 128.49 లక్షల హెక్టార్లు. కందిపప్పు ధరలో తీవ్ర హెచ్చుతగ్గులు మిగతా పప్పుల రేట్లనూ ప్రభావితం చేస్తున్నాయి. ఇది ద్రవ్యోల్బణం పెరగడానికి కారణమవుతోంది. భారతీయుల ఆహారంలో పప్పులు కీలకపాత్ర పోషిస్తాయి. పప్పుగింజల కొరత వల్ల ప్రజల పోషకాహారంపై తీవ్ర ప్రభావం ప్రసరిస్తుంది. పప్పులతో పాటు వంట నూనెల కొరతా వేధిస్తోంది. భారత్‌లో నూనెగింజల ఉత్పత్తి, గిరాకీకి మధ్య అంతరం వల్ల ఏటా వెయ్యి కోట్ల డాలర్లను వెచ్చించి వంటనూనెలను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. దీన్ని నివారించి స్వదేశంలో వంటనూనెల ఉత్పత్తిని పెంచే చర్యలను కొత్త బడ్జెట్లో ప్రకటించాలి.

## అంకుర సంస్థల విస్తరణ

కేంద్రం గతంలో తెచ్చిన సాగు బిల్లులకు వ్యతిరేకంగా రైతులు సుదీర్ఘ ఉద్యమం చేశారు. దాంతో కేంద్రం వాటిని ఉపసంహరించుకుంది. అంతమాత్రాన వ్యవసాయ సంస్కరణలను మూలన పడేయకూడదు. దళారుల గుప్పిట్లోని మండీలలో మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ మార్కెట్లలో తమ ఉత్పత్తులను విక్రయించుకునే స్వేచ్ఛను రైతులకు కల్పించాలి. కొత్త బడ్జెట్ ఈ అంశంపై స్పష్టతనివ్వాలి. సాగు రంగంలో వ్యవస్థాపకులకు ప్రోత్సాహం, ఆధునిక సాంకేతికతల వినియోగం 2024 బడ్జెట్లోనైనా ప్రధానాంశాలు కావాలి. వ్యవసాయ రంగంలో అంకుర సంస్థల విస్తరణకు ఊతమివ్వాలి. పంటలకు అఖిల భారత స్థాయిలో పలుకుతున్న ధరలు, ప్రభుత్వ విధానాల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించే ఏర్పాట్లు ఉండటమూ మరో కీలకాంశం. ముఖ్యంగా వాతావరణ సమాచారాన్ని అన్నదాతలకు అందిస్తూ సరైన పంటలు సాగు చేసేలా తోడ్పడాలి.

## ఆర్‌అండ్‌డీ కీలకం

కొవిడ్ మహమ్మారి తరవాత సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయానికి ప్రాచుర్యం పెరిగింది. రాబోయే కేంద్ర బడ్జెట్లో ఈ తరహా సేద్యానికి ప్రోత్సాహకాలు ప్రకటించాల్సిన అవసరం ఉంది. పంటల వైవిధ్యీకరణనూ విస్తరించాలి. జొన్నల వంటి చిరుధాన్యాల సాగును పెద్దయెత్తున పెంచడానికి రాయితీలు కల్పించాల్సిన అవసరం ఉంది. రాబయే బడ్జెట్లో వ్యవసాయ రంగంలో పరిశోధన-అభివృద్ధి(ఆర్‌అండ్‌డీ)కి సమధిక నిధులను కేటాయించాలి. చైనా తన జీడీపీలో 0.80శాతాన్ని వ్యవసాయ ఆర్‌అండ్‌డీకి వెచ్చిస్తోంది. భారత్ కేవలం 0.35శాతాన్ని ఖర్చుపెడుతోంది. ఇతర ఆసియా దేశాలు సైతం భారత్ కన్నా ఎక్కువగా వ్యయం చేస్తున్నాయి. వ్యవసాయ ఆర్‌అండ్‌డీపై వెచ్చించే ప్రతి రూపాయికి పది రూపాయల ప్రతిఫలం చేకూరుతుంది.



# ఈసారీ పేపర్ లెస్..

## యాప్‌లో డాక్యుమెంట్స్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది ఆరోసారి. గతేడాది మాదిరిగా ఈసారీ పేపర్‌లెస్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టనున్నారు. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో తయారుచేసిన ట్యాబ్ ద్వారా మంత్రి బడ్జెట్‌ను చదివి వినిపించనున్నారు. పార్లమెంట్‌లో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని సమాచారం సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేందుకు యూనియన్ బడ్జెట్ (%ఖఅఅశీఅ దీబఐస్త్రవ్%) అనే వెబ్‌సైట్‌తో పాటు, యాప్‌ను కేంద్రం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బడ్జెట్ ప్రతులను ఎలా చూడొచ్చు? అందులో ఏయే వివరాలు ఉంటాయి? ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత యాప్‌లో బడ్జెట్ పీడీఎఫ్ ప్రతులు విడుదల చేస్తారు. వాటితో పాటు మంత్రి పూర్తి బడ్జెట్ ప్రసంగం, డిమాండ్ ఫర్ గ్రాంట్స్ (%ఱ+%), ఫైనాన్స్ బిల్లులు, కేటాయింపులు సహా మొత్తం బడ్జెట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను ఈ యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో బడ్జెట్ హైలైట్స్ పేరుతో సెక్షన్ ఉంటుంది. ఇందులో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని ముఖ్యాంశాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటారు. మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టడం పూర్తయిన తర్వాత ప్రసంగానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు సైతం ఇందులో అందుబాటులో ఉంటాయి. డిజిటల్ ఇండియా స్ఫూర్తితో ఆర్థిక వ్యవహారాల శాఖ సూచనలతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ బడ్జెట్ యాప్‌ను డిజైన్ చేసింది. ఆరోగ్యసేతు, ఈకోర్ట్ సర్వీసెస్, మై గవర్నమెంట్ వంటి యాప్‌లను ఎన్ఐసీ డిజైన్ చేసింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఓఎస్‌లకు అనుగుణంగా ఈ యాప్‌ను తీర్చిదిద్దింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్‌లలో అందుబాటులో ఉంది. ప్లేస్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంగ్లిష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసే ముందు అది ఎన్ఐసీ రూపొందించిన యాప్ అవునా? కాదా? అనేది తప్పనిసరిగా సరిచూసుకోవాలి. యూనియన్ బడ్జెట్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి సెర్చ్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ఉత్తమం.

# బడ్జెట్ నిర్మలమ్మ.. ఆరోసారి సమర్పించనున్న సీతారామన్



### మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డు సమం

**దిల్లీ జనం సాక్షి:**

కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న వరసగా ఆరో బడ్జెట్‌ను సమర్పించనున్నారు. తద్వారా మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డును ఆమె సమం చేయనున్నారు. దేశంలో తొలి పూర్తి స్థాయి మహిళా ఆర్థిక మంత్రిగా ఘనత సాధించిన ఆమె 2019 జులై నుంచి ఇప్పటివరకు ఐదు పూర్తి స్థాయి బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. వచ్చే వారంలో తాత్కాలిక లేదా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సమర్పిస్తే ఆరోది అవు తుంది. మొరార్జీ దేశాయ్ ఆర్థిక మంత్రిగా 1959- 1964 మధ్య ఐదు వార్షిక బడ్జెట్ లను, ఒక తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కాగా.. మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, పి.చిదంబరం, యశ్వంత్ సిన్హా కూడా ఇప్పటివరకు వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను సమర్పించారు. ఇప్పుడు వీళ్ల రికార్డును నిర్మలా సీతారామన్ అధిగమించనున్నారు. తాత్కాలిక బడ్జెట్ ఎందుకంటే..: సాధారణంగా సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టే బడ్జెట్‌ను తాత్కాలిక లేదా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌గా వ్యవహరిస్తారు. ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం కొలువు తీరాక పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు ప్రభుత్వం కొన్ని రకాల వ్యయాలను చేసేందుకు అనుమతి కోసం ఈ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సమర్పిస్తుంది. కాగా.. ఈ ఏడాది ఏప్రిల్- మేలో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నారు.

### 2014 నుంచి ఇలా..

2014లో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 2014-15 నుంచి 2018-19 వరకు వరుసగా ఐదు బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత జైట్లీ అనారోగ్య సమస్యల కారణంగా పీయూష్ గోయల్‌కు ఆర్థిక మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. గోయల్ 2019-20కు మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించారు. 2019లో నరేంద్ర మోదీ నేతృత్వంలో రెండో సారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రి అయ్యారు. ఇందిరా గాంధీ తర్వాత దేశంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రెండో మహిళ నిర్మలా సీతారామనే. ఇందిరా గాంధీ 1970-71 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను సమర్పించారు. అలాగే బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు బ్రీఫ్‌కేస్‌తో ఆర్థిక మంత్రి పార్లమెంట్‌కు హాజరయ్యే సంప్రదాయాన్ని కూడా నిర్మలా సీతారామన్ పక్కకుపెట్టారు.

# ఫ్లిప్‌కార్ట్ బోర్డుకు బిన్నీ బన్సల్ గుడ్‌బై..!



ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సల్ ఆ కంపెనీ నుంచి వైదొలిగారు. ఈ వారం ప్రారంభంలోనే ఆయన రాజీనామా విషయాన్ని బోర్డుకు తెలియజేసినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ-కామర్స్ విభాగంలో ఆయన తీసుకొచ్చిన కొత్త వెంచర్ విషయంలో తలెత్తిన విబేధాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బిన్నీ బన్సల్ జనవరి 2న పేరుతో కొత్త ఇ-కామర్స్ స్టార్టప్‌ను ఏర్పాటుచేశారు. వ్యాపారాలను లక్ష్యంగా చేసుకొని అభివృద్ధి చెందుతున్న ఇ- కామర్స్ బ్రాండ్‌లు ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఈ ప్లాట్‌ఫామ్ సాయం చేస్తుంది. దీన్ని తీసుకొచ్చిన తర్వాత నెలకొన్న విభేదాల వల్ల ఫ్లిప్‌కార్ట్ బోర్డుకు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. కంపెనీలో తన వాటాను కూడా వాల్‌మార్ట్‌కు విక్రయించినట్లు సమాచారం. 2007లో బిన్నీ బన్సల్, సచిన్ బన్సల్ కలిసి బెంగళూరులో ఈ కంపెనీని స్థాపించిన విషయం తెలిసిందే.

# ‘వీళ్లతో పెట్టుకోవద్దు..?

### ఇతర దేశాల ఆర్మీకి మహీంద్రా సూచన



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని దిల్లీలోని కర్తవ్యపథ్‌లో శుక్రవారం జరిగిన పరేడ్ ఆసాంతం ఆకట్టుకుంది. దీనిపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా స్పందిస్తూ మన అమేయ సైనిక శక్తిని కొనియాడారు. ఈ సందర్భంగా శత్రు దేశాలను ఉద్దేశిస్తూ సున్నితంగా ఓ హెచ్చరిక కూడా చేశారు. పరేడ్‌లో సైనిక కవాతు వీడియోను పోస్ట్ చేసిన ఆయన.. “ఇతర దేశాల సైన్యానికి నాదో వ్యక్తిగత సలహా. వీళ్లతో ఎప్పుడూ పెట్టుకోవద్దు” అని రాసుకొచ్చారు. మన సైన్యం శక్తి సామర్థ్యాలను ఉద్దేశిస్తూ ‘భారత్ దృఢంగా ఉంది’ అనే అర్థం వచ్చేలా ఎమోజీలు జత చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈసారి జరిగిన గణతంత్ర వేడుకల పరేడ్‌లో మన సైనిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పారు. దేశీయంగా తయారుచేసిన ఆయుధాలతో పాటు నాగ్ క్షిపణులు, టీ-90 భీష్మ యుద్ధ ట్యాంకులు, డ్రోన్ జామర్లు, నిఘా వ్యవస్థలు, వాహనాలపై అమర్చే మోటార్లు, పినాక మల్టిపుల్ రాకెట్ వ్యవస్థ, వెపన్ లొకేషన్ రాడార్ వ్యవస్థలు, బీఎంపీ-2 సాయుధ శకటాలను ప్రదర్శించారు. ఇక, తొలిసారిగా పూర్తిస్థాయిలో త్రివిధ దళాలకు చెందిన నారీమణులు చేసిన కవాతు, విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

# జాతీయం అంతర్జాతీయం



# రోడ్డుపైకి గవర్నర్..

**తిరువనంతపురం జనం సాక్షి:**

కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్ అనూహ్యంగా వ్యవహరించారు. తన కారు దిగి, రోడ్డుపక్కన ఒక షాపు ముందు బైఠాయించారు. తనపై నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేస్తూ ఇలా అభ్యంతరం వ్యక్తం చేశారు. కొల్లాం జిల్లాలో ఈ ఘటన జరిగింది. గవర్నర్ ఓ కార్యక్రమానికి వెళ్తుండగా, అధికార సీపీఎం అనుబంధ సంస్థ ఎస్ఎఫ్ఐకు చెందిన కార్యకర్తలు నిబంధనలకు విరుద్ధంగా నల్లజెండాలు ప్రదర్శించి నిరసన తెలపడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. ఆయన వెంటనే కారు దిగి, దగ్గర్లోని షాపు నుంచి కుర్చీ తీసుకొని రోడ్డుపక్కన వేసుకొని కూర్చున్నారు. ఈ సమయంలో పోలీసులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న దృశ్యాలు టీవీ ఛానెళ్లలో ప్రసారం అయ్యాయి. కేరళలో గవర్నర్, సీఎంల మధ్య చాలాకాలంగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం పంపించే బిల్లులను గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోక్యం వంటి అంశాలపై ఇద్దరి మధ్యా భేదాభిప్రాయాలు నెలకొన్నాయి. ఈక్రమంలోనే తాజా ఘటన చోటుచేసుకుంది.

### 75 సెకన్ల ప్రసంగం.. 4 నిమిషాల్లో సభ నుంచి వెళ్లిపోయిన కేరళ గవర్నర్

‘ఇక్కడ మీరు నిరసనకారులకు రక్షణ కల్పిస్తున్నారు. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తే.. ఇంక దానిని ఎవరు కాపాడతారు..?’ అని ఉన్నతాధికారులతో మాట్లాడారు. 13 మంది నిరసనకారుల్ని అరెస్టు చేశామని పోలీసులు చెప్పగా.. మిగతావారి సంగతేంటని ప్రశ్నించారు. ఈ సమయంలో అక్కడ భారీ సంఖ్యలో ప్రజలు గుమిగూడారు.

### గవర్నర్‌కు జడ్ ప్లస్ భద్రత..

ఈ పరిణామాల నేపథ్యంలో గవర్నర్ భద్రతను కేంద్ర హోంశాఖ పెంచింది. ఆయన భద్రతను పెంచుతూ జడ్ ప్లస్ కేటగిరీ కేటాయించినట్లు కేరళ రాజ్‌భవన్ వెల్లడించింది.

# ‘ఆమెకు రూ. 692 కోట్లు చెల్లించాల్సిందే’..

### ట్రంప్‌నకు భారీ జరిమానా

**న్యూయార్క్ జనం సాక్షి:**



అమెరికా అధ్యక్ష పీఠంపై రెండోసారి కూర్చోవాలని కలలు కంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టు కేసుల్లో వరుస ఎదురుదెబ్బలు తగులుతు న్నాయి. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో న్యూయార్క్‌లోని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు కీలక తీర్పు వెలువరి ంచింది. ఈ కేసులో ట్రంప్ ఆమెకు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.692 కోట్లకు పైమాటే) చెల్లించాలని ఆదేశించింది. కొన్నేళ్ల క్రితం తనపై లైంగిక వేధింపులకు పాల్పడిన ట్రంప్.. ఇప్పుడు తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కరోల్ ఇటీవల దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా ట్రంప్‌నకు భారీ జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. ఆమెకు నష్టపరిహారం కింద 18.3 మిలియన్ డాలర్లతో పాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా మరో 65 మిలియన్ డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసుపై ఫెడరల్ కోర్టులో శుక్రవారం విచారణ జరుగుతుండగా.. ట్రంప్ అనూహ్యంగా కోర్టు హాలు నుంచి బయటకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. కాగా.. ఈ వ్యవహారంలో ట్రంప్‌నకు ఇప్పటికే మరో కోర్టు జరిమానా విధించింది. జీన్ కరోల్‌ను ట్రంప్ లైంగికంగా వేధించారని గతేడాది మే నెలలో కోర్టు నిర్ధారించింది. అందుకుగాను ఆమెకు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. అయితే, కరోల్ తన రచనలను విక్రయించుకోవడం కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నారని ట్రంప్ విమర్శించడంతో పరువునష్టం కేసు దాఖలైంది. దీనిపైనే తాజాగా మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు విచారించి.. ఆమెకు అదనంగా మరో 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని తీర్పు వెలువరించింది.

# శ్రీరామా! దీవించు..

### బాల కళాకారుడి పాదాలు తాకిన హరియాణా సీఎం



**చండీగఢ్ జనం సాక్షి:**

హరియాణాలో జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. శ్రీరాముడి వేషం ధరించిన ఓ బాల కళాకారుడి పాదాలకు ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ నమస్కరించారు. కర్నాల్ నగర మైదానంలో శుక్రవారం జెండా వందనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కొందరు చిన్నారులు శ్రీరాముడు, సీత, లక్ష్మణుడి వేషాలు ప్రదర్శించారు. వేదికపై ఉన్న సీఎం నేరుగా వారి దగ్గరకు వెళ్లి.. శ్రీరాముడి పాత్రధారి పాదాలను తాకారు. అనంతరం ఆ వీడియోను ‘ఎక్స్’లో పోస్టు చేసిన ఖట్టర్ “ఆ బాల కళాకారుల ప్రదర్శనకు పరవశించి భావోద్వేగానికి గురయ్యాను. దాన్ని కట్టడి చేసుకోలేకపోయా” అని రాసుకొచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
28. 01. 2024



## కోదండరామును సన్మానించిన కామారెడ్డి టీజేఎస్ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనంసాక్షి):** నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రో:కోదండరాం ను కామారెడ్డి జనసమితి పార్టీ నాయకులు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా గవర్నర్ కోటలో ఎన్నికైన తెలంగాణ ఉద్యమ రథసారథి జనసమితి పార్టీ అధినేత ప్రో:కోదండరాం ను కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభాలలక్ష్మణ్ యాదవ్, నిజ్జన రమేష్ ఆధ్వర్యంలో నాయకులు కార్యదర్శి జడల రజినీకాంత్, జిల్లా నాయకులు పూల్ సింగ్, కోదండరామ్ నివాసం హైదరాబాదులో కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జీడీకే.2ఏ గనిలోకి దిగిన కార్మిక నాయకులు..

**రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలి..**

**గోదావరిఖని, జనవరి 27, (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే.2ఏ గనిలోకి గుర్తింపు కార్మిక సంఘ నాయకులు శనివారం దిగారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలన్నారు. గనిలో గాయపడ్డ సమ్మిరెడ్డికి మెరుగైన వైద్యం కోసం కామినేని హాస్పిటల్ నుంచి యశోద హాస్పిటల్‌కు యాజమాన్యంతో మాట్లాడి రెఫర్ చేయించామని గుర్తింపు సంఘం నాయకులు పేర్కొన్నారు. గని ప్రమాద స్థలాన్ని పరిశీలించి సరైన రక్షణ చర్యలు చేపట్టక పోవడంతోనే ప్రమాదం జరిగిందని గుర్తించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా యాజమాన్యం సరైన రక్షణ చేపట్టాలని వారన్నారు. అదేవిధంగా గాయపడ్డ సమ్మిరెడ్డిని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్‌తో పాటు గుర్తింపు సంఘం నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో చికిత్స తీసుకుంటున్న సమ్మిరెడ్డిని పరామర్శించారు.




# సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించండి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వినతి

**వేములవాడ జనవరి 27 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,బీసీ సంక్షేమ అండ్ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క,ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల,వేములవాడ నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సాగునీటి పై ప్రత్యేక దృష్టిప్రభుత్వం సాగునీటి పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. కథలాపూర్ ,మేడిపల్లి, భీమారం మండల ప్రజల తాగు, సాగునీటికి ఎంతో ఉపయోగపడే కలికోట సూరమ్మ చెరువు కుడి,ఎడమ కాలువల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపెల్లి గ్రామంలోని మర్రిపల్లి చెరువు, కోనరావుపేట మండలంలోని లచ్చంపేట చెరువులను రిజర్వాయర్ లుగా మార్చడానికి నిధులు విడుదల చేయాలని కోరారు. భీమారం మండలం గోవిందారం చెరువులోకి పోతారం రిజర్వాయర్ నుండి



పైప్ లైన్ ద్వారా నీటిని విడుదల చేయాలని,సిరిసిల్ల జిల్లా పరిధిలో ఎగువ మానేరు 9వ ప్యాకేజ్ పనులు వెంటనే ప్రారంభించాల్సిందిగా కోరారు. విద్యా పై ప్రత్యేక దృష్టిఅగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రణాళికప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి కొరకు, వేములవాడ పట్టణంలో జరిగే అభివృద్ధి పనులకు, వీటిడిఏ (వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ)పరిదిలో జరిగే అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన వీటీడీ ఏ (వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ) పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్‌కు కట్టుబడిఉన్నాం

**మున్నూరు కాపుల్లో చైతన్యం రావాలి: రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనంసాక్షి):కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని,మున్నూరు కాపుల్లో రాజకీయ చైతన్యం రావాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సచివాలయంలోని తన ఛాంబర్లో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మున్నూరు కాపు వివిధ సంఘాల నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ని ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘ నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల్లో మున్నూరు కాపు కులానికి న్యాయం చేయాలని తమ కులంలో ఎక్కువ శాతం కుటుంబాలు వ్యవసాయం పైనే జీవనం సాగిస్తున్నారని మంత్రికి తెలిపారు. ఇప్పుడిప్పుడే తమ కులంలో అక్షరాస్యత పెరుగుతుందని, మున్నూరు కాపు కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పాటు చేస్తే తమ సంఘాలకు కొంత అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకే కార్పొరేషన్ ఏర్పాటుపై మేనిఫెస్టోలో చేర్చారని తెలిపారు. మున్నూరు కాపు జనాభా రాష్ట్రంలో 50 లక్షలకు పైగా ఉందన్నారు. వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ బీసీ వర్గాలకు అన్నిటికి కలిపి బీసీ ఫెడరేషన్ ఉంటుందని 36 కులాలకు ఎంబీసీ కార్పొరేషన్ ఉందన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో



మున్నూరు కాపు కార్పొరేషన్ పై శాఖ పరంగా చేయాల్సినవి చేస్తామన్నారు .మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ పై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇప్పటికే పలుమార్లు తమ దృష్టికి తిసుకొచ్చారాన్నారు. గత ప్రభుత్వాలు మున్నూరు కాపు కార్పొరేషన్ని ఏర్పాటు చేయలేకపోయాయని తమ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 2014లో ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ ,వేములవాడలో మున్నూరు కాపు భవనాలకు రూ 10 లక్షల చొప్పున కేటాయించానని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బీసీ సంక్షేమంపై జరిగే సమావేశంలో మున్నూరు కాపు కార్పొరేషన్ పై సీఎం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య,వివిధ సంఘుల నేతలు పాల్గొన్నారు.



## సిబిఎస్ఇ నేషనల్ గణిత ఛాలెంజ్ పోటీలలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి) :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరి ఎడ్యుకేషన్ (సిబి ఎస్ఇ) బోర్డు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఆర్యభట్ట గణిత ఛాలెంజ్ పోటీలలో పారమిత హెరిటెజ్ పాఠశాలకు సంబంధించిన ముగ్గురు విద్యార్థులు 100 మంది అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో స్థానం సంపాదించారని పాఠశాల ప్రిన్సిపాల్ రితేష్ మెహతా తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సమస్యా పరిష్కారాలు, తార్కిక అంశాలు, మేధాశక్తిని, సమయపాలన, ఖశ్చితత్వం , తదితర అంశాలని విద్యార్థుల్లో పరిక్షించడాన్ని (సిబిఎస్ఇ) వారు గణిత చాలెంజ్ పరిక్షను ప్రతి సంవత్సరం లెవల్ -1, లెవల్ -2లుగా నిర్వహిస్తారు. ఈ పోటీ పరీక్షలో భారతదేశ వ్యాప్తంగా 5,50,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి రీజియన్లో 100 మంది విద్యార్థులను ఎంపిక చేయగా అందులో కరీంనగర్ జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు స్థానం సాదించగా అందులో ముగ్గురు పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు సిహెచ్ లక్ష్మి హాసని, జి.హర్షికాంత్, బి. విశాల్ రెడ్డిలు స్థానం సాదించినట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ రితేష్ మెహతా తెలిపారు. ఈ ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాఎఎ ఇ. ప్రసాదరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అనుకర్ రావు , రశ్మిత, ప్రసూన, వినోదరావు, వియుఎమ్ ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, గైడ్ టీచర్ ఇ. సంపత్ , సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ నేత మల్లికార్జున రాజేందర్

**మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ నేతలు.**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి):** శనివారం రోజు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణానికి చెందిన మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ తో పాటు పలువురు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో జిల్లా స్థాయి పదవులతో పాటు కార్పొరేటర్ గా అవకాశాలు ఇచ్చిన కాంగ్రెస్ గూటికి చేరడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన గడిచిన కొద్ది రోజుల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేయడం మరొక రెండు గ్యారెంటీలను అమలు చేయడానికి కార్యచరణ ప్రారంభించడం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేయడం పట్ల ఆకర్షితులై రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని భావించి శనివారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని తమను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి స్వాగతించిన జిల్లా నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని మల్లికార్జున రాజేందర్ పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ తో మాజీ ఎమ్మెల్సీ టి.సంతోష్ కుమార్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు మునిగంటి అనిల్, 55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడమల్ల శ్రీనివాస్ లు ఉండగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 14వ డివిజన్ బిఆర్ఎస్ నేత జంగ శరత్ చంద్ర, వాసర హాస్పిటల్ చైర్మన్ నాగాసముద్రం వాసరయ్య, నాగసముద్రం పురుషోత్తం, బిఆర్ఎస్ నేతలు యాగండ్ల అనిల్ కుమార్, సిద్ది లక్ష్మణ్, వెంకటేశం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు.

# ఓటింగ్ పెరగడానికి 'స్వీప్'

## జిల్లాలో జనవరి 27 నుండి ఎప్రిల్ 15 వరకు బూత్ స్థాయి సమావేశాలు:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లు అర్హులైన ఓటర్లందరు వారి ఓటుహక్కును వినియోగించుకుని రాష్ట్రంలో ఓటింగ్ శాతాన్ని పెంచడం కొరకు రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి స్వీప్ యాక్టివిటి క్యాలెండర్-2024 ను రూపొందించారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 26 నుండి 3 నెలల కొరకు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించుటకు జనవరి 27 నుండి ఎప్రిల్ 15 వరకు బూత్ స్థాయి సమావేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న వారితో పాటు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియెషన్/గేటెడ్ కమ్యూనిటిలు, యువకులు, మహిళలు, థర్డ్ జండర్ లు, పిడబ్ల్యుడి , సీనియర్ సిటిజన్ లు, మొదలైన వారితో స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించుటకు షెడ్యూల్ ను రూపొందించడంతో పాటు, కార్యక్రమాలను విజయంతం చేయడానికి ప్రత్యేక అధికారులను




కూడా కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. జనవరి 27 నుండి ఫిబ్రవరి 5 వరకు గ్రామసభలు, వివిధ శాఖల ద్వారా ఓటర్ అవేర్నెస్, ఫిబ్రవరి 1 నుండి మార్చి 15 వరకు అన్ని మున్సిపాలిటీలు, మండల హెడ్ క్వార్టర్లలో ఆర్డబ్ల్యూఏ ప్రెసిడెంట్స్, గేటెడ్ కమ్యూనిటీ ఓటర్ ఎన్రోల్మెంట్, ఫిబ్రవరి 8న మండల కేంద్రాల్లో 2కె రన్, ఫిబ్రవరి 16న మున్సిపాలిటీలలో 2కె రన్, ఫిబ్రవరి 23న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బైక్, సైకిల్ ర్యాలీ, 29న కైట్ ఫెస్టివల్, ఫిబ్రవరి 6 నుండి 29 వరకు స్పెషల్ ఎస్ హెచ్ జి మీటింగ్స్, సమైక్య, మండల సమైక్య వివో మీటింగ్స్, ఏఎల్ ఎఫ్, టీఎల్ఎఫ్ మీటింగులు మార్చ్ 5న అన్ని మండల కేంద్రాల్లో, మార్చ్ 13న అన్ని మున్సిపాలిటీలలో రంగోలి కాంపిటేషన్, ఫిబ్రవరి 1 నుండి ఏప్రిల్ 15 వరకు అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలలో, మున్సిపాలిటీలలో ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు మున్సిపల్ కమిషనర్లు, ఈఆర్ఓ లు, ఏ ఈ ఆర్వోలు, బి ఎల్ఓలు, సూపర్వైజర్లు బిల్ కలెక్టర్లు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారని జిల్లా కలెక్టర్ సత్పతి తెలిపారు.



## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డ్ గ్రహీత కి సన్మానం.

**ఇబ్రహీంపట్నం , జనవరి 27,(జనంసాక్షి )** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విధులు నిర్వహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డ్ అందుకోగ, శని వారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ సంజీవ్ కి అధ్యాపక బృందం , విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**కుటుంబానికి భరోసా కల్పించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు**



వీణవంక జనవరి 27( జనం సాక్షి)వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరె రాజు ఇటీవల వ్యవసాయ కూలికి వెళ్లి ప్రమాదవశాత్తు పొలంలో పడి మృతి చెందగా అనంతరం ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయారువిషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మ్యాక వీరయ్య ఆ కుటుంబానికి 5000 ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు పిల్లల చదువు విషయమై హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసువెళ్లరు వారు సానుకూలంగా స్పందించి పిల్లలు చదివించే బాధ్యత హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని భరోసా కల్పించారు.

## బడిబయట పిల్లలను బడిలో చేర్పించిన విద్యాశాఖ అధికారులు

**బోధన్, జనవరి 27 ( జనంసాక్షి ) :** బడిబయట పిల్లల సర్వే ఈ నెల 31 వరకు పొడిగించినందున సర్వేలో భాగంగా శనివారం సంగం గ్రామంలో పోలీసుల సహకారంతో బడికి రాని హార్డ్ కోర్ విద్యార్థులను గుర్తించి ఒక్కరిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఇద్దరినీ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిజామాబాద్ కి ఒక్కరిని మదర్స పాఠశాలకు పంపడం జరిగిందని సీఆర్పీ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ గిరిధర్, ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, ఉష , రాంచందర్ తదితరులు ఉన్నారు.

## భూకబ్జాలు చేసినట్లు రుజువైతే కఠిన చర్యలు

**ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి: ఎమ్మెల్యే కాంతారావు**



బిచ్కుంద కొడప్గల్ జనవరి (జనంసాక్షి) కొడప్గల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరికొందరు భూకబ్జాలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయని, భూకబ్జాలు చేసినట్లు రుజువైతే కఠిన చర్యలు తప్పవని అదేవిధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కాంతారావు అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద కొడప్గల్ మండలకేంద్రంలో శనివారం నాడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో సమస్యలు గురించి చర్చించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ తో మాట్లాడుతూ వ్యవసాయనికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకోవటం జరిగింది. అదేవిధంగా ఎమ్మార్వో 464 సర్వే నెంబర్ కి చెందిన ఫారెస్ట్ ల్యాండ్ కి సంబంధించిన సమస్యల పై మాట్లాడటం జరిగింది. గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలని పట్టించుకోవట్లేదని ఎంఈవో దేవీసింగ్ పైన పలువురు పిర్యాదు చేయగా ఎమ్మెల్యే అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగంపై పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మారో దశరథ్, ఎంపీపీ ప్రతాపరెడ్డి, ఎంపిడిఓ పి.రాణి, ఎంపిఓ ఎం.సూర్యకాంత్, కో- ఆప్షన్ మెంబెర్ జాఫర్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రమాణానికి ముహూర్తం ఖరారు

శస్త్ర చికిత్స కారణంగా కేసీఆర్ ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. ఇప్పుడు కాస్త కోలుకోవడంతో అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1వ తేదీన మంచిరోజు కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్.. కామారెడ్డి, గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన విషయం తెలిసిందే. అయితే, కామారెడ్డిలో అనూహ్యంగా ఆయన ఓటమిపాలయ్యారు. గజ్వేల్ నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం చెందగా.. కాంగ్రెస్ విజయఢంకా మోగించింది. దీంతో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి.. కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటైంది. ఓటమి నేపథ్యంలో నాటి సీఎం కేసీఆర్ తన రాజీనామా లేఖను నేరుగా గవర్నర్‌కు పంపించి.. అక్కడి నుంచి ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌కు వెళ్లారు. ఈ క్రమంలో ఓ రోజు రాత్రి కేసీఆర్ ఇంట్లో కాలు జారి కింద పడ్డారు. ఈ ఘటనలో ఆయన తుంటి ఎముక విరిగిపోయింది. యశోద ఆస్పత్రిలో చేర్పించగా.. శస్త్రచికిత్స చేసి తుంటి ఎముక రీప్లేస్ చేశారు. 8 వారాలు రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించగా.. కేసీఆర్ బెడ్ రెస్ట్‌లో ఉన్నారు. త్వరలోనే పార్లమెంట్ ఎన్నికలు కూడా ఉండటంతో.. ఎన్నికల కదన రంగంలోకి దూకేందుకు సిద్ధమయ్యారు.

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టింది సొంత పార్టీ వారే

**జమ్మికుంట,జనవరి 27 (జనంసాక్షి):** జమ్మికుంట మున్సిపాల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టింది సొంత పార్టీకి చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్ లేనని కాంగ్రెస్ పార్టీ కాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను గాలి కొదిలిపెట్టి కుటుంబ అభివృద్ధిపైనే ప్రాముఖ్యత చూపారని అన్నారు. గడిచిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో నాకు ఓట్లు వేయకుంటే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామని అంటే హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు సెంటిమెంటుతో కౌశిక్ రెడ్డికి ఓట్లు వేశారని ప్రజలకు ఏమి చెప్పి గెలిచారో మరిచి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చైర్మన్ రాజేశ్వరరావు లపై ఉన్న వ్యతిరేకతతోనే సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్లే అవిశ్వాసం పెట్టారని గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను డబ్బులతో కొనుగోలు చేసిన సంస్కృతి బి ఆర్ ఎస్ పార్టీకి ఉందన్నారు. చట్టం తెలుసుకోకుండా కౌశిక్ రెడ్డి విప్ జారీ చేయడం తెలివి తక్కువ పనికి నిదర్శనమని ఆరోపించారు. ప్రజా సమస్యలను గాలి కొదిలిపెట్టి జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం సభ్యులు ప్రవర్తించారని ప్రజలు వారి మాటలను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ప్రజా సమస్యల పట్ల కాంగ్రెస్ పార్టీ స్పందించడంతోపాటు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని ధీమా



వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఐదు సంవత్సరాల కాలంలో చక్రవాకం లాంటి సీరియల్ ను కాంగ్రెస్ పార్టీ చూపెడుతుందని నోటికి వచ్చినట్లు ఇస్తారాజ్యంగా మాట్లాడి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పబ్బం గడుపుతున్నాడని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, యువజన సంఘం నాయకులు ఎండి సజ్జు, సత్తిరెడ్డి, అనిల్ ల తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల యజమానులు తమ లక్ష్యాలను పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ చంద్రమోహన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనంసాక్షి):మిల్లింగ్లో వెనుకబడిన రైస్ మిల్లుల యజమానులు తక్షణమే తమ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కామారెడ్డి డివిజన్ రైస్ మిల్ యజమానులతో సీఎంఆర్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ లక్ష్యాలు పూర్తి చేయని మిల్లుల యజమానులకు జరిమానాలు విధిస్తామని తెలిపారు. లక్ష్యం పూర్తి చేయని మిల్లులను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు ,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్, రైస్ మిల్లుల యజమానులు, రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆట

## ఇంగ్లాండ్ బ్యాటర్ ఓలీ పోప్ అద్భుత శతకం

**ముగిసిన మూడో రోజు ఆట**

ఉప్పల్ వేదికగా భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు మూడో రోజు ఆట ముగిసింది. బ్యాటింగ్‌కు కష్టమైన పిచ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్ ఓలీ పోప్ (148) అద్భుత శతకంతో ఆ జట్టును ఆదుకున్నాడు.తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం సాధించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్‌ను త్వరగానే చుట్టేస్తుందని అంతా భావించారు. కానీ, ఓలీ పోప్ మాత్రం క్రీజ్‌లో పాతుకుపోయి తన జట్టును కుప్పకూలనీయకుండా అడ్డుకున్నాడు. భారత స్పిన్నర్లు కట్టుదిట్టంగా బంతులేసినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా పోప్ పరుగులు రాబట్టాడు.ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో ఇవాళ ఆట ముగిసేసరికి ఆరు వికెట్ల నష్టానికి 316 పరుగులు చేసింది. క్రీజ్‌లో పోప్‌తో పాటు రెహాన్ (16) ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగులు వెనకబడిన ఇంగ్లాండ్ చివరికి 126 పరుగుల ఆధిక్యం సాధించింది. ఓలీ పోప్ కాకుండా.. బెన్ డకెట్ (47), బెన్ ఫోక్స్ (34), జాక్ క్రాలే (31) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలం కావడం ఇంగ్లాండ్‌ను దెబ్బకొట్టింది. భారత బౌలర్లు బుమ్రా 2, అశ్విన్ 2.. జడేజా, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీశారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 436 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

తొలుత మన బౌలర్లదే హవా..

భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు ఓపెనర్లు క్రాలే (31), బెన్ డకెట్ (47) శుభారంభం ఇచ్చేందుకు ప్రయత్నించారు. తొలి వికెట్‌కు 45 పరుగులు జోడించారు. క్రాలే ఔటైనప్పటికీ.. డకెట్‌తో కలిసి ఓలీ పోప్ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. వీరిద్దరూ మరో 68 పరుగులు జోడించారు. ఈ సమయంలో భారత బౌలర్లు విజృంభించి డకెట్‌తో పాటు జో రూట్ (2)ను ఔట్ చేశారు. వీరిని బుమ్రా పెవిలియన్‌కు చేర్చాడు. 'బజ్‌బాల్'ను పక్కన పెట్టేసిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (33 బంతుల్లో 6 పరుగులు) క్రీజ్‌లో పాతుకుపోయేందుకు ప్రయత్నించాడు. అశ్విన్ అద్భుతమైన బంతికి బౌల్డ్ కావాల్సి వచ్చింది. బెయిర్‌స్టో (10)ను జడేజా బోల్తా కొట్టించాడు.




## భళా బోపన్న..

### ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్‌లో సంచలనం

ఫైనల్లో విజయం సాధించిన
భారత బాడ్మింటన్ స్టార్ రోహన్ బోపన్న ఎబ్డెన్ జోడి

భారత టెన్నిస్ స్టార్, డబుల్స్‌లో నంబర్‌వన్ ర్యాంకర్‌గా నిలిచిన రోహన్ బోపన్న చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024 డబుల్స్ విభాగంలో తన సహచరుడు ఎబ్డెన్‌తో (ఆస్ట్రేలియా) కలిసి ఫైనల్‌లో ఇటలీ జోడీ సిమోన్-వావాసోరిపై విజయం సాధించాడు.కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అతిపెద్ద వయసులో గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన టెన్నిస్ ప్లేయర్‌గానూ రోహన్ (43 ఏళ్లు) ఘనత సాధించాడు.ఫైనల్‌లో సిమోన్ - వావాసోరి జోడీ నుంచి రోహన్ - ఎబ్డెన్‌కు తీవ్ర పోటీ ఎదురైంది. తొలి పాయింట్ నుంచి ఇరు టీమ్‌లు హోరాహోరీగా తలపడ్డాయి. మొదటి సెట్‌ను 7-6 (7/0)తో రోహన్ జోడీ నెగ్గింది. ఇక రెండో సెట్‌లోనూ ఆటగాళ్లు విజయం కోసం నువ్వా నేనా? అన్నట్లు పోరాడారు. ఒక దశలో రోహన్ జోడీ 3-4తో వెనకబడినా పుంజుకుంది. మ్యాచ్ ఫలితం మూడో సెట్‌కు వెళ్తుందా? అనే అనుమానం వచ్చింది. కానీ, రోహన్ - ఎబ్డెన్ జోడీ అదరగొట్టేసింది. రెండో సెట్‌ను 7-5 తేడాతో నెగ్గి ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిచింది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం రోహన్‌కు 'పద్మ' పురస్కారం ప్రకటించిన సంగతి తెలిసిందే.



## సబలెంకదే ఆస్ట్రేలియన్ ఓపెన్

### చరిత్ర సృష్టించిన బెలారస్ స్టార్

డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అరినా సబలెంక ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో చైనా క్రీడాకారిణి జెంగ్ కిన్వెన్‌పై సబలెంక 6-3, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది.తొలి సెట్‌లో కాస్త పోరాడిన జెంగ్.. ఆ తర్వాత చేతులెత్తేసింది. 2013 నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను వరుసగా రెండోసారి దక్కించుకున్న తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డు సృష్టించింది.లీ నా తర్వాత పదేళ్లలో తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న తొలి చైనా అమ్మాయిగా ఇప్పటికే ఘనత సాధించిన 21 ఏళ్ల జెంగ్.. తుదిపోరులో మాత్రం సబలెంకకు ఎదురు నిలవలేకపోయింది. ఇక టెన్నిస్ స్టార్ సెరెనా తర్వాత వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన ప్లేయర్ సబలెంక కావడం విశేషం. ఇప్పుడు ఆమె విజేతగా నిలిచింది.



## రంజీ ట్రోఫీ స్క్వాడ్‌లోనూ బంధుప్రీతి..

**- దిల్లీ జట్టులో ఆయుష్‌కు దక్కని చోటు**

రంజీ ట్రోఫీ బరిలోకి దిగిన దిల్లీ జట్టు ఎంపికపై 'బంధుప్రీతి' ఆరోపణలు వచ్చాయి. ఈ సీజన్‌లో ఆ జట్టు ఆడిన మూడు మ్యాచుల్లో రెండింట్లో ఓటమి పాలైంది.గత ఐదు ఇన్నింగ్స్‌ల్లో మూడు సార్లు ఆ జట్టు కనీసం 200 పరుగులు కూడా చేయలేకపోయింది. ఈ జట్టులో కాస్త పేరున్న ఆటగాడు ఆయుష్ బదోని. గత మ్యాచ్‌లో మధ్యప్రదేశ్‌పై 41 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. కానీ, ఇప్పుడు ఉత్తరాఖండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఐపీఎల్ స్టార్‌కు చోటు దక్కలేదు. మరోసారి దిల్లీ తొలి ఇన్నింగ్స్‌లో 147 పరుగులకే ఆలౌటైంది. యశ్ ధుల్ (47) మాత్రమే చేశాడు.దిల్లీ జట్టులోకి తమకు అనుకూలమైన ఆటగాడు క్షితిజ్ శర్మను తీసుకొనేందుకే బదోనికి చోటు కల్పించలేదనే ఆరోపణలు దిల్లీ జట్టుపై వస్తున్నాయి. క్షితిజ్ శర్మకు బీసీసీఐ మాజీ ఆఫీస్ బేరర్‌తో సత్సంబంధాలు ఉన్నాయని.. 15 మంది స్క్వాడ్‌లో ఉన్న ఆటగాడికే బీసీసీఐ మ్యాచ్ ఫీజులు వస్తాయనే కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కామెంట్లు వచ్చాయి. చివరికి మ్యాచ్‌ను చూసేందుకు కూడా అధికారులు, ఆటగాళ్లు ఉండే ప్రదేశానికి వచ్చేందుకు అనుమతి లేదు. దీంతో అతడిని హోటల్ గదికే పరిమితం చేయడం గమనార్హం."

## ఫిబ్రవరి 1 నుంచి విశ్వంభర షూటింగ్

మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తరువాత చిత్ర పరిశ్రమ అంతా చిరంజీవిని అభినందన వెల్లువలతో ముంచెత్తారు. చిరంజీవి ఈ అవార్డుకు అన్ని విధాలా అర్హుడు అని కొనియాడారు. ఇదిలా ఉండగా చిరంజీవి తన తదుపరి సినిమా 'విశ్వంభర' ఒక ఫాంటసీ నేపథ్యంలో చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికి మల్లిడి వశిష్ట దర్శకుడు, ఈ సినిమా షూటింగ్ కూడా ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి ముందుగానే చాలా ప్రీ ప్రొడక్షన్ పనులు జరిగాయి. ఎందుకంటే ఈ సినిమాకి కంప్యూటర్ గ్రాఫిక్స్ చాలా అవసరం అవుతాయి. కొన్ని రోజుల క్రితం ఈ సినిమా రివీల్ చేస్తూ టీజర్ ఒకటి విడుదల చేశారు, అది వైరల్ అయింది కూడా. అయితే ఇప్పుడు చిరంజీవి షూటింగ్ ఎప్పుడు మొదలు పెడుతున్నారు అనే విషయం మీద ఒక అప్డేట్ వచ్చింది. ఫిబ్రవరి 1 నుండి చిరంజీవి ఈ సినిమా షూటింగ్ మొదలెడుతున్నట్టుగా తెలిసింది. నిన్న చిరంజీవిని అభినందించడానికి వచ్చిన వాళ్ళతో పిచ్చా పాటీ మాట్లాడుతూ తాను ఫిబ్రవరి 1 నుండి 'విశ్వంభర' సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నట్టుగా చెప్పారు. సుమారు రెండు వారాలు ఈ సినిమా షూటింగ్ లో చిరంజీవి పాల్గొంటారని తెలిసింది. ఆ తరువాత చిరంజీవి ఒక చిన్న బ్రేక్ తీసుకోవడానికి అమెరికా పయనం అవుతున్నట్టుగా కూడా తెలిసింది. తరువాత మళ్ళీ ఈ సినిమా షూటింగ్ లో నిరవధికంగా పాల్గొంటారని తెలుస్తోంది. ఈ సినిమా యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుండగా, ఎంఎం కీరవాణి సంగీతాన్ని సమకూరుస్తున్నారు.





## సీఎం రేవంత్‌లో దగ్గుబాటు సోదరుల భేటీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దగ్గుబాటి సోదరులు సురేష్ బాబు, వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉదయం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న వెంకటేష్, సురేష్ బాబులు రేవంత్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాసేపు ముచ్చటించారు. కాగా ప్రస్తుతం ఇందుకు ఫొటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## విడాకులు పుకార్లే..



పిల్లల చదువు కోసమే ముంబైకి వచ్చాపుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన నటి జ్యోతికకోలీవుడ్ స్టార్ జంట సూర్య, జ్యోతికలు విడాకులు తీసుకోనున్నట్లు గత కొన్నాళ్లుగా వార్తలు వస్తున్న విష యం తెలిసిందే. కొన్ని రోజులుగా జ్యోతిక కుటుంబానికి దూరంగా ఉంటూ ముంబైలో ఉంటున్నారు. కుటుంబంలో గొడవలు ఉన్నా పిల్లల చదువుల కోసమే ముంబైకి షిఫ్ట్ అయినట్లు జ్యోతిక క్లారిటీ ఇచ్చారు. అయితే వీరిమధ్య గొడవలు తారాస్థాయికి చేరుకున్నాయని సూర్య, జ్యోతికలు విడాకులు తీసుకుంటున్నారని వార్తలు ఒక్కదాని వెంట మరొకటి వస్తూనే ఉన్నాయి. కుటుంబ కలహాలతోనే వీరు ముంబైలో ఉంటున్నారన్న వార్తలు మాత్రం హల్చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ వార్తలపై జ్యోతిక మొదటిసారిగా స్పందించారు. నాకు సూర్యకు మధ్య ఎలాంటి గొడవులు లేవు. పిల్లల చదువుతో పాటు తను బాలీవుడ్ సినిమాలకు కమిట్ అవ్వడం.. నా తల్లిదండ్రుల ఆరోగ్యం బాగాలేకపోవ డం వంటి కారణాలతో తాను ముంబైకు షిఫ్ట్ అయినట్లు చెప్పుకొచ్చారు జ్యోతిక. సూర్య చాలా మంచి వ్యక్తి అని.. మా ఇద్దరికీ విడాకులు తీసుకునే ఆలోచన లేదని చెప్పింది. పిల్లల చదువులు పూర్తవ్వగానే తాము చెన్నై తిరిగి వస్తామని జ్యోతిక వెల్లడించింది.

### 250 కోట్ల క్లబ్‌లో హనుమాన్

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'హనుమాన్' భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఇండియన్ తొలి ఒరిజినల్ సూపర్‌హీరో మూవీగా ఈ చిత్రం రాగా తేజ సజ్జా, అమృత అయ్యర్ ప్రధాన పాత్రల్లో నటించారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. తాజాగా ఈ చిత్రం 17 రోజుల్లో వరల్డ్ వైడ్‌గా రూ.250 కోట్ల మార్కును అందుకుంది. ఇక రానున్న రెండు రోజులు వీకెండ్ రావడంతో ఈ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉంది.హనుమాన్ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కే నిరంజన్ రెడ్డి తెరకెక్కించగా.. కోలీవుడ్ భామ అమృతా అయ్యర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. వరలక్ష్మి శరత్ కుమార్, వినయ్ రాయ్, రాజ్ దీపక్ శెట్టి, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీకి గౌరా హరి-అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా మ్యూజిక్

## జనంసాక్షి సినిమా

## కంగువ విలన్ అదుర్స్..

### పాత్ర పోస్టర్ విడుదల చేసిన చిత్రబృందం

ప్రస్తుతం చాలావరకు హీరోలు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్‌పై ఫోకస్ పెడుతున్నారు. పైగా ఈ ప్రాజెక్ట్స్ తెరకెక్కించే క్రమంలో బ్జడెట్ విషయంలో కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ అవ్వడం లేదు. అలాంటి హీరోల్లో సూర్య కూడా ఒకరు. ప్రస్తుతం సూర్య 'కంగువ' అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. ఇప్పటివరకు 'కంగువ' నుంచి విడుదలయిన ప్రతీ గ్లింప్స్, పోస్టర్స్.. సినిమాపై ఆసక్తిని మరింతగా పెంచేశాయి. ఇందులో సూర్య.. మునుపెన్నడూ కనిపించని అవతారంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇక ఈ సినిమాలో విలన్ ఎవరో తాజాగా రివీల్ చేశారు మేకర్స్. వివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కంగువ'లో టైటిల్ రోల్ ప్లే చేస్తున్నాడు సూర్య. ఇక తనను ఢీ కొట్టే విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ నటిస్తున్నట్టు మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. జనవరి 27న బాబీ డియోల్ పుట్టినరోజు కావడంతో 'కంగువ'లో విలన్ తానే అని చెప్తూ ఒక స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో బాబీ.. ఉధిరన్ అనే పాత్రలో నటిస్తున్నట్టు తెలుస్తోంది. హీరో సూర్య కూడా బాబీ డియోల్‌కు బర్త్ డే విషెస్ చెప్తూ.. ఈ పోస్టర్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు.





## శాస్త్రీయ విజ్ఞానం పెంచుకోవాలి

- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అనుబంధ సంస్థ ఎన్‌ఆర్‌ఎస్సీ శాస్త్రవేత్త రఘువర్మ

**ఇబ్రహీంపట్నం, జనవరి 27 (జనం సాక్షి) :** విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోవాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అనుబంధ సంస్థ ఎన్‌ఆర్‌ఎస్సీ శాస్త్రవేత్త రఘువర్మ అన్నారు. నందివనపర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇస్రో'కు అనుబంధంగా పనిచేసే సంస్థల ప్రాధాన్యాన్ని వివరించారు. జీపీఎస్ పనిచేసే విధానం, శాటిలైట్ టెక్నాలజీ, ఉపగ్రహాల ప్రయోగంలో ఉపయోగించే ఇంధనాలు, ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే క్రమంలో ఉపగ్రహాల ఉపయోగం, ప్రకృతి వనరులను గుర్తించడంలో సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగం వంటి విషయాలను తెలియపర్చారు. అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మశ్రీ మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన సాంకేతిక విజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎపిజే అబ్దుల్ కలాం, విక్రం సారాబాయ్, కస్తూరి రంగన్ వంటి శాస్త్రవేత్తల స్ఫూర్తితో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సుధారాణి, శ్రీలత, అరుణ, పద్మలత, మురళీధర్, అజయ్ రాథోడ్, బోజయ్య, పరమేశ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖమ్మం డీసీసీబీ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం!

**ఖమ్మం, జనవరి 27 (జనంసాక్షి) :** ఖమ్మం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్యపై విశ్వాసం సడలిపోయింది. ఆయనపై అవిశ్వాస తీర్మానమే నెగ్గింది. ఖమ్మం డిసిసిబి చైర్మన్ పై ఈనెల 11వ తేదీన ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న వి. వెంకటాయపాలెం సొసైటీలో డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని అధికారులకు అందజేసిన విషయం తెలిసిందే. కాగా పదిహేను రోజుల కాలవ్యవధి తర్వాత డీసీవో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో చైర్మన్ పై మోపిన అభియోగ తీర్మానమే నెగ్గింది. సొసైటీలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా 11 మంది డైరెక్టర్లు బల నిరూపణ సమావేశానికి హాజరయ్యారు. కాగా హాజరైన 11 మంది సభ్యులందరు చైర్మన్ నాగభూషయ్య పై మోపిన అభియోగానికి కట్టుబడి ఓటు వేసినట్లు తెలుస్తోంది.

**చైర్మన్ గైర్హాజరు**

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా ఉన్న కూరాకుల నాగభూషయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న వి వెంకటాయపాలెం కో- ఆపరేటివ్ సొసైటీలో మొత్తం 13 మంది సభ్యులు ఉండగా అందులో 11 మంది మాత్రమే డీసీవో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సమావేశానికి హాజరవ్వడం, వారందరూ అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చినవారే కావడం గమనార్హం. కాగా చైర్మన్ కూరాకుల నాగభూషయ్య తో పాటు మరొక డైరెక్టర్ హాజరు కాకపోవడంతో వార్ వన్ సైడ్ అన్నట్లు అక్కడ పరిస్థితి మారింది.

**రిసార్ట్ నుంచి నేరుగా సొసైటీకి..**

వి. వెంకటాయపాలెం సొసైటీ చైర్మన్ నాగభూషయ్యపై అవిశ్వాసం నోటీస్ ఇచ్చిన 11మంది డైరెక్టర్లను . కాంగ్రెస్ అధినాయకత్వం వారిని వెంటనే క్యాంపునకు తరలించింది. గడిచిన 15 రోజులపాటు వారు ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ విహార ప్రాంతాల్లో చెక్కర్లు కొడుతూ గడిపారు. కాంగ్రెస్ పెద్దల ఆదేశానుసారం గ్రామానికి చెందిన కీలక నాయకుడు, ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యుడు యరగొర్ల హనుమంతరావు.. 11 మంది డైరెక్టర్లతో కూడిన ఈ శిబిరానికి నాయకత్వం వహించారు. కాగా అవిశ్వాసంపై బల నిరూపణ సమావేశం ఏర్పాటు చేసిన శనివారం ఉదయం 10 గంటలకు నేరుగా 11మంది సభ్యులు సొసైటీ వద్దకు రెండు కార్లలో వచ్చి హాజరవ్వడం ఆసక్తిని కలిగించింది. ఇందులో ఏ ఒక్కరు జారిపోకుండా చూసుకునే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ హనుమంతరావుకు అప్పగించినట్లు స్పష్టమవుతోంది. ఆ మేరకు ఆయన కనుసన్నల్లోనే 11 మంది డైరెక్టర్లు అవిశ్వాస ఓటింగ్ లో పాల్గొనడం గమనార్హం.



**ఫలితాన్ని కోర్టుకు సమర్పిస్తాం : డీసీవో**

కో-ఆపరేటివ్ సొసైటీ నుంచి 11 మంది సభ్యులు అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చిన నేపథ్యంలో 15 రోజుల గడువు అనంతరం శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ విజయకుమారి పేర్కొన్నారు. ఈమేరకు సభ్యులతో ఆమె ప్రత్యేకంగా సమావేశమై ఓటింగ్ నిర్వహించారు. అయితే సభ్యుల ఓటింగ్ ఫలితాన్ని కోర్టు ఆదేశాల మేరకు తాము వెల్లడించలేమని స్పష్టం చేశారు. సమావేశ తీర్మాన అంశాన్ని కోర్టుకు సమర్పించడం జరుగుతుందని వివరించారు. చట్టపరమైన పరిమితులు ఉన్న నేపథ్యంలోనే 30వ తేదీ వరకు ఈ ఫలితాన్ని బహిర్గతం చేసే అవకాశం లేదని తెలిపారు.

**చైర్మన్ వ్యవహారశైలి కారణంగానే..**

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా వ్యవహరిస్తున్న కూరాకుల నాగభూషయ్య వి వెంకటాయపాలెం సొసైటీ పరిధిలో చేసిన అభివృద్ధి శూన్యమని డైరెక్టర్లు రావూరి సైదుబాబు, రావెళ్ళ శ్రీనివాసరావు ఆరోపించారు. అనేక పర్యాయాలు తాము మొర పెట్టుకున్నప్పటికీ ఆయన తీరు మారలేదని అందుకే అవిశ్వాసాన్ని ప్రకటించాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఎన్నికల అనంతరం జరుగుతున్న రాజకీయ పరిణామాలు గులాబీ పార్టీ కి ఆశనిపాతంలా మారుతున్నాయి..



## సాగునీటిపై ప్రత్యేక దృష్టి సాధించాలి

- సీఎంను కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లతో శనివారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.

**సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలి**

ప్రభుత్వం సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండల ప్రజల తాగు, సాగునీటికి ఎంతో ఉపయోగపడే కలికోట సూరమ్మ చెరువు కుడి,ఎడమ కాలువల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపెల్లి లోని మర్రిపల్లి చెరువు, కోనరావుపేట మండలంలోని లచ్చంపేట చెరువులను రిజర్వాయర్ లుగా మార్చడానికి నిధులు విడుదల చేయాలని సిఎంను కోరారు.భీమారం మండలం గోవిందారం చెరువులోకి పోతారం రిజర్వాయర్ నుండి పైప్ లైన్ ద్వారా నీటిని విడుదల చేయాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఎగువ మానేరు 9వ ప్యాకేజ్ పనులు వెంటనే ప్రారంభించాల్సిందిగా కోరారు. అగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలని కోరడం జరిగినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు.

**రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి కొరకు, వేములవాడ పట్టణంలో జరిగే అభివృద్ధి పనులకు, వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ పరిదిలో జరిగే అభివృద్ధి పను లకు నిధులు విడుదల చేయాలని కోరమని తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు.

## వైద్య అనుబంధ వృత్తులకు ఉజ్వల భవిష్యత్

- నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప



**ఖైరతాబాద్, జనవరి 27 (జనం సాక్షి) :** వైద్య అనుబంధ వృత్తులకు ఉజ్వల భవిష్యత్ ఉందని సంస్థ సంచాలకులు, నిమ్స్ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య నగరి బీరప్ప అన్నారు. నిజాం వైద్య విజ్ఞాన సంస్థ, వైద్య విద్య అనుబంధ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రేషర్స్ డే కార్యక్రమమం లో ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లా డుతూ.. రానున్న రోజుల్లో వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కోర్సులకు, సాంకేతిక నిపుణులకు అత్యం త డిమాండ్ ఉంటుందని అన్నారు. వైద్య ఆరోగ్య వృత్తి విద్యార్తులుగా మూడు సంవత్సరాల పాటు క్రమశిక్షణతో నిమ్స్ లో శిక్షణ పొందిన వారికి ప్రపంచంలో ఎక్కడైనా ఉపాధి పొందే అవకాశం ఉందని తెలిపారు. దేశ, విదేశాల్లో నిపుణులైన కొరత చాలా ఉందని వారికి సదవకాశాలు ఉన్నాయని అన్నారు. నిమ్స్ త్వరలో నాలుగు వేల పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందనున్నదని వారికి అందులో కూడా వారికి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అత్యంత అధునాతన వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల నేతృత్వంలో ప్రపంచ స్థాయి అత్యుత్తమ నాణ్యమైన వైద్య విద్య కి నిమ్స్ పెట్టింది పేరని అన్నారు. ముమ్ముందు వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కోర్సులు పీజీ స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం స్నాతకోత్సవం కూడా జరపనున్నట్లు తెలియచే శారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డా. ఓ.సాయి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, నిమ్స్ నెఫ్రాలజీ హెడ్ డా.గంగాధర్, నిమ్స్ డీన్ డా.లిజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శాంతి వీర్, అధ్యాపకులు, సాంకేతిక విద్య కో-ఆర్డినేటర్స్ భరత్ భూషణ్, శ్రీనివాస్, దామోదర నాయుడు, దుర్గ, మల్లికార్జున్, అనురాధ, శ్రీధర్, శైలజ, నర్సింహమూర్తి, వివేకానంద పాల్గొన్నారు. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆనంద్ సిరిప్రగడ ఉపన్యాసం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## యువతకు, ప్రభుత్వానికి సమన్వయకర్తగా వ్యవహరిస్తా

- పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్‌యుఐ కీలకపాత్ర
- ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్




**మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి 27 (జనం సాక్షి) :** ఎమ్మెల్సీ పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని, యువతకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తానని ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దేశ చరిత్రలో 31 ఏళ్ల చిన్న వయస్సులో తనకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర ఎమ్మెల్యేలు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్ యూ ఐ నాయకులు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి కాంగ్రెస్ సిద్ధాంతాలు, అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించాలన్నారు. ప్రతి యువకుడిని చైతన్య పరిచి ప్రతి పార్లమెంట్ నుంచి లక్షమెజార్టీకి తక్కువగా కాకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎన్ ఎస్ యు ఐ సైన్యం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహబూబనగర్ పార్లమెంట్ స్థానానికి అత్యధిక సమయం కేటాయించి వంశీచంద్ రెడ్డి గెలుపులో కీలకపాత్ర పోషిస్తానన్నారు.ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా మీడియా సెల్ సీజే బెనహర్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేశ్, నాయకులు లలిత్ యాదవ్, కృష్ణవర్ధన్ పాల్గొన్నారు.

## తాండూరు నియోజక వర్గానికి 100 కోట్లు

- మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి





**తాండూరు జనవరి 27 (జనంసాక్షి) :** తాండూరు నియోజకవర్గం అభివృద్ధికి దండిగా నిధులు మంజూరు అయ్యాయి. రూ.100 కోట్ల నిధుల ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సీఎంను కలిసి ధన్యవాదములు తెలిపారు. అనంతరం పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కూడా కలిశారు. ఎన్ఆర్ ఈజీఎస్, స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ (ఎస్‌డిఎఫ్), నియోజకవర్గ గ్రామీణ రోడ్ల అభివృద్ధి (సీఆర్ఆర్) కింద రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడించారు. నియోజకవర్గంలో పాత పనులు రద్దు అయినందున గ్రామాల అభివృద్ధికి క్రైయింగ్ తెచ్చామన్నారు.ఈ నిధులతో పంచాయత్ రాజ్ రోడ్లు, స్కూల్ భవనాల నిర్మాణం, టాయిలెట్లు, మురుగు నీటి కాల్వల నిర్మాణం చేపడతామని తెలిపారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అన్నారు. కేవలం జీవోలకే పరిమితం కాకుండా సకాలంలో పనులను నాణ్యతాయుతంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కోరిన విధంగా దశల వారీగా తాండూరు అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వివరించారు.

## కాలయాపనలో కాంగ్రెస్.. అసహనంలో ప్రజలు

- పార్టీకి ద్రోహం చేసినవారిని నిర్దాక్షణంగా పక్కకు పెడతాం
- సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి) :** 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాలయాపనచేస్తూ ప్రజలు అసహనికి గురవుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమీక్షా సమావేశం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు రావుల.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర బడ్జెట్ అంచనా వేయకుండా దాదాపు 80వేల కోట్ల రూపాయల హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వంచిందని విమర్శించారు. దాదాపు 70 యుట్యూబ్ చానళ్లు కెసిఆర్ వ్యతిరేఖంగా పని చేశారని కేసీఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలకు రెట్టింపు స్థాయిలో ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఈనాటికీ రైతు బంధు ఇవ్వలేదని, ధాన్యం 500బోనస్ తో కొంటామన్న మాట నిలుపుకోలేదని, ఆరు గ్యారెంటిలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. సోషల్ మీడియా ఆధునిక కాలంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని సోషల్ మీడియా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ చేస్తున్న మోసాలు వివరించి రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో విజయభేరీ మోగించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. కష్టపడ్డ ప్రభుత్వంపై అభాండాలు వేయడం మానుకోండని హెచ్చరించారు.

రావుల మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు మనసుపెట్టి పనిచేయాలని అన్నారు.ఎవ్వరు అందుకోలేని అభివృద్ధిని నిరంజన్ రెడ్డి సాధించిపెట్టినరని అన్నారు. కె.సి.అర్ పట్ల ప్రజలలో సానుభూతి పెరుగుతుందని ప్రజలు కె.సి.అర్ ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సర్పంచుల పదవీ కాలం పొడిగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలను అందిపుచ్చుకొని రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో విజయం కోసం కృషి చేయాలని అన్నారు. నిరంజన్ రెడ్డి కి తాను అన్నివిధాలుగా అండగా ఉంటానని అన్నారు. కార్యకర్తల కు తాను నిరంజన్ రెడ్డి నిత్యం అందుబాటులో ఉంటామని అన్నారు.

కార్యకర్తల అభిప్రాయాలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సావధానంగా విని ఓపికతో సమాధానం చెప్పారు. నియోజకవర్గ సమీక్ష సమావేశంలో నిరంజన్ రెడ్డి నాయకుల కంటే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చి వారి అభిప్రాయాలు సావధానంగా విన్నారు. అభివృద్ధిని ఓర్వలేక అసూయతో నాపై దుష్ప్రచారం చేసి ఓడించారని నాయకులు,కార్యకర్తలు నా గెలుపు కోసం కృషి చేసారని వారి రాజకీయ భవిష్యత్తు ఉన్నత స్థితిలో ఉంచుతానని అన్నారు.అదేవిధంగా ప్రత్యేక అధికారులను నియమించకుండా సర్పంచుల పదవీ కాలం పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కతాను ముక్కలే..

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జనవరి 27 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) రెండింటి ఆలోచన ఒక్కటేనని, ఒకరు మత విద్వేషాన్ని రగిలిస్తే.. మరొక పార్టీ కుటుంబ రాజకీయాలను నెరుపుతుందని ఎప్పటికీ ఇవి రెండూ ఒక్కతాడు ముక్కలేనని కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. బిజెపి సీనియర్ నేత, చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నేతృత్వంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి సంధ్య కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కిషన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే జరగనున్న చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్దంగా పనిచేయాలని, దుష్టశక్తులను రాజకీయంగా బొంద పెట్టడానికి కంకణ బద్ధులై ముందుకు సాగాలని కిషన్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధి అన్ని నియోజవర్గాల్లోని ప్రతి ఒక్కరికి దేశాభివృద్ధికై కేంద్రప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు వివరించి వారి పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా పార్టీ పునర్నిర్మాణానికి భాజపా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి, బిజెవైఎమ్ రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, పార్లమెంట్ నియోజకవర్గం పరిధి అసెంబ్లీ నియోజకవర్గాల భాజపా కంటేస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థులు, రాష్ట్ర నాయకులు, పార్లమెంటు కన్వీనర్, అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105